


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



5

## ఒప్పందం చేసుకున్న.. ప్రతీ ప్రాజెక్టుపైనా ప్రత్యేక శ్రద్ధ

- సీఎం సమక్షంలో ఆరు కొత్త పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటుకు ఎంఓయూలు



## సైకిల్‌కు ఓటేసి..

# అభివృద్ధికి బాటలు వేశారు



- ప్రజా సంక్షేమమే కూటమికి పరమావధి
- అభివృద్ధి కార్యక్రమాలకు కుప్పమే ప్రయోగశాల
- 2026లో రాష్ట్రవ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టు అమలు
- ల్యాండ్ టైట్లింగ్ లాంటి నల్లచట్టం తెచ్చి గొప్పచట్టం అని చెప్పుకుంటున్నారు
- కుప్పంలో పేదల సేవలో కార్యక్రమం ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- నివాసం నుంచి ప్రజావేదిక వరకూ ఇ-సైకిల్‌పై ర్యాలీగా వచ్చిన సీఎం
- 24 గంటల్లో 5555 ఇ-సైకిళ్ల పంపిణీతో కుప్పానికి గిన్నీస్ రికార్డు

2

## పేదలు...
## పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- ఆర్థిక అసమానతలు తగ్గేలా కూటమి ప్రభుత్వ విధానాలు
- సంక్షేమంతో పాటు పేదల సర్వతోముఖాభివృద్ధి మా లక్ష్యం
- అందుకోసమే వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్ పథకం
- బంగారు మిత్రలతో బంగారు కుటుంబాలకు అవగాహన భేష్
- ఎంఎస్‌ఎంఈలు స్థాపించే డ్వాక్రా మహిళలకు బ్యాంకర్లు సహకరించాలి
- వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో సమావేశంలో సీఎం చంద్రబాబు

4



### అంబటీ.. బేషరతుగా
## బహిరంగ క్షమాపణ చెప్పు



- సీఎం చంద్రబాబును దూషిస్తే రాష్ట్ర ప్రజలను దూషించినట్లే
- దార్శనిక నేతపై అసభ్య వ్యాఖ్యలా?
- అంబటి బూతులను తీవ్రంగా పరిగణిస్తున్నాం
- వెంటనే వెనక్కి తీసుకోవాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

12

## కల్తీ నెయ్యిలో వైసీపీ ముఠా గుట్టురట్టు

7

- వెనుక ఇంకెవరున్నారో త్వరలోనే తేలుతుంది
- కల్తీ జరిగిందని 2022లోనే సీఎఫ్‌టీఆర్ఐ నివేదిక
- టీటీడీని దోపిడీకి ఏటీఎంగా మార్చుకున్నారు
- పవిత్ర ప్రసాదాన్ని కల్తీ చేసిన వారిని వదిలే ప్రసక్తి లేదు
- ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్



### అంబటి బూతులపై మంత్రులు, నేతల
## ఆగ్రహం

- కఠినచర్యలకు డిమాండ్

*(లోపలి పేజీల్లో)*

## జగన్‌రెడ్డీ.. అంబటిపై ఏం చర్యలు తీసుకుంటారు

11

- సీఎం చంద్రబాబుపై అసభ్య వ్యాఖ్యలు హేయం
- ఆ భాష చూసి సభ్య సమాజం తలదించుకుంటోంది
- రాష్ట్రంలో అశాంతిని రెచ్చగొట్టే ప్రయత్నం
- బూతు రాజకీయాలకు ప్రజాస్వామ్యంలో చోటు లేదు
- తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య





### సిగ్గు, లజ్జ వదిలేసి..
# బరితెగింపు!

- సీఎం చంద్రబాబుపై వైసీపీ నేత అంబటి బూతులు
- రాష్ట్రంలో అశాంతి, అలజడికి జగన్ ముఠా కుట్రలు
- తిరుమల కల్తీనెయ్యి స్కాం నుంచి ప్రజల దృష్టి మళ్లించే పన్నాగం
- అందులో భాగంగానే నడిరోడ్డులో ముఖ్యమంత్రిపై అంబటి బూతు పురాణం
- జగన్ ప్రోద్బలంతో రెచ్చిపోతున్న ప్యాన్ పార్టీ సైకోలు

14

## అంబటి అరెస్ట్



గుంటూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబుపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత అంబటి రాంబాబును పోలీసులు అరెస్టు చేశారు. గుంటూరులో ఫ్లెక్సీ వివాదం నేపథ్యంలో సీఎంపై శనివారం అంబటి తీవ్రస్థాయిలో అసభ్యకరంగా దూషణలకు దిగారు. ఈ అసభ్య వ్యాఖ్యలపై రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, నాయకులతో పాటు కూటమి శ్రేణులు భగ్గుమన్నాయి. గుంటూరు నవభారత్ నగర్ లోని అంబటి ఇంటిని ముట్టడించిన టీడీపీ నేతలు, కార్యకర్తలు 6 గంటలకు పైగా అందోళనకు దిగారు. మహిళలు.. చెప్పులు, చీపుర్లతో నిరసన తెలిపారు. టీడీపీ కార్యకర్తలను బలవంతంగా అక్కడి నుంచి పంపించేసిన పోలీసులు.. తీవ్ర ఉద్రిక్తత మధ్య అంబటి రాంబాబును అరెస్ట్ చేసి నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# సైకిల్‌కు ఓటేసి.. అభివృద్ధికి బాటలు వేశారు

- ప్రజా సంక్షేమమే కూటమికి పరమావధి
- అభివృద్ధి కార్యక్రమాలకు కుప్పమే ప్రయోగశాల
- 2026లో రాష్ట్రవ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టు అమలు
- ల్యాండ్ టైట్లింగ్ లాంటి నల్లచట్టం తెచ్చి గొప్పచట్టం అని చెప్పుకుంటున్నారు
- కుప్పంలో పేదల సేవలో కార్యక్రమం ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- నివాసం నుంచి ప్రజావేదిక వరకూ ఇ-సైకిల్‌పై ర్యాలీగా వచ్చిన సీఎం
- 24 గంటల్లో 5555 ఇ-సైకిళ్ల పంపిణీతో కుప్పానికి గిన్నీస్ రికార్డు




కుప్పం (చైతన్యరథం): గత ఎన్నికల్లో సైకిల్‌కు ఓటేసి ప్రజలు అభివృద్ధికి చోటిచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గం గుడిపల్లె మండలం బెగ్గిలపల్లెలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో శనివారం ముఖ్యమంత్రి పాల్గొన్నారు. బెగ్గిలపల్లెలో ముగ్గురు లబ్ధిదారుల నివాసాలకు వెళ్లిన సీఎం మునెమ్మ అనే వృద్ధురాలికి వృద్ధాప్య పింఛను, చిన్న తాయమ్మ అనే మహిళకు వితంతు పింఛను, వెంకట రామప్ప అనే లబ్ధిదారుకు వృద్ధాప్య పింఛను అందించారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఆ గ్రామానికి వెళ్లే మార్గంలో తనను చూసేందుకు తరలి వచ్చిన మహిళలకు సీఎం చంద్రబాబు అప్యాయంగా పలకరించారు. గ్రామస్థుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. అంతకుముందు బెగ్గిలపల్లె మండల పరిషత్ పాఠశాల విద్యార్థులతో సీఎం ముచ్చటించారు. అనంతరం పేదల సేవలో ప్రజా వేదిక బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. దేశంలోని ఏ రాష్ట్రమూ ఇవ్వనంత సంక్షేమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అందిస్తున్నామని సీఎం వివరించారు. ప్రతీ నెలా రూ. 2730 కోట్ల మేర పెన్షన్ల రూపంలో లబ్ధిదారులకు అందిస్తున్నామని స్పష్టం చేశారు. పొరుగున తమిళనాడులో నెలకు రూ. 315 కోట్లు, కర్ణాటకలో రూ. 392 కోట్లు పెన్షన్లు నిమిత్తం ఖర్చు చేస్తున్నారని సీఎం అన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని ఏపీలో పేదలకు ఏ స్థాయిలో పెన్షన్ అందచేస్తున్నామనేది గుర్తించాలన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని అన్నారు. ఎంత మంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం పథకం వర్తింప చేశామన్నారు. దీపం-2.0 పథకం కింద గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని వివరించారు. అన్ని రంగాల్లోనూ మహిళలకు ప్రాధాన్యం కల్పించింది టీడీపీనే అని అన్నారు. ఆస్తిలో సమాన హక్కు ఎన్టీఆర్ కల్పిస్తే తాను 33 శాతం రిజర్వేషన్లను ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో అమలు చేసినట్టు వివరించారు. త్వరలో చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు రానున్నాయన్నారు. సమీప భవిష్యత్తులో మహిళలు ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులుగా ఎదుగుతారని అన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ ద్వారా లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేసే లక్ష్యాన్ని మరింత పెంచుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డ్వాక్రా సంఘాల్లోని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సీఎం ఆకాంక్షించారు.

### అభివృద్ధి కార్యక్రమాలకు కుప్పం ఓ ప్రయోగశాల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు కుప్పం నియోజకవర్గమే ఓ ప్రయోగ శాల అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అక్కడ అమలు చేసి విజయవంతమైన మోడళ్లను రాష్ట్రవ్యాప్తం గా అమలు చేసి విజయం సాధిస్తున్నామని తెలిపారు. కుప్పంలో పైలట్‌గా ప్రారంభించి విజయ వంతమైన డిజిటల్ హెల్త్ రికార్డుల ప్రాజెక్టు సంజీవనిని ఈ ఏడాదిలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని సీఎం అన్నారు. మెరుగైన వైద్య సేవలను ప్రజల ఇంటి వద్దకే అందుబాటులోకి తెచ్చేలా ఈ సంజీవని ప్రాజెక్టు అమలు చేయాలని నిర్ణయించినట్టు స్పష్టం చేశారు. ఫోన్ల ద్వారా వైద్యుల అప్పాయింట్‌మెంట్లు, నాణ్యమైన వైద్య సేవలు అందేలా ఈ ప్రాజెక్టు ఉపకరిస్తుందన్నారు. సోలార్ రూఫ్ టాప్ ద్వారా ప్రజలకు విద్యుత్ భారం తగ్గేలా చూస్తున్నామని.. కుప్పం నియోజకవర్గంలో ఈ ప్రాజెక్టును సమర్ధంగా అమలు చేస్తామన్నారు. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలను తీసుకువచ్చి రైతులకు నీళ్లు అందించామని సీఎం అన్నారు. నియోజకవర్గంలో వర్షపు నీటిని కూడా సద్వినియోగం చేసుకునేలా లింక్ కెనాల్స్, చెరువులను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని వివరించారు. కుప్పంలోని యువత ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేస్తున్నా మని అన్నారు. రూ.7088 కోట్ల పెట్టుబడులతో 16 పరిశ్రమలు వచ్చాయని వీటి ద్వారా 34వేల పైచిలు కు మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 70 వేల మందికి ఉపాధి లభించేలా చేస్తు న్నామని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఆదిత్య బిర్లా సంస్థతో కలిసి మల్టీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ప్రారంభిం చామని తెలిపారు. వర్క్ ఫ్రం హోం చేసుకునే వారికి... ఆఫీసు స్పేస్ లేని వారికి ఉపయోగపడేలా కుప్పంలో రాష్ట్రంలోనే తొలి కో-వర్కింగ్ స్పేస్‌ను ఏర్పాటు చేశా మని అన్నారు. కంగుంది ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. రాక్ క్లైంబింగ్ పార్కును కూడా అభివృద్ధి చేశామన్నారు. ఫ్లవర్ ఫెస్టివల్ ద్వారా పర్యాటకానికి దారులు తెరిచామని.. ఇక్కడ హోం స్టేలు కూడా అద్భుతంగా తీర్చిదిద్దారన్నారు. మొత్తం గా కుప్పంలో ప్రతీ ఒక్కరికీ ఉపాధి కల్పించే ప్రయ త్నం చేస్తున్నామని దానిని సద్వినియోగం చేసుకోవా లని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. హంద్రీనీవా, గాలేరు నగరి సహా రాయలసీమలోని అన్ని ప్రాజెక్టు లూ పూర్తి చేస్తామన్నారు. స్వర్ణాంధ్ర విజన్‌తో ఏపీని అగ్రస్థానంలో నిలబెడతామని కుప్పం అభివృద్దే దానికి మొదటి మెట్టని ముఖ్యమంత్రి వివరించారు.

### ఐదేళ్ల పాటు పట్టి పీడించటం వల్లే రాష్ట్రానికి కష్టాలు


విధ్వంస పాలనతో రాష్ట్ర అభివృద్ధిని వెనక్కు నెట్టారని.. వైసీపీ ఐదేళ్ల పాలన కారణంగానే కూటమి ప్రభుత్వానికి వారసత్వ సమస్యలు వచ్చాయని ముఖ్యమంత్రి ఆక్షేపించారు. ప్రజల ఆస్తులపై ఫొటో లు వేసుకున్నారని, గెలాక్సీ గ్రానైట్‌తో సరిహద్దు రాళ్లు తయారు చేయించి వాటిపై బొమ్మలు ముద్రిం చారని అన్నారు. దీనికోసం రూ.700కోట్ల ప్రజాధనం దుర్వి నియోగం చేశారన్నారు. దుర్మార్గం చేసింది చాలక తమ పాలనే బెటర్ అంటూ ఇప్పుడు మాట్లాడుతు న్నారని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు పేరుతో ఓ నల్ల చట్టం తెచ్చారని.. భూ వివాదాలు వస్తే స్థానిక కోర్టులకు వెళ్లే అవకాశం లేకుండా చేశారన్నారు. ప్రజల ఆస్తులు కాజేసే ఘోరమైన చట్టం చేసి తనదే గొప్ప చట్టం అంటూ బుకాయిస్తున్నారని సీఎం అన్నారు. 22 ఏ పేరుతో భూ వివాదాలు సృష్టించారని ఆ వివాదాలు పరిష్క రించే అధికారాన్ని ఆయన పెట్టుకున్న గుమస్తాకే అప్పగించేలా చట్టం చేసుకున్నారని ఆక్షేపించారు. గత ప్రభుత్వం చేసిన నల్ల చట్టాన్ని రద్దు చేసి... ఆ పాలన లో జరిగిన సర్వే తప్పిదాలను సరిచేస్తున్నామని అన్నారు. ఎవరూ ట్యాంపర్ చేయలేని విధంగా ఆధునిక టెక్నాలజీని వినియోగించి పట్టాదారు పాస్ పుస్తకాలను ముద్రించి అందిస్తున్నామని అన్నారు. పేదలకు అండగా ఉండేలా వివిధ రకాల కార్యక్రమా లను కూటమి ప్రభుత్వం చేపట్టిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, జిల్లా కలెక్టర్ సహా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణ- మహిళా సాధికారిత లక్ష్యంగా ఇ-సైకిళ్ల పంపిణీ

పర్యావరణ పరిరక్షణ - సాధికారత లక్ష్యంగా మహిళలకు ఇ-సైకిళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు పంపిణీ చేశారు. 24 గంటల వ్యవధిలో 5555 సైకిళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేసి గిన్నీస్ వరల్డ్ రికార్డును కుప్పం నియోజకవర్గం నమోదు చేసింది. ఇ-సైకిళ్లను ఇంత పెద్ద సంఖ్యలో పంపిణీ చేయటం పై ఈ రికార్డు నమోదు అయినట్టు గిన్నీస్ వరల్డ్ బుక్ అజ్యుడికేటర్ ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, సైకిళ్ల తయారీ సంస్థ ఇ-మోటరాడ్ ప్రతినిధులకు సర్టిఫికెట్ అందించారు. కుప్పాన్ని కాలుష్య రహితంగా చేసేందుకు తీసుకున్న చర్యల్లో భాగంగా 5555 ఇ-సైకిళ్లను పంపిణీ చేసినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇ- సైకిళ్లకు సూపర్ సైకిల్ అని పేరుపెట్టినట్టు సీఎం వివరించారు. 60 కిలోమీటర్ల వరకూ సైకిల్ పైనే ప్రయాణించి పనులు చేసుకోవ చ్చని సీఎం తెలిపారు. వీటి ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడటంతో పాటు కాలుష్యాన్ని కూడా తగ్గించేలా చూస్తున్నామని అన్నారు.

ఇ-సైకిళ్ల వినియోగం ద్వారా ప్రతీ కుటుంబం రూ.1000 నుంచి 1500 వరకూ ఆదా చేసుకోవచ్చని అన్నారు. స్కూటర్ ద్వారా ప్రతీ కిలోమీటరు ప్రయాణానికి 68 గ్రాముల మేర కార్బన్ డై ఆక్సైడ్ విడుదలై కలుషితం అవుతుందని..ఇ-సైకిల్ ద్వారా కేవలం 15 గ్రాములు మాత్రమే పరోక్షంగా వస్తుందని తద్వారా 75 శాతం ఉద్గారాలు తగ్గుతాయ న్నారు. ప్రతీ వెయ్యి ఇ- సైకిళ్ల ద్వారా ఏడాదికి 37 టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ తగ్గుతుందని ముఖ్యమంత్రి అన్నారు. సైకిల్ అంటే పురోగతికి చిహ్నమని.. ఇ-సైకిల్ ఈ తరానికి సింబల్‌గా నిలుస్తుందని అన్నారు. కడుపల్లెలోని తన నివాసం నుంచి ముఖ్యమంత్రి ఇ-సైకిళ్లపై ర్యాలీగా ప్రజా వేదిక వద్దకు చేరుకున్నారు. దాదాపు ఏడు కిలోమీటర్ల మేర హుషారుగా సైకిల్ తొక్కిన ముఖ్యమంత్రి మార్గమధ్యంలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు.










## ఇ-సైకిల్‌పై హుషారుగా సీఎం

కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండలం, శివపురంలోని నివాసం నుంచి తూంసీ వద్ద నిర్వహించే ప్రజావేదిక వరకూ శనివారం ఇ-సైకిళ్లతో ర్యాలీగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేరుకున్నారు. 5,555 ఇ-సైకిళ్లను లబ్దిదారులకు సీఎం పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ, మహిళల సాధికారతే లక్ష్యంగా ఇ-సైకిళ్లను ప్రభుత్వం పంపిణీ చేసింది. 24 గంటల వ్యవధిలో ఇంత పెద్ద సంఖ్యలో ఇ-సైకిళ్లను లబ్ధిదారులకు అందించడం గిన్నీస్ వరల్డ్ రికార్డుల్లోకి ఎక్కింది. ఇ-సైకిళ్లను ఇ-మోటరాడ్ అనే సంస్థ తయారు చేసి కుప్పంలోని యూనిట్ లో అసెంబ్లింగ్ చేసింది.






### ఆప్యాయ పలకరింపుతో..

## చేతికి పింఛన్

కుప్పం నియోజకవర్గంలో రెండో రోజు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. బెగ్గిలపల్లెలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మునెమ్మ అనే వృద్ధురాలికి వృద్ధాప్య పింఛను, చిన్నతాయమ్మ అనే మహిళకు వితంతు పింఛను, వెంకటరామప్పకు వృద్ధాప్య పింఛను అందించారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో ముచ్చటించి వారి బాగోగులు తెలుసుకున్నారు. తనను చూసేందుకు తరలివచ్చిన మహిళలకు సీఎం చంద్రబాబు అభివాదం చేశారు.









చైతన్యరథం

# పేదలు... పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- ఆర్థిక అసమానతలు తగ్గేలా కూటమి ప్రభుత్వ విధానాలు
- సంక్షేమంతో పాటు పేదల సర్వతోముఖాభివృద్ధి మా లక్ష్యం
- అందుకోసమే వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్ పథకం
- బంగారు మిత్రలతో బంగారు కుటుంబాలకు అవగాహన భేష్
- ఎంఎస్ఎంఈలు స్థాపించే డ్వాక్రా మహిళలకు బ్యాంకర్లు సహకరించాలి
- వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో సమావేశంలో సీఎం చంద్రబాబు



కుప్పం (చైతన్యరథం): పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అమలు చేయడంతోపాటు.. వారిని అన్ని విధాలా అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వ విధానాలు ఉంటాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కుప్పంలో రెండో రోజు పర్యటనలో భాగంగా శనివారం వివిధ కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. పథకాల లబ్ధిదారులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి సమావేశమయ్యారు. పీ4 పథకంలోని బంగారు కుటుంబాలు, మార్గదర్శుల ప్రతినిధులతో సీఎం సమావేశం నిర్వహించారు.అలాగే వన్ ఫ్యామిలీ -వన్ ఎంటర్‌ప్రెన్యూర్ పథకంలోని లబ్ధిదారులతో సంభాషించారు. అలాగే ప్రజా వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. టెక్నాలజీ వినియోగంతో వాతావరణం అంచనాలు, రియల్ టైమ్ డేటా ఎనలిటిక్స్‌వంటి అంశాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయటం.. స్క్రీనింగ్ టెస్టులకు సంబంధించిన స్టాల్స్ సందర్శించారు. ఈ ఏడాదిలో సంజీవని ప్రాజెక్టును రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. డ్వాక్రా మహిళల ద్వారా పశుపోషణ చేపట్టి సాధికారత సాధించేలా కార్యక్రమం చేపడుతున్న స్టాల్ సందర్శించిన ముఖ్యమంత్రి అక్కడ పలువురు పాడి రైతులతో సంభాషించారు. ఆధార్ మాదిరిగా పశువుల కోసం రూపొందించిన గోధార్ ప్రాజెక్టు ప్రగతి ఎంతవరకు వచ్చిందని సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. పాడి రైతులకు తక్కువ ధరలో దాణా లభించేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. పుట్టిన దూడలను తాము వెంటనే అమ్మేస్తామని సీఎంకు పాడి రైతులు చెప్పారు. పుట్టిన దూడలను వెంటనే అమ్మేసుకోకుండా ప్రత్యామ్నాయ విధానాలను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు. దాణాకు ఇబ్బంది లేకుండా గడ్డి పండించాలని పాడి రైతులకు సీఎం సూచించారు. ఇప్పుడు కుప్పంలో నీటికి ఇబ్బంది లేదు కాబట్టి... గడ్డి పెంపకం మీద దృష్టి పెడతామని పాడి రైతులు చెప్పారు.

## బంగారు మిత్రలతో బంగారు కుటుంబాలకు అవగాహన

కుప్పం నియోజకవర్గంలో పీ4 పథకంలో భాగంగా ఎంపికైన బంగారు కుటుంబాలు-మార్గదర్శులతో సీఎం సమావేశమయ్యారు. కుప్పంలోని మూడు మండలాలను దత్తత తీసుకున్న మెఘా ఇంజనీరింగ్ (ఎంఈఐఎల్), అదానీ ఫౌండేషన్, టీవీఎస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల ప్రతినిధులతో చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. రామకుప్పం మండలంలో ప్రస్తుతానికి 100 కుటుంబాలకు జీవనోపాధి చూపించామని మెఘా ఇంజనీరింగ్ ప్రతినిధి తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ ఇచ్చి వారికి మెఘా ఇంజనీరింగ్ సంస్థలో ఉద్యోగాలు కల్పిస్తున్నామని తెలిపారు. బంగారు కుటుంబాలకు ఆదాయం పెంచేలా చర్యలు చేపడుతున్నామని ఎంఈఐఎల్ ప్రతినిధి వెల్లడించారు. ప్రతి వంద కుటుంబాలకు ఓ బంగారు మిత్రను నియమించుకున్నామని... వారి ద్వారా బంగారు కుటుంబాలకు అవగాహన కల్పిస్తున్నామని మెఘా ఇంజనీరింగ్ ప్రతినిధి వివరించారు. ప్రస్తుతానికి 30 కుటుంబాలను గుర్తించి వారికి చేయూత ఇచ్చామని టీవీఎస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి తెలిపారు. మరికొంత మంది బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటామని తెలిపారు.తమ ప్లాంట్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. పీ4 పథకం తెచ్చినందుకు సీఎం చంద్రబాబుకు బంగారు కుటుంబాల ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. తల్లిని వదిలి ఉపాధి కోసం వేరే ప్రాంతానికి వెళ్లే అవసరం లేకుండా స్థానికంగా ఉపాధి పొందుతున్నామని లబ్ధిదారులు సీఎంకు వివరించారు. పీ4 పథకంతో తమ జీవితాలు బాగుపడుతున్నాయని చెప్పారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... బంగారు కుటుంబాలకు అహగాహన కల్పించేలా బంగారు మిత్రలను నియమించుకోవడం మంచి పరిణామం అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఏ మేరకు వారినైపుణ్యాలను అభివృద్ధిచేయొచ్చో చూడండి. దశలవారీగా పేద కుటుంబాలను వృద్ధిలోకి తీసుకువచ్చే ప్రయత్నాలు జరగాలి. ఆర్థికంగా ఆదుకోవటంతో పాటు అక్షరాస్యత పెంచేలా చూడాలి, ఉపాధి కల్పించాలి. ఉద్యాన, డెయిరీ, సెరీ కల్చర్ లాంటి వివిధరకాల ఉపాధి మార్గాలను ఎంచుకోవాలి. భూమి లేని వారికి పశువుల పెంపకం లాంటి ప్రత్యామ్నాయ మార్గాలు చూపండి. 500-700కుటుంబాలను క్లస్టర్‌గా మార్చి పర్యవేక్షణ చేపడితే మార్పు కనిపిస్తుంది. సమాజంలో అసమానతలను తగ్గించే ఉద్దేశ్యంతో పీ4 అమలు చేస్తున్నాం. ఆదా యార్జనకు వివిధ రకాల మోడళ్లను అమలు చేయటం ద్వారా పేదల సంపద పెంచొచ్చు. మల్టిపుల్ అప్రోచ్ విధానంలో బంగారు కుటుంబాలకు చేయూత ఇవ్వాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధకార్యక్రమాలను కూడా ఇంటిగ్రేట్ చేసుకోండి. త్వరలోనే యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో పేద, ధనిక తేడా లేకుండా 2.50లక్షల వరకూ ఉచితంగా వైద్య సేవలు అందేలా ప్రణాళిక చేశాం. కుప్పంలో ఏర్పాటు కాబోయే పరిశ్రమలతో 40వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని ముఖ్యమంత్రి వివరించారు.

## దళారుల ఇబ్బందులు తప్పాయి...

మరో సమావేశంలో వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమ లబ్ధిదారులతో, వివిధ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. వివిధ సంస్థలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఎంఎస్ఎంఈ సంస్థలు చేస్తున్న కార్యకలాపాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రభుత్వం ప్రారంభిం చిన వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానంతో తమకు లాభం చేకూరిందని సీఎంకు పలువురు లబ్ధిదారులు వివరించారు. డ్వాక్రా సంఘాల్లో సభ్యులుగా ఉన్న తాము చేస్తున్న వ్యాపారాలను ఈ పథకం ద్వారా విస్తరించుకుంటున్నామని తెలిపారు. గతంలో తమ ఉత్పత్తులను అమ్ముకు నేందుకు దళారులను ఆశ్రయించాల్సి వచ్చేదని... ఇప్పుడు వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానం ద్వారా పారిశ్రామికవేత్తగా మారిన తర్వాత దళారుల బారిన పడకుండా తమ ఉత్పత్తులను తామే అమ్ముకోగలుగుతున్నామని సీఎంకు పలువురు మహిళలు చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ఎంఎస్ఎంఈలకు 95 శాతం మేర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి గ్యారెంటీ ఇస్తున్నామన్నారు. తీసుకున్న రుణాల్ని చెల్లించటంలో డ్వాక్రా సంఘాలు ముందున్నాయి. డ్వాక్రా రుణాల్లో కేవలం కేవలం 2శాతమే నిరర్థక ఆస్తులుగా మారుతున్నాయి. ఎంఎంస్ఎంఈలు స్థాపిస్తున్న డ్వాక్రా మహిళలకు బ్యాంకర్లు పూర్తిగాసహకరించాలి. అరకు కాఫీని కూడా ప్రమోట్ చేసేలా కార్యక్రమాలు చేపట్టాలి. టీ స్టాల్ చైన్స్ ఏర్పాటుకు సహకారం అందిస్తాం. ఉత్పత్తుల మార్కెటింగ్, బ్రాండ్ ప్రమోషన్, క్వాలిటీ, ఫైనాన్షియల్ మేనేజ్మెంట్‌పై లబ్ధిదారులు దృష్టి పెట్టాలి. అందరి ఆదాయం పెరగాలి... సంపద అందరికీ దక్కాలి. ఆర్థిక అసమానతలను రూపుమాపేందుకు వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్‌విధానం ద్వారా కృషి చేస్తున్నామని అని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.













# ఒప్పందం చేసుకున్న..
# ప్రతీ ప్రాజెక్టుపైనా ప్రత్యేక శ్రద్ధ






- ఎంఓయూ కుదిరితే ప్రభుత్వ ప్రాజెక్ట్‌గానే భావించి, వేగంగా పూర్తికి సహకరిస్తాం
- సరైన సమయంలో పరిశ్రమలు పూర్తయితేనే అందరికీ ప్రయోజనం
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో అనుమతులు
- కుప్పంలో రూ.7,684 కోట్ల పెట్టుబడితో 21 పరిశ్రమల ఏర్పాటు
- కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో పరిశ్రమల పురోగతిపై సమావేశంలో సీఎం చంద్రబాబు
- సీఎం సమక్షంలో ఆరు కొత్త పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటుకు ఎంఓయూలు

కుప్పం (చైతన్యరథం): రాష్ట్రంలో ఒప్పందం చేసుకున్న ప్రతీ ప్రాజెక్టుపైనా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎంఓయూ చేసుకుంటే అది ప్రభుత్వ ప్రాజెక్టుగా భావించి వేగంగా పూర్తి అయ్యేందుకు పూర్తిగా సహకరిస్తామని వెల్లడించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలోనే అనుమతులు మంజూరు చేసి ప్రాజెక్టు సాకారమయ్యేలా చూస్తామని పారిశ్రామికవేత్తలకు సీఎం భరోసా ఇచ్చారు. శనివారం కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని పరిశ్రమల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్షించారు. యూనిట్‌లను ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక వేత్తలతో సమావేశం నిర్వహించారు. కుప్పంలో కొత్త పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటు, ప్రస్తుతం ఉన్న పరిశ్రమల పురోగతి, తదితర అంశాల గురించి చర్చించారు. సరైన సమయంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తేనే అందరికీ ప్రయోజనం కలుగుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రాజెక్టు ఆలస్యమైతే అందరికీ నష్టమేనని.. పెట్టుబడి వ్యయం పెరగటంతో పాటు వయబిలిటీ అంశంలోనూ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. నిర్దేశిత గడువులోగానే ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రయత్నించాలని పారిశ్రామిక వేత్తలకు సూచించారు. కుప్పంలో రూ.7684 కోట్ల విలువైన పెట్టుబడులతో 21 పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నాయని ఆయన తెలిపారు. వీటి ద్వారా 35,545 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా మరో 44,584 మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. ప్రస్తుతం కుప్పం నియోజకవర్గంలో పరిశ్రమలకు అనువైన ఎకో సిస్టంను తయారు చేశామని.. పెట్టుబడులకు అత్యుత్తమ ప్రాంతంగా మారిందన్నారు. తయారైన ఉత్పత్తుల రవాణాకు వీలుగా తమిళనాడు, కర్ణాటక ప్రాంతాలు కూడా అతి దగ్గరగానే ఉన్నాయనిన్నారు. కుప్పం నుంచి వివిధ ప్రాంతాలను కలిపేలా మంచి రహదారి నెట్వర్క్ ఉందన్నారు. కృష్ణగిరి-పలమనేరు, చెన్నై-బెంగుళూరు జాతీయ రహదారులతో పాటు కొత్తగా బెంగుళూరు నుంచి కేజీఎఫ్ మీదుగా చెన్నైకి మరో రహదారి రానుందని తెలిపారు. రైలు కనెక్టివిటీ కూడా ఈ ప్రాంతానికి ఉందని వివరించారు. చిత్తూరు- కుప్పం మధ్య కొత్త రైలు మార్గం ప్రతిపాదన కూడా ఉందన్నారు. కృష్ణపట్నం, రామాయపట్నం పోర్టులను కూడా లింక్ చేస్తామని, త్వరలోనే విమానాశ్రయ నిర్మాణం కూడా చేపడతామని సీఎం తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంతానికి నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రస్తుతం శ్రీశైలం నుంచి నీటి సరఫరా జరిగేలా హంద్రీనీవా కాలువలు ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో ప్రతీ ఇంటిపైనా, ప్రతీ పొలంలోనూ విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సౌర, పవన విద్యుత్, పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టులు పెద్ద ఎత్తున చేపట్టామన్నారు. అతి తక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పాదన చేసేలా చర్యలు చేపట్టామన్నారు. దేశంలోనే మొదటిసారి ఏపీలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేస్తున్నామని వివరించారు. డ్రోన్, స్పేస్, ఎలక్ట్రానిక్స్ సిటీలతో పాటు విశాఖలోని మెడ్ టెక్ పార్కులో వైద్య పరికరాలు తయారు చేస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్, అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. త్వరలోనే క్వాంటం కంప్యూటర్ అమరావతి నుంచి పనిచేయటం ప్రారంభిస్తుందన్నారు. క్వాంటం కంప్యూటర్ పరికరాలను కూడా తయారు చేయాలని ఆలోచన చేస్తున్నట్టు వివరించారు. ఈ సందర్భంగా కుప్పంలో పరిశ్రమల ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో పలు కంపెనీలు ఎంఓయూలు చేసుకున్నాయి.

## ఎంఓయూలు చేసుకున్న కంపెనీలు

1. ఇండెక్స్ ఇండస్ట్రీస్, రూ.33 కోట్ల పెట్టుబడి, 996 మందికి ఉద్యోగాలు
2. ఎంఏఎఫ్ క్లాతింగ్ ప్రైవేట్ లిమిటెడ్, రూ.200 కోట్ల పెట్టుబడి, 4000 మందికి ఉద్యోగాలు
3. ఇన్ ఫ్రా క్రాఫ్ట్ సంస్థ, రూ.50 కోట్ల పెట్టుబడి, 1400 మందికి ఉద్యోగాలు
4. న్యూట్రీ ఫీడ్స్, రూ.180 కోట్ల పెట్టుబడి, 2210 మందికి ఉద్యోగాలు
5. ఫార్మ్ అమ్మినో అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్, రూ.35 కోట్ల పెట్టుబడి, 250 మందికి ఉద్యోగాలు
6. ఇన్ ఫేస్ పవర్ టెక్నాలజీస్, రూ.137కోట్ల పెట్టుబడి, 650 మందికి ఉద్యోగాలు

# ఇంటర్‌తో చదువు ఆపకూడదు

- ఉన్నత చదువులు చదివి గొప్ప స్థాయికి ఎదగాలి
- కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అండగా ఉంటుంది
- లోకేశ్ విద్యాశాఖ మంత్రి కావటం మన అదృష్టం
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి




కొండపి(చైతన్యరథం): ఇంటర్మీడియట్‌తో ఏ ఒక్క విద్యార్థి చదువు ఆపకూడదని ఉన్నత చదువులు చదివి జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం ప్రకాశం జిల్లా కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన 48వ వార్సికోత్సవానికి ముఖ్యఅతిథులుగా మంత్రి స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య హాజరయ్యారు. విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్ నుంచే ఉన్నత ఉద్యోగ లక్ష సాధనే ధ్యేయంగా కష్టపడి చదవాలి. ఎంసెట్, ఎంబీబీఎస్‌తో పాటు డిల్లీ సెంట్రల్ యూనివర్సిటీలో కోర్సులకు వెళితే విద్యార్థులకు మంచి అవకాశాలు ఉంటాయి. ఇంటర్ తర్వాత ఉన్నత స్థాయి కోర్సులకు లెక్చరర్లు కెరీర్ గైడెన్స్ ఇవ్వాలి. కళాశాలలో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలి. లోకేశ్ విద్యాశాఖ మంత్రి కావటం మన అదృష్టం. పుస్తకాల నుంచి యూనిఫామ్ వరకు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు సీఎం చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇప్పించి వారికి ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు.

### కూడిపూడిలో పెన్షన్ల పంపిణీ

మర్రిపూడి: కొండపి నియోజకవర్గం మర్రిపూడి మండలం కూచిపూడి గ్రామంలో శనివారం మంత్రి డోలా బాల వీరాంజ నేయస్వామి స్వామి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్రిపూడి రోడ్డు కూడా గత టీడీపీ ప్రభుత్వంలో మంజూరు చేస్తే దాన్ని నిలిపివేసిందని, దాన్ని తిరిగి నిర్మిస్తామన్నారు. కూచిపూడి గ్రామంలో పించన్లు పంపిణీ చేసే క్రమంలో కొంత మంది ఇళ్లు కావాలని కోరగా ఇంటి నిర్మాణానికి దరఖాస్తు చేయించాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు.

### పేదరికం చూసి చలించిపోయిన మంత్రి

కూచిపూడి ముతరాసికాలనీలో గంజినబోయిన కోటమ్మ వృద్ధు రాలు, తన కొడుకు వికలాంగుడు పూర్తిగా మంచానికే పరిమిత మయ్యారు. వారి పరిస్థితి చూసి చలించిన మంత్రి అక్కడ ఉన్న స్థానిక టీడీపీ నాయకుడు వై.వెంకటరెడ్డిని సొంత నిధులతో వారికి ఇంటికి మరమ్మతులు, వెస్టర్న్ టాయిలెట్ బాత్రూమ్ , నాప బండలు కూడా వేయించి వారం రోజుల్లో పూర్తి చేసి ఇవ్వాలని సూచించారు. అనంతరం కూచిపూడి ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు.

# కేజీహెచ్ సిబ్బంది నిర్లక్ష్యంతో బిడ్డను కోల్పోయా

- వైద్య సిబ్బందిపై విచారణ జరిపి చర్యలు తీసుకోండి
- విశాఖ విమానాశ్రయంలో పవన్‌కళ్యాణ్‌కు మహిళ వినతి
- ఫిర్యాదుపై తక్షణమే స్పందన.. అధికారులకు ఆదేశాలు



విశాఖపట్నం(చైతన్యరథం): కేజీహెచ్ వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంగా కారణంగా గర్భంలోనే తన శిశువు మృతిచెందిందని ఓ మహిళ చేసిన ఫిర్యాదుపై ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ తక్షణమే స్పందించారు. బాధిత మహిళను కుటుంబంతో సహా సోమవారం రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయానికి వెంటబెట్టుకుని తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. బాధిత మహిళతో పాటు ఆమె కుటుంబసభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటారు. శుక్రవారం రాత్రి విశాఖ పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఉండగా విమానాశ్రయంలో పట్నాల ఉమాదేవి పవన్‌ను కలిశారు. గత ఏడాది డిసెంబర్ మొదటి వారంలో కాన్పు నిమిత్తం కేజీహెచ్ లో చేరగా.. వైద్యులు, సిబ్బంది తన కుటుంబ సభ్యులపై నిర్లక్ష్యంగా, అమానవీయంగా ప్రవర్తించారని ఫిర్యాదు చేశారు. కాన్పుకి ఇచ్చిన గడువు పూర్తయ్యిందని తెలిపినప్పటికీ సాధారణ కాన్పు పేరిట నరకం చూపించారని, తన పరిస్థితి అందోళనకంగా ఉందని కుటుంబ సభ్యులు పదేపదే చెప్పినా వినిపించుకోలేదని తెలిపారు. పైగా తన కుటుంబ సభ్యులను తీవ్ర పదజాలంతో దూషించారని, కాన్పు సమయంలో తన గుండెల పైకి ఎక్కి కూర్చుని సాధారణ కాన్పు పేరిట అమానవీయంగా ప్రవర్తించారని వాపోయారు. చివరి నిమిషం వరకు సిజేరియన్ నిర్ణయం తీసుకోకపోవడం కారణంగా మృత శిశువుకు జన్మనివ్వాల్సి వచ్చిందని ఆమె చెప్పారు. తన లాంటి దుస్థితి మరో మహిళకు రాకుండా వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.

# కందుకూరులో పెన్షన్ల పంపిణీ

- పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- టీఆర్ఆర్‌లో మియావాకి ప్రాజెక్ట్ ప్రారంభం



కందుకూరు(చైతన్యరథం): ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలో నిర్వహించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పాల్గొన్నారు. కోవూరు రోడ్డులోని 4, 32 వార్డులలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మియావాకి ఫారెస్ట్ ప్రాజెక్ట్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కళాశాల ప్రాంగణంలో మియావాకి విధానంతో అడవిని అభివృద్ధి చేయడం అభినందనీయమని ప్రశంసించారు. కందుకూరు పట్టణ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కళాశాల యాజమాన్యం, విద్యార్థులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒకటో తేదీ వచ్చిందంటే పెన్షన్ల పండుగే



- మంత్రి నిమల రామానాయుడు
- పాలకొల్లులో లబ్ధిదారులకు పంపిణీ

పాలకొల్లు(చైతన్యరథం): రాష్ట్రంలో ఒకటో తేదీ వచ్చిందంటే పెన్షన్ల పెద్ద పండుగని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గం పాలకొల్లు మండలం పూలపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద వృద్ధులు, వితంతువులు దివ్యాంగులకు పెన్షన్ సొమ్మును అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకటో తేదీ ఆదివారం వచ్చిందని ఒకరోజు ముందుగానే ఇంటింటికి పెన్షన్ అందిస్తున్నామని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల పట్ల చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒకటో తేదీనే పెంచి అందజేస్తున్నామన్నారు. 2019 ఎన్నికల్లో జగన్ వితంతువులు, వృద్ధులకు పెంచుతానన్న వెయ్యి రూపాయలు ఇచ్చేందుకు ఐదేళ్లు పట్టిందని, దివ్యాంగులకు వైసీపీ ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా పెంచలేదన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద నెలకు రూ.3 వేల కోట్లు, సంవత్సరానికి రూ.36 వేల కోట్లు, ఐదేళ్లకు 1.85 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం అనేక కష్టాల్లో, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్ సొమ్ము రెట్టింపు పెంచి అందిస్తున్నారంటే చంద్రబాబుకు ఉన్న మానవత్వం అన్నా రు. దేశంలో మరే రాష్ట్రం కూడా ఇవ్వనంత మొత్తాన్ని పెన్షన్‌గా కూటమి ప్రభు త్వం అందిస్తుందన్నారు. ప్రతి ఇంటికి ప్రగతిని, సంక్షేమాన్ని అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు వేగేశ్న శ్రీహర్రాజు, గ్రామ జనరల్ సెక్రటరీ గుబ్బల హరిప్రసాద్, బూత్ కన్వీనర్లు ఉనికిల నాగేశ్వరరావు, గోనేటి రామకృష్ణ, పాలపర్తి చాంద్రాజ్, గబ్బిడి నరసింహస్వామి పాల్గొన్నారు.

# సాలూరులో పెన్షన్ల పంపిణీ

**పాల్గొన్న మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**



సాలూరు(చైతన్యరథం): మున్సిపాలిటీ 8, 9, 10వ వార్డులో శనివారం గిరిజన సంక్షేమ, మహిళా శిశు అభివృద్ధి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పర్యటించారు. అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతి స్థాయిలో కట్టుబడి పని చేస్తోంది. వృద్ధులు,వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు వంటి అర్హులైన వారికినెలవారీ ఆర్థికమద్దతు అందించడం ద్వారావారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ పెన్షన్ అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిది..ఎవరికీ అన్యాయం జరగకుండా ప్రతి అర్హుడి ఇంటి తలుపు తట్టి పెన్షన్ అందిస్తున్నట్లు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్‌తో పేద ప్రజలకు భరోసా

**మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**



కొండపి(చైతన్యరథం): సీఎంఆర్ఎఫ్‌తో పేద ప్రజలకు ముఖ్య మంత్రి చంద్రబాబు అండగా నిలుస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయు డుపాలెం క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంత్రి పంపిణీ చేశారు. 38మంది లబ్ధిదారులకు రూ.28లక్షల 30వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్‌తో పేద ప్రజలకు సీఎం చంద్రబాబు అండగా నిలుస్తున్నారు. పేదల వైద్యం, ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోంది.గత వైసీపీ పాలనలో వైద్య ఆరోగ్య శాఖను గాలి కొదిలి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారు. కూటమి పాలనలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా సౌకర్యాలు కల్పిస్తున్నాం. పేద ప్రజల కోసం రూ.25 లక్షల ఉచిత ఆరోగ్య బీమా సౌకర్యం తీసుకొస్తున్నాం. సంజీవని పథకంతో రాష్ట్రంలోని ప్రతిఒక్కరి ఆరోగ్య వివరాలను డిజిటలైజేష న్ చేస్తామని తెలిపారు.

# వెంకటాయపాలెం టీడీపీలోకి వైసీపీ కార్యకర్తలు

- సీఎం చంద్రబాబు పాలనా దక్షతకు నిదర్శనం
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

రామచంద్రపురం(చైతన్యరథం): రూరల్ మండలం వెంకటాయపాలెం గ్రామంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో 50 మంది వైసీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ పార్టీ కండువా కప్పి కొత్తగా చేరిన కార్యకర్తలను సాదరంగా ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ఆకర్షి తులమై తాము తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించే మంత్రి సుభాష్, టీడీపీ పార్టీ ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి వాసం శెట్టి సుభాష్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే పార్టీ తెలుగుదేశం.. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందిస్తూ మంచి పాలనతో రాష్ట్రాన్ని ముందుకు నడిపే శక్తి టీడీపీకే ఉందని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, బాధ్యతలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో గుంటల శ్రీనివాస్, పెయ్యల బాబేలు, కనికళ్ళ సూర్యనారాయణ, తనికెళ్ల మహేష్, నంది కోళ్ల సుబ్రమణ్యం, పచ్చిమాల సోమేశ్, నంది కోళ్ల ఏసేపు, తనికెళ్ల శ్రీనివాస్ తాతపూడి ప్రసాద్, యార్లగడ్డ



తాతారావు, సుందరపల్లి సాయిబాబు, పెయ్యల పద్మలక్ష్మి, కోటి అనంత కుమారి, కోటి నాగమణి, గుబ్బల సునీత, పి జీవరత్నం తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, రామచంద్రపురం రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనుబాబు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ నాయకులు పెంకే సాంబశివరావు, అమలాపురం పార్లమెంట్ నాయకుడు సిర్రా సురేష్, కాటే సుబ్రమణ్యం, ఎంపీటీసీ కనిపి వెంకటేశ్వరి, తోట రాము, కనికల్లా సత్తిబాబు, గుబ్బల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ నెయ్యిలో వైసీపీ ముఠా గుట్టురట్టు

- వెనుక ఇంకెవరెవరు ఉన్నారో త్వరలోనే తేలుతుంది
- 2022లో సీఎఫ్‌టీఆర్ఐ కల్తీ ఉందని నివేదిక ఇచ్చింది
- టీటీడీని దోపిడీకి ఏటీఎం అడ్డాగా మార్చుకున్నారు
- వైవీ పీఏ అప్పన్న మొత్తం నడిపించాడని సిట్ పేర్కొంది
- పవిత్ర ప్రసాదాన్ని కల్తీ చేసిన వారిని వదిలే ప్రసక్తి లేదు
- ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

మంగళగిరి(చైతన్యరథం): తిరుమల లడ్డూ ప్రసాదం తయారీ లో జంతువుల కొవ్వు కలిసిన నెయ్యిని వాడారన్న వార్తలపై వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలను ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రంగా ఖండించారు. ఈ కల్తీకి పునాది పడింది గత జగన్ ప్రభుత్వ హయాంలోనే అని, ఇందుకు సంబంధించిన ఆధారాలను ఆయన మీడియా ముందుంచారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014-19 చంద్రబాబు నాయుడు గారి పాలనలో లడ్డూ నాణ్యత కోసం కఠిన నిబంధనలు ఉండేవి. నెయ్యి సరఫరా చేసే డెయిరీలకు 3 ఏళ్ల అనుభవం, రూ.250 కోట్ల టర్నోవర్, రోజుకు 4 లక్షల లీటర్ల పాలు సేకరించే సామర్థ్యం ఉండాలని కమిటీ నివేదిక ప్రకారం నిబంధనలు పెట్టారు. 2019 తర్వాత జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ నిబంధనలను సడలించారు. టర్నోవర్‌ను రూ.150 కోట్లకు, అనుభవాన్ని ఒక్క ఏడాదికి తగ్గించి, అనర్హులైన వారికి తలుపులు తీశారు. ఇక్కడే కల్తీ నెయ్యి సరఫరాకు బీజం పడింది. 2022లోనే నెయ్యి నాణ్యతపై అనుమానం వచ్చి శాంపుల్స్‌ను మైసూరులోని సీఎఫ్‌టీఆర్ఐకి పంపగా అందులో కల్తీ జరిగినట్లు (బీ-సిస్టోస్టెరాల్ వంటి జంతు అవశేషాలు ఉన్నట్లు) నివేదిక వచ్చింది. కానీ నాటి ప్రభుత్వం ఆ నివేదికను బయటపెట్టకుండా తొక్కిపెట్టి, భక్తుల మనోభావాలతో ఆడుకుందని మంత్రి ధ్వజమెత్తారు. సిట్ దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయన్నారు. నెయ్యి సరఫరాలో దాదాపు రూ.240 కోట్ల అవినీతి జరిగినట్లు ప్రాథమికంగా తేలింది. మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సన్నిహితుడు చిన్న అప్పన్న, లీటరుకు ?25 చొప్పున లంచం డిమాండ్ చేశారని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని తేలింది. చిన్న అప్పన్న అకౌంట్లోకి నేరుగా రూ.4 కోట్లు బదిలీ అయ్యాయని, దీని వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారో తేలాల్సి ఉందని పేర్కొన్నారు. 2024లో ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యతలు చేపట్టగానే టీటీడీ ప్రక్షాళనకు పెద్దపీట వేశారు. శ్యామలరావు గారిని ఈవోగా నియమించి నాణ్యతపై దృష్టి పెట్టారు. ల్యాబ్ టెస్టుల ద్వారా నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్‌డీడీబీ) స్పష్టంగా నిర్ధారించింది. టీటీడీని గత ప్రభుత్వం ఒక వ్యాపార కేంద్రంగా మార్చేసింది. కానీ మా ప్రభుత్వం భక్తుల మనోభావాలను గౌరవి స్తూ దోషులను చట్టం ముందు నిలబెడుతుంది. స్వామివారి పవిత్రతను కాపాడటమే మా ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. సిట్ చార్జ్‌షీట్‌లోని పేజీ 35 ప్రకారం తిరుమల తిరుపతి దేవస్థానానికి 16-07-2024, 23-07-2024 తేదీల్లో ఎన్‌డీడీబీ (నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్) నుంచి పరీక్షా ఫలితాలు అందాయి. ఈ నివేదికలు పంపిన నెయ్యిలో వెజిటబుల్ ఆయిల్స్, జంతువుల కొవ్వు కలిసినట్లు స్పష్టంగా నిర్ధారించాయి. ముఖ్య మంత్రి చంద్రబాబు గతంలో ఎన్డీఏ సమావేశంలో ఏదైతే చెప్పారో, అది అక్షరాలా నిజమని ఇప్పుడు సిట్ దర్యాప్తులో శాస్త్రీయంగా తేలింది.

### అసలు సూత్రధారులు త్వరలోనే బయటకు వస్తారు

దేవుడి ప్రసాదంలో కల్తీ జరిగిందని నివేదికలు చెబుతుంటే వైసీపీ నేతలు తమకు క్లీన్ చిట్ వచ్చిం దని సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటు. మీకు జైళ్లు, బెయిళ్లు అలవాటు కాబట్టి వాటిపై సంబరాలు చేసు కోండి,కానీ దేవుడి విషయంలో అబద్ధాలు ఆడకండని మంత్రి మండిపడ్డారు. 2022లోనే కల్తీ జరిగినట్లు రిపోర్టులు వచ్చినా వాటిని తొక్కిపెట్టారు. ఇప్పుడు మళ్ళీ నిజాలు బయటకు వస్తున్నా క్షమాపణ కోరా ల్సింది పోయి ప్రజలను భ్రమింపజేసేలా మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. వెంకటేశ్వరస్వామిపై అపారమైన భక్తి ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, అధికారంలోకి రాగానే ఈ వ్యవస్థను ప్రక్షాళన చేయడానికి అధిక ప్రాధాన్యతనిచ్చారు.



ఎన్‌డీడీబీ అనేది దేశంలోనే అత్యున్నత ప్రమాణాలు గల సంస్థ. ఆ సంస్థ ఇచ్చిన రిపోర్టును రాజకీయాల కోసం వాడుతున్నారని అనడం హాస్యాస్పదం. తిరు మల పవిత్రతను కాపాడటం మా బాధ్యత, దీనిని మేము రాజకీయ కోణంలో చూడటం లేదు. సిట్ నిర్ధారించినట్లుగా రూ.240కోట్ల కుంభకోణం, లంచాల రూపంలో చేతులు మారిన డబ్బు, కల్తీ నెయ్యి సరఫరా వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరనేది త్వరలోనే పూర్తిగా బయటకు వస్తుందని స్పష్టం చేశారు. సిట్ దాఖలు చేసిన చార్జ్‌షీట్‌లోని 35వ పేజీలో నెయ్యిలో జంతు వుల కొవ్వు ఉన్నట్లు స్పష్టంగా ఉంది. ఎన్‌డీడీబీ రిపోర్టు ఆధారం గానే ముఖ్యమంత్రి వాస్తవాలను ప్రజల ముందు పెట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిపిన అంతర్గత విచారణలో 2022 లోనే సీఎఫ్‌టీఆర్ఐ మైసూర్ వారు నెయ్యిలో జంతు అవశేషాలు ఉన్నట్లు నివేదిక ఇచ్చారనివెల్లడైంది. నాడు ఛైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బా రెడ్డి, ఈవో ధర్మారెడ్డి ఈ నివేదికను ఎందుకు తొక్కి పెట్టారో సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. వెంకటేశ్వర స్వామిపై మీకు నమ్మకం లేదని మీ చర్యలే చెబుతు న్నాయి. అన్యమతస్థులు డిక్లరేషన్ ఫామ్‌పై సంతకంపెట్టాలనే నిబంధనను జగన్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఎందుకు పాటించలేదు? ఇప్పు డు సంతకం పెట్టాల్సి వస్తుందని భయపడే తిరుమల పర్యటనను రద్దు చేసుకున్నారని విమర్శించారు.

### భక్తుల మనోభావాలతో ఆడుకోకండి

దేవుడిని నమ్మని వారు, నిబంధనలు పాటించని వారు ఇప్పుడు గుళ్ళు కడుగుతామని, యజ్ఞాలు చేస్తామని ప్రగల్భాలు పలకడం భక్తులను మోసం చేయడమేనని ఆయన దుయ్యబట్టారు. ముఖ్య మంత్రి చంద్రబాబు మొదటి నుంచి ఒకటే చెబుతున్నారు "తిరు మల పవిత్రతను కాపాడండి, రాజకీయ వివాదాల్లోకి స్వామివారిని లాగొద్దు. రాజకీయ ప్రయోజనాల కోసం మేము ఈ విషయాన్ని మాట్లాడటం లేదు. వాస్తవాలు ప్రజలకు తెలియాలనే ఉద్దేశంతోనే మాట్లాడుతున్నాం. దోషులు ఎంతటి వారైనా సరే శిక్ష పడాల్సిందే. శాఖాపరమైన విచారణలు ఇంకా కొనసాగుతున్నాయి. మరిన్ని నిజా లు త్వరలో బయటకు వస్తాయి. మేము ఇతర మతాలను గౌరవిస్తాం. చర్చికి వెళ్లినా, మసీదుకు వెళ్లినా అక్కడి సంప్రదాయాలను తూచా తప్పకుండా పాటిస్తాం. కానీ జగన్ హిందూ దేవాలయాల సంప్రదాయాలను ఎందుకు గౌరవించడం లేదు? ఇప్పటికైనా ప్రజలకు క్షమా పణ చెప్పి వాస్తవాలను ఒప్పుకోవాలని స్పష్టం చేశారు.

### అప్పటి పాలకవర్గమే
## బాధ్యత వహించాలి

తిరుమల పవిత్రతను కాపాడటం కంటే, లడ్డూ ప్రసాదాన్ని ఒక కమర్షియల్ వ్యాపారం లాగా గత ప్రభుత్వం మార్చేసిందని ధ్వజ మెత్తారు. సిట్ సమర్పించిన 219 పేజీల సమగ్ర నివేదికలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన దుర్మార్గాలు, అపచారాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయని పేర్కొన్నారు. 219 పేజీల సిట్ నివేదికలో కేవలం కల్తీ మాత్రమే కాకుండా, భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా జరిగిన కుట్రకోణాన్ని కూడా ప్రస్తావించారు. ల్యాబ్ రిపోర్టుల్లో జంతువుల కొవ్వు, ఫిష్ ఆయిల్ లేవని ఎక్కడైనా ఉందా? ఏ నివేదిక లోనూ లేదని చెప్ప లేదు. కానీ ఎన్‌డీడీబీ రిపోర్ట్, సిట్ చార్జ్‌షీట్‌లోని 35వ పేజీలో ఇవి ఉన్నాయని స్పష్టంగా ఉంది. మరి వైసీపీ నేతలు ఏ ధైర్యంతో లేదని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. తిరుమల ప్రసాదం విషయంలో జరిగిన ఈ ఘోరానికి అప్పటి పాలకవర్గమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఈ అపచారంపై ప్రభుత్వం తదుపరి తీసుకోబోయే చట్టపరమైన చర్యల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన నుంచి తిరిగివచ్చిన తర్వాత ఉన్నతస్థాయి చర్చలు జరిపి నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు. "సాధారణంగా నా ప్రెస్ మీట్లు 7 నిమిషాలకు మించి ఉండవు. ఈరోజు స్వామివారిపై జరిగిన అపచారానికి మనసు కలత చెంది ఇంతసేపు మాట్లాడాల్సి వచ్చింది. ఇది కోట్ల మంది భక్తుల ఆవేదన. నిందితులకు కఠిన శిక్ష పడే వరకు విశ్రమించబోమని స్పష్టం చేశారు.

---

# రేపల్లెలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

### పాల్గొన్న మంత్రి అనగాని సత్యప్రసాద్



రేపల్లె(చైతన్యరథం): ప్రతినెలా 1వ తేదీన కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పథకంలో భాగంగా శనివారం రేపల్లె పట్టణం 13 వార్డులో ఇంటింటికీ తిరిగి రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ లబ్ధిదారులకు పింఛన్లు అందజే శారు. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే వృద్ధులు, దివ్యాంగులు తదితర లబ్ధిదారులకు పింఛన్లు అందించారు. క్రమం తప్పకుండా పెన్షన్ల పంపిణీ ప్రజల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్రం ఆర్థికంగా సంక్షోభంలో ఉన్న ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను క్రమం తప్పకుండా అందిస్తూ ఏపీని దేశంలోనే అతిపెద్ద సంక్షేమ రాష్ట్రంగా నిలిపిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందన్నారు. ఒకవైపు అభివృద్ధికి కృషి చేస్తూనే మరోవైపున ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం భారీ ఎత్తున ఖర్చు చేస్తుందన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం వెయ్యి రూపాయల పెన్షన్ పెంచుతానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత దశలవారీగా ఐదేళ్ల పాటు పెంచి వృద్ధుల ఉసురుపోసుకున్నారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పెంచి అందజేస్తుందని తెలిపారు.

---

# అంబటిని రాజకీయాల నుంచి బహిష్కరించాలి

- చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు
- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్

శ్రీకాకుళం(చైతన్యరథం): సీఎం చంద్రబాబుపై వైసీపీ నేత అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలను టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఒక ప్రకటనలో ఖండించారు. ప్రపంచమే రాష్ట్రం వైపు చూసేలా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారు. ప్రధాని మోదీ సహా ప్రపంచ స్థాయి నేతలకు చంద్రబాబు ఒక ఆదర్శం. రాష్ట్రంలో మళ్లీ బూతుల సంస్కృతిని వైసీపీ నేతలు తెరపైకి తెస్తున్నారు. రాజకీయాన్ని కలుషితం చేస్తూ గొడవలు, హత్యలకు వైసీపీ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. గతంలో అసెంబ్లీ సాక్షిగా



చంద్రబాబు కుటుంబాన్ని అంబటి రాం బాబు అవమానించారు. నేడు అంబటి ఒక ఆంబోతులా ప్రవర్తిస్తూ చంద్రబాబుపై దుర్భాషలాడుతున్నారు. ఆయనను రాజకీయాల నుంచి బహిష్కరించాలి. రాజకీయాలు వదిలి ఇంట్లో అంబటి ఇం ట్లో మసాజ్‌లు చేయించుకోవడం ఉత్తమం. ఆయనను ఆంబోతు ల్లా వదిలి జగన్‌రెడ్డి తిట్టిస్తున్నారని ధ్వజమెత్తారు.

# జగన్ హయాం.. కల్తీ మయం

- కల్తీ మద్యంతో అమాయకుల ప్రాణాలు బలితీసుకున్న జగన్
- కల్తీ నెయ్యితో తిరుమల ప్రసాదం అపవిత్రం
- వైసీపీకి ఎప్పుడో ప్రజలు పాడె కట్టేసి శవయాత్ర జరిపించేశారు
- పాదయాత్ర కాదు పొర్లుదండాలు పెట్టిన జగన్ తిరిగి అధికారంలోకి రాలేడు
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఫైర్
- శ్రీసత్యసాయి జిల్లా వడిగేపల్లిలో పెన్షన్ల పంపిణీ
- రూ.15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి మంత్రి భూమి పూజ



గోరంట్ల (చైతన్యరథం): జగన్ హయాంలో అన్ని కల్తీలే జరిగాయని, చివరికి తిరుపతి ప్రసాదాన్ని కూడా అపవిత్రం చేశారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. ఆయన్ను ప్రజలెప్పుడూ నమ్మరని, వైసీపీకి ఎప్పుడో పాడె కట్టేసి శవయాత్ర నిర్వహించారని, ఉనికి కోసం జగన్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధే సీఎం చంద్రబాబు విజన్‌కు నిదర్శనమన్నారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం వడిగేపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. జిల్లా ప్రత్యేక అధికారి గంధం చంద్రుడు, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌తో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మంత్రి సవిత పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో రూ.15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. 119 ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ, నేడు రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ల పండుగ జరుగుతోందన్నారు. రాష్ట్రంలో ఉన్న 63 లక్షల మందికి నెలకు రూ.2,717 కోట్ల మేర ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో 2.63 లక్షల మందికి రూ.115 కోట్లు, పెనుకొండలో 40 వేల మందికి రూ.17 కోట్లు, గోరంట్ల మండలంలో 11 వేల మందికి రూ.4.29 కోట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వడిగేపల్లి పంచాయతీలో 462 మందికి రూ.20 లక్షలు పింఛన్ల రూపంలో అందజేశామన్నారు. వడిగేపల్లి పంచాయతీలో ఇప్పటికే రూ.50 లక్షలతో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు, రూ.43 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు చేపట్టమన్నారు. రూ.21 లక్షలతో సిరి కల్చర్, గోకులం షెడ్ల నిర్మాణం పూర్తయ్యిందని తెలిపారు. దీపం--2 పథకం కింద 1,240 మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామని చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 529 మంది రైతుల ఖాతాల్లో దాదాపు రూ.27 లక్షలు జమ చేశామన్నారు. తల్లికి వందనం పథకం కింద పంచాయతీలోని 268 మంది విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో రూ.47 లక్షలు జమ చేశామని తెలిపారు. త్వరలో రూ.31 లక్షలతో గ్రామ ఆరోగ్య కేంద్రం నిర్మిస్తామని వెల్లడించారు.

### జగన్ వి చిల్లర రాజకీయాలు

అనంతరం మంత్రి సవిత మీడియాతో మాట్లాడుతూ, ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలతో రాష్ట్రంలో జగన్ అలజడులు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఆయన ఎన్ని ప్రయత్నాలు చేసినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధిలో దూసుకుపోతున్నారని అన్నారు. కల్తీ గురించి జగన్ మాట్లాడడం విడ్డూరమని, ఏ విషయంలో ఆయన కల్తీ చేయలేదో చెప్పాలని నిలదీశారు. జగన్ హయామంతా కల్తీలేనని చివరికి తిరుపతి ప్రసాదాన్ని కూడా అపవిత్రం చేశారని విమర్శించారు. మద్యం కల్తీ చేసి అమాయకుల ప్రాణాలు పొట్టనబెట్టుకున్నారన్నారు. ఉనికి కోసం, చిల్లర రాజకీయాల కోసం కులాల మధ్య చిచ్చు పెట్టి శవ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ పాదయాత్రకు వస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల మనోభావాలతో ఆడుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని, ఆయన పాదయాత్ర కాదు, పొర్లు దండాలు పెట్టినా తిరిగి అధికారంలోకి రాలేరని స్పష్టం చేశారు. గత 19 నెలల్లో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ప్రజలకు స్పష్టంగా తెలుసని, సీఎం చంద్రబాబు నాయుడు అపర భగీరథుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనందరావు, మండల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కల్తీ నెయ్యిపై వైసీపీది అసత్యప్రచారం



- ప్రజలను తప్పుదోవపట్టించేలా తప్పుడు మాటలు
- తిరుమల పవిత్రతను భ్రష్టు పట్టించిన జగన్
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

భీమవరం (చైతన్యరథం): జగన్‌రెడ్డి అవినీతి మూలాల్లోంచి పుట్టిన పార్టీ వైసీపీ అని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. శనివారం నాడు పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భీమవరంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలతో ప్రజలను నిరంతరం తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. తిరుమల పవిత్రతను భ్రష్టుపట్టించిన ఘనత వైసీపీదేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల కల్తీ నెయ్యి అంశంలో కూడా వైసీపీ తప్పుడు ప్రచారాలకు పాల్పడుతోందని విమర్శించారు. టీటీడీకి డిక్లరేషన్ సమర్పించే సంప్రదాయాన్ని జగన్ మోహన్‌రెడ్డి తుంగలో తొక్కారని, 70 శాతం పూర్తయిన పోలవరం ప్రాజెక్టును నాశనం చేసిన వ్యక్తి ఆయనేనని, ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా చేసిన దుర్మార్గుడు జగన్ మోహన్ రెడ్డేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

తెలుగుల ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిందని మంత్రి గొట్టిపాటి అన్నారు. దేశ రాజకీయాల్లో తెలుగు ప్రజల గళం వినిపించిన ఏకైక మహానాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన రూ.2కే కిలో బియ్యం పథకాన్ని నేటికీ ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయంటే ఆయన సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించి, మహిళా సాధికారతకు జీవం పోసిన నాయకుడు ఎన్టీఆర్ అని తెలిపారు. సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్‌కు పోటీగా నిలిచిన వ్యక్తి ఆయనే అని వ్యాఖ్యానించారు. సంక్షేమ పాలనలో ఎన్టీఆర్ ఆశయాలను నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ కొనసాగిస్తున్నారని మంత్రి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నిబద్ధతతో అమలు చేస్తోందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులనూ వేగవంతం చేశామన్నారు. చెప్పిన మాటకు కట్టుబడి పెన్షన్ల పెంపు, మహిళలకు ఉచిత బస్, ఉచిత గ్యాస్ సిలెండర్లు, విద్యార్థులకు, రైతాంగానికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండుగలా పెన్షన్ల పంపిణీ



- సోముదేవుపల్లి గ్రామంలో పింఛన్ల పంపిణీలో హోంమంత్రి అనిత
- వరహానది రక్షణ గోడ నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరు చేయించిన మంత్రి
- హోం మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గ్రామస్థులు

ఎస్ రాయవరం (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా పండుగా వాతావరణంలో పెన్షన్ల పంపిణీ జరుగుతోందని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం ఎస్.రాయవరం మండలం సోముదేవుపల్లి గ్రామంలో శనివారం మంత్రి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రికి, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా సోముదేవుపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి పింఛన్లను స్వయంగా పంపిణీ చేసిన మంత్రి అనిత, లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సోముదేవుపల్లి గ్రామం వద్ద వరహానది రక్షణ గోడ నిర్మాణానికి సుమారు రూ.10 కోట్ల నిధులను మంజూరుచేయించిన మంత్రి అనితకు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వరదల సమయంలో గ్రామం ఎదుర్కొంటున్న సమస్యలకు ఇది శాశ్వత పరిష్కారం కానుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే, త్వరలోనే సోముదేవుపల్లి గ్రామంలో నూకాలమ్మతల్లి ఆలయాన్ని నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం వరహానది పరివాహక ప్రాంతాన్ని సందర్శించిన మంత్రి, రక్షణ గోడ నిర్మించబోయే ప్రాంతాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు పింఛన్ల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అన్నారు. వరహానది రక్షణ గోడ నిర్మాణానికి రూ.10 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ రక్షణ గోడతో శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. రక్షణ గోడ మంజూరుతోనే మీ గ్రామానికి వస్తానని మాట ఇచ్చానని, ఇచ్చిన మాట ప్రకారమే ఆర్డర్‌తోనే సోముదేవుపల్లి వచ్చానని చెప్పారు. గ్రామం చిన్నదైనా సమస్య పెద్దదన్నారు. త్వరలోనే రక్షణ గోడ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ పనులకు సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్యను కూడా పరిష్కరించామని, సమస్య నా దృష్టికి వస్తే వెంటనే పరిష్కరిస్తానని అన్నారు. గ్రామస్థాయి నాయకులు ప్రజలతో మమేకమై పనిచేయాలని మంత్రి అనిత సూచించారు.

# తిరుమల లడ్డు తయారీలో కల్తీ ముమ్మాటికీ నిజం

- ఒక్క శాతం కూడా మంచి నెయ్యి వాడలేదు
- దేవుళ్లతో పెట్టుకోబట్టే 11 సీట్లకు పరిమితం చేశారు
- ఉనికి కోసమే వైసీపీ నేతల ఆరాటం
- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



కందుకూరు(చైతన్యరథం): భక్తులు అత్యంత పవిత్రంగా భావిం చే తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ ముమ్మాటికి నిజమని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. కేవలం రసాయనాలు ఉపయోగించి తయారుచేసిన కల్తి నెయ్యిని లడ్డు తయారీలో ఉపయోగించారని, కనీసం ఒక్క శాతం కూడా మంచి నెయ్యిని వాడలేదని మంత్రి తెలిపారు. సీబీఐ,సిట్ దర్యాప్తులో అధికారులు ఇదే తేల్చారని పేర్కొన్నారు. కందుకూరు పర్యటనకు వచ్చిన ఆయన స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో శనివారం మీడియాతో మాట్లాడారు. సుప్రీంకోర్టు నియమించిన కమిటీ అన్ని విధాలుగా దర్యాప్తు చేసి కల్తీ నెయ్యి గుట్టు విప్పిందని వెల్లడించారు. సిట్ నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించిందని, కొద్దిరోజులు ఆగితే స్కామ్‌లో సూత్రధారులు ఎవరు, ఎంతెంత మింగేశారో లెక్కలు బయటికి వస్తాయన్నారు. అయితే వాస్తవాలను దాచిపెట్టి వైసీపీ పదే పదే అబద్ధాలు ప్రచారం చేస్తోందని మండిప డ్డారు. ఒక అబద్ధాన్ని ఎన్నిసార్లు చెప్పినా, అది ఎప్పటికీ నిజం కాదని విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. విజయనగరం జిల్లా రామతీర్థంలో రాముడి విగ్రహంతల వేరు చేయడం, అంతర్వేది..కొండ బిట్రగుంటలలో స్వామివారి రథాల ను తగలబెట్టడం, దుర్గమ్మ గుడిలో వెండి సింహాల బొమ్మలు మాయం కావడం వంటి ఘటనల్లో వైసీపీ ప్రమేయం కచ్చితంగా ఉందన్నారు. దేవుళ్లతో పెట్టుకున్నారు కాబట్టే గత ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితం చేశారని చురకలు అంటించారు. వైసీపీ నేతలు విచక్షణ మరిచి మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

### వేగమైన అభివృద్ధి దిశగా కందుకూరు

ఇప్పటివరకు అత్యంత వెనుకబడిన జిల్లాగా ఉన్న ప్రకాశం జిల్లాలో కందుకూరు నియోజకవర్గం ఒకటి. దాదాపు లక్ష కోట్ల రూపాయలతో బీపీసీఎల్, 50 వేల కోట్లతో ఇండోసోల్ ప్రాజెక్ట్, ఇంకా పోర్టు కార్యకలాపాలు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు. వాటి వల్ల భారీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. మాలకొండ దేవస్థానం పైకి రెండవ ఘాట్ రోడ్డు నిర్మాణం త్వరలోనే మొదలు కాబోతోందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, బీద రవిచంద్ర, దివి శివరాం పాల్గొన్నారు.

## లడ్డూల్లో నెయ్యి పేరుతో కెమికల్స్ వినియోగం


- 'క్లీన్ షీట్' అంటూ వైసీపీ తప్పుదోవ పట్టిస్తున్నారు
- టీటీడీ పవిత్రతను కాపాడడం మన అందరి బాధ్యత
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్



తెనాలి(చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థానంలో గతంలో జరిగిన కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా తెనాలిలో మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ గత ఏడాది టీటీడీలో నెయ్యి సరఫరా పేరుతో జరిగిన కుంభకోణంపై లోతైన విచారణ జరగాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం దర్యాప్తుకు ఆదేశించింది.. సిట్‌పై నమ్మకం లేదంటూ వైసీపీ నాయకులు సుప్రీంకోర్టును ఆశ్రయించగా ఈ కేసునుసుమోటోగా పర్యవేక్షిస్తూ సీబీఐకి అప్పగించింది. ప్రస్తుతం చార్జ్‌షీట్ దాఖలైన నేపథ్యంలో క్లీన్ షీట్ వచ్చిందని వైసీపీ నేతలు ప్రజల్లో తప్పుడు అభిప్రాయం కలిగించేలా ప్రచారం చేస్తున్నారు. భక్తుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా,ఆర్థిక లబ్ధికోసం సుమారు 60 లక్షల లీటర్ల నెయ్యి పేరుతో ఒక్క చుక్క నెయ్యి కూడా లేకుండా, గీ వాసన వచ్చేలా కెమికల్స్‌తో తయారు చేసిన పదార్థాన్ని లడ్డూలు, మహా ప్రసాదంలో వినియోగించారన్నారు. ఈ వ్యవహారంలో వైసీపీ పాలనలో సుమారు రూ.233 కోట్ల పైనే ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని, ఇది భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచిందని పేర్కొన్నారు. సీబీఐ సమర్పించిన నివేదికలో శాంపిల్ సైజ్ చిన్నదిగా ఉండటం వల్ల కొన్ని అంశాలను పూర్తిస్థాయిలో నిర్ధారించలేకపోయినప్పటికీ సరఫరా చేసిన పదార్థం లో అసలు 'గీ' అనే పదార్థమే లేకుండా కేవలం ఆవాసన వచ్చేలా కెమికల్స్ కలిపినట్లు నిర్ధారణకు వచ్చిందని తెలిపారు. ఈ దర్యాప్తు నివేదికపై ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో విస్తృతంగా చర్చజరిగింది..అందులో ఎక్కడా "క్లీన్ షీట్"అనే మాటకు ఎక్కడా లేదని స్పష్టంచేశారు. వాస్తవాలను పూర్తిగా తెలుసుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడడం మన అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు.

## అంబటి వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలి

- చంద్రబాబుకు క్షమాపణలు చెప్పాలి
- కల్తీ నెయ్యిని పక్కదారి పట్టించే యత్నం
- ఆ నోటిని యాసిడ్.. ఫినాయిల్‌తో కడుగుతారా?
- గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి



అమరావతి(చైతన్యరథం): వైసీపీ నాయకుడు అంబటి రాంబా బు శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి చేసిన అను చిత వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా.. అత్యంత దుర్మా ర్గంగా ఉన్నాయని గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. ముఖ్య మంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబును పరుష పదజాలంతో దూషిస్తూ అంబటి చేసిన వ్యాఖ్యలపై పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి. ఒక గౌరవప్రదమైన పార్టీ జాతీయ అధ్యక్షు లు, రాష్ట్ర ముఖ్యమంత్రిని, వారి కుటుంబసభ్యుల గురించి అంబటి చేసిన వ్యాఖ్యలతో రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితి ఏర్పడింది. తిరుమల లడ్డూ కల్తీ వివాదంలో జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నేతలు అడ్డంగా దొరికిపోయి నేడు ఆ విషయాన్ని పక్కదారి పట్టించే కుట్రలో భాగంగా ఇలాంటి తప్పుడు కూతలు కూయడాన్ని తెలుగుదేశం పార్టీ సైనికులకు తీవ్ర ఆగ్రహం తెప్పిస్తోంది. అంబటి వ్యాఖ్యలతో రాష్ట్రంలో ఎక్కడ ఏ అల్లర్లు జరిగినా దానికి అంబటి రాంబాబు, ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డే బాధ్యత వహించాలి. తిరుమల లడ్డూ కల్తీ విషయంలో వాస్తవాలు చెప్పిన చంద్రబాబు నోటిని ఫినాయిల్‌తో కడగాలని దుర్మార్గపు వ్యాఖ్యలు చేసిన జగన్మోహన్‌రెడ్డి, రోజా, పేర్ని నాని, భూమన కరుణాకర్‌రెడ్డి, జోగి రమేష్ లాంటి వారు....నేడు అంబ టి చేసిన వ్యాఖ్యలను బట్టి అతని నోరు యాసిడ్‌తో కడగాలా? ఫినాయిల్‌తో కడగాలా? మరి దేనితోనైనా కడగాలా? సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా పోలీసు ఉన్నతాధికారులు అంబటిపై తగు చర్యలు తీసుకోవాలి. అంబటి రాంబాబు వ్యాఖ్యలకు జగన్మోహన్‌రెడ్డి, అంబటి రాంబాబు బేషరతుగా చంద్రబాబు, వారి కుటుంబానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## కల్తీ నెయ్యిలో అవినీతి బట్టబయలు



- వైసీపీ నేతలు ప్రజల మనోభావాలను దెబ్బతీశారు
- వెంకటేశ్వరస్వామిని క్షమించమని కోరుకోవాలి
- హోంమంత్రి అనిత
- పాయకరావుపేటలో రోడ్డు విస్తరణకు శ్రీకారం
- ప్రధాన రహదారి పనులకు శంకుస్థాపన
- పాల్గొన్న వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్

పాయకరావుపేట(చైతన్యరథం): వైసీపీ నాయకులు శ్రీవారి భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్నారని హోంమంత్రి వంగల పూడి అనిత ధ్వజమెత్తారు. పట్టణంలో రాష్ట్ర హోం మంత్రి అనిత, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు మంత్రికి గజమాలలతో ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా పట్టణంలోని శెట్టి బలిజపేట ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం గౌతమ్ థియేటర్ కూడలి వద్ద పాయకరావుపేట ప్రధాన రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.5.25 కోట్ల నిధులతో ఈ రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ పాయకరావుపేట ప్రధాన రహదారి విస్తరణ పనులకు శంకుస్థాప న చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇది పాయకరా వుపేట చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమమని పేర్కొన్నారు. చిన్న వయసులోనే ప్రణవ్‌గోపాల్ ఎంతో కష్టపడి ఎదిగారని ప్రశంసిం చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఈ రహదారి విస్తరణ చేపట్టామని తెలిపారు. పేట వై జంక్షన్ నుంచి గౌతమ్ థియేటర్ జంక్షన్ స్పష్టంగా కనిపించాలనేదే తన కల అని తెలిపారు. చిన్న వ్యాపారులకు అన్ని విధాలా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. త్వరలోనే పట్టణంలో డ్రైనేజీ పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. ఉపమాక ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని, టెంపుల్ టూరిజాన్ని అభివృద్ధి చేయడమే తన ఆకాంక్ష అని తెలిపారు. వచ్చే నెల 5వ తేదీన చాగంటి కోటేశ్వరరావు ఉపమాక ఆలయాన్ని సందర్శించనున్నట్లు తెలిపారు. అభివృద్ధిని అడ్డుకుంటే రాజకీయంగా తగిన విధంగా ఎదుర్కొంటామని అన్నారు. తిరుపతి ప్రసాదం విషయంలో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని, ప్రజలు దీనిపై గమనించాలని అన్నారు. సనాతన ధర్మంపై వైసీపీకి నమ్మకం ఉందా అని ప్రశ్నించారు. వెంకటేశ్వర స్వామిపై వారికి భక్తి లేదని విమర్శించారు. ప్రజల మనోభావాలను దెబ్బతీశారని, ఇప్పటికైనా ప్రజలను క్షమించమని అడగాలని కోరారు. స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన జరిగితే మూడు నుంచి నాలుగు సంవత్సరా ల్లో అందుబాటులోకి వస్తుందని, వేల సంఖ్యలో ఉద్యోగ అవకాశా లు కలుగుతాయని తెలిపారు.

# తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడకం మహాపాపం

- అసలు నెయ్యే లేదు, రసాయనాలు ఉన్నట్లు తేల్చిన సిట్, ఎన్‌డీడీబీ నివేదికలు
- వక్రీకరిస్తూ వైసీపీ నేతల తప్పుడు ప్రచారం
- కమీషన్ల కోసమే నిబంధనలు సడలించి 'బోలే బాబా' సంస్థకు టెండర్లు
- వైసీపీ నీచ రాజకీయాలపై మంత్రి కందుల దుర్గేష్ ధ్వజం



నిడదవోలు (చైతన్యరథం): తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తీవ్రంగా ఖండించారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో శనివారం పర్యటించిన ఆయన కల్తీ నెయ్యి వ్యవహారంపై గత ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. తిరుమలకు నెయ్యి సరఫరా చేసే కంపెనీలకు రూ.250కోట్ల టర్నోవర్ ఉండాలనే నిబంధనను 100కోట్లకు, 3ఏళ్ల అనుభవాన్ని ఏడాదికి తగ్గించి తమకు కావాల్సిన 'బోలే బాబా' వంటి సంస్థలకు టెండర్లు కట్టబెట్టి కల్తీకి పాల్పడ్డారని విమర్శించారు. కమీషన్ల కోసం కక్కుర్తి పడటం వల్లనే ప్రమాణాలు లేని నెయ్యి తిరుమలకు సరఫరా అయిందన్నారు. నెయ్యిలో కల్తీ జరిగినట్లు నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్, సిట్ నివేదికలు స్పష్టం చేశాయని, నెయ్యిలో పామోలిన్, మోనో గ్లిజరైట్ తదితర కెమికల్స్ వాడారని తేలిందని చెప్పారు. "దేవుడిపై నమ్మకం లేని జగన్ అండ్ కో, తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వడానికి కూడా వెనకాడారని గుర్తుచేశారు. డిక్లరేషన్ ఇమ్మంటే ఏకంగా దేవాలయాల పైనే నిందలేసిన ఘన చరిత్ర వైసీపీదన్నారు. సిట్ క్లీన్ చీట్ ఇచ్చిందని వైసీపీ నేతలు వితండ వాదనలు చేయడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఈ ఘటనపై కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. అసలు పాలే లేకుండా నెయ్యి ఎలా తయారు చేశారో స్పష్టం చేయాలని నిలదీశారు. పాపపు పనులు సిగ్గు లేకుండా చేసి మీ పాపాలను బయట పెట్టిన వారిపై నోటికి అద్దు అదుపు లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి దుర్గేష్ మండిపడ్డారు. పవిత్రమైన ఆలయ ప్రసాదం విషయంలో జరిగిన తప్పును ఒప్పుకోవాల్సింది పోయి, సిట్ నివేదికను కూడా వక్రీకరిస్తూ ఇంకా రాజకీయ పబ్బం గడుపుకోవడానికి దిగజారుతున్న వైసీపీ ముఠా బరితెగింపు ధోరణి చూసి ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు. కేవలం కృత్రిమ రసాయనాలు, సబ్-స్టాండర్డ్ ఆయిల్స్‌తో నెయ్యి తయారు చేసినట్లు సిట్ చెపితే దానికి వంకర భాష అద్ది నోటికి వచ్చిన మాటలు మాట్లాడుతున్న వైసీపీ నేతలను కఠినంగా శిక్షించాలన్నారు. శ్రీవారి దర్శనం, ప్రసాదం విషయంలో చిన్న తప్పు జరిగినా హిందువులు తమ ఇంట్లో జరిగినట్లే భావిస్తారనే విషయం గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ఈ అంశంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.

# గోస్పాడు సమస్యల పరిష్కారానికి చర్యలు



- న్యాయ శాఖ మంత్రి ఫరూక్
- లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ

నంద్యాల(చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వివిధ రకాల పెన్షన్లను పెద్దఎత్తున పంపిణీ చేస్తోందని న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ తెలిపారు. శనివారం నంద్యాల జిల్లా గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి జి.రాజకుమారి గణియాతో కలిసి మంత్రి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా 1వ తేదీనే లబ్ధిదారుల ఇంటి వద్దకే పెన్షన్లు అందజేస్తున్న ప్రభుత్వం ఇది.. ఒకటో తేదీ ఆదివారం లేదా ప్రభుత్వ సెలవు దినమైతే.. ఒకరోజు ముందుగానే పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు.

గ్రామాల్లో ఉన్న సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను ప్రత్యక్షంగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జిల్లెల్ల గ్రామంలో తాగునీటి సమస్య, చెరువు పునరుద్ధరణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రజకులు ఇబ్బంది పడకుండా చెరువుకు సంబంధించిన సమస్యలను సమగ్రంగా పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే రోడ్ల విస్తరణలో భాగంగా నిర్మాణాలు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించడంతో పాటు నష్ట పరిహారం కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధికి అధికారులు, ప్రజలు కలిసికట్టుగా పనిచేయాలని గ్రామ పెద్దలను కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జి.రాజకుమారి, అధికారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో జోరుగా సంక్షేమం, అభివృద్ధి

- పేద కుటుంబాల్లో ఆనందం కోసమే ఒక రోజు ముందుగా పింఛన్లు పంపిణీ
- మంత్రి వాసంశెట్టి సుభాష్

రామచంద్రపురం (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం పథకాల అమలు, అభివృద్ధి పనులు జోరుగా జరుగుతున్నాయని, కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వంగా ప్రజల మన్ననలు అందుకుంటోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలోని కవల సావరం, ముచ్చిమిల్లి 18 వ వార్డులో పలువురు లబ్ధిదారులకు మంత్రి సుభాష్ ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడారు. ఏపి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ హామీలను అమలు చేశామని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో ప్రతి కుటుంబం ఆనందంగా ఉందన్నారు. గడిచిన 18నెలల్లో ఒక్కరోజు కూడా ఆలస్యం కాకుండా పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, అవసరమైతే ఒక రోజు ముందుగానే ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మహిళల కు ఉచిత బస్సు, విద్యార్థులకు తల్లికి వందనం ద్వారా నిధులు, రైతులకు అన్నదాతా సుఖీభవ నిధులు, మహిళలకు దీపం 2.0 ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకాలు, ఇంకా అనేక సంక్షేమ, అభివృద్ధి పనులను ఏడాదిన్నర కాలంలోనే పూర్తి చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఉండవెల్లి శివ, ఏఎంసీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, మాజీ కౌన్సిలర్ దిగుమర్తి వీరబాబు,జనసేన సంపత్, వాసంశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పింఛనుదారులు పాల్గొన్నారు.



## అంబటి క్షమాపణలు చెప్పాలని

- అనుచిత వ్యాఖ్యలను వెనక్కుతీసుకోవాలి
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు(చైతన్యరథం): మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యలపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఆయన చేసిన



వ్యాఖ్యలు అత్యంత అనుచితమైనవి, బాధ్యతారాహిత్యమైనవని ఖండించారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తిపై బూతు మాటలతో దూషించడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు. అంబటి రాంబాబు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయ విమర్శలు హద్దులు దాటితే ప్రజలు సహించరని, ప్రజా ప్రతినిధులు మాటల పట్ల సంయమనం పాటించాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యక్తిత్వాన్ని కించపరిచే వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు.

## ప్రజలే తరిమికొడతారు

- సభ్యసమాజం తలదించుకునేలా అంబటి వ్యాఖ్యలు
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబుపై వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల



వీరాంజనేయస్వామి తీవ్రంగా ఖండించారు. సభ్య సమాజం సిగ్గుపడేలా అంబటి వ్యాఖ్యలు ఉన్నాయి. గత ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా ఆ పార్టీ నేతల్లో ఎలాంటి మార్పు లేదు. కమీషన్లకు కక్కుర్తి పడి పవిత్రమైన శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసి ఇంకా సిగ్గు లేకుండా బుకాయిస్తారా? గొడవలు రాజేసి రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కల్పించేందుకు జగన్ అండ్ కో కుట్రలు పన్నుతున్నారు. వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలి, లేకుంటే ప్రజలే తరిమి కొడతారని మంత్రి డా.స్వామి హెచ్చరించారు.

## నెయ్యి కల్తీపై మరింత లోతుగా దర్యాప్తు

- శాప్ చైర్మన్ రవినాయుడు



తిరుపతి (చైతన్యరథం): తిరుమల శ్రీవారి ప్రసాదాల్లో కల్తీనెయ్యి వినియోగంపై సిట్ మరింత లోతుగా దర్యాప్తు చేయాలని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు విజ్ఞప్తి చేశారు. తిరుపతిలో శనివారం మీడియాతో మాట్లాడుతూ నెయ్యి సరఫరాలో నిబంధనలు సడలిస్తూ గత టీటీడీ పాలక మండలి సవరణ చేసింది ఎవరికోసం, ఎందుకు చేయాల్సి వచ్చిందని ప్రశ్నించారు. కల్తీ నెయ్యి కేసు విచారణను పీఏలకు పరిమితం చేయడం సరి కాదు. బోర్డు నిర్ణయాలను పీఏలు ఏ విధంగా ప్రభావితం చేయగలుగుతారు. వాళ్ళ వెనుక ఉన్న పెద్దలు ఎవరు,వారిపై కూడా విచారణ జరపాలి. సిట్ ఛార్జిషీట్ లోని అంశాలను వైసీపీ నాయకులు వక్రీకరిస్తున్నారు. అనిమల్ ఫ్యాట్ కలిసినట్లు సిట్ అనుమానం వ్యక్తం చేస్తే, లేదని వైసీపీ నేతలు ఎలాచెబుతున్నారు. కల్తీ జరిగినట్లు ఎన్‌డీడీబీ నివేదిక ఇవ్వటం యదార్థం. కోట్లాదిమంది మనో భావాలతో ముడి పడివున్న ఈ అంశంపై మరింత లోతుగా విచారణ జరపాలి. కల్తీ చేసాం..తప్పు చేశామని ప్రాయశ్చిత్తం లేకుండా వైసీపీ నేతలు దొంగ నాటకాలు ఆడుతున్నారు. ఈ దారుణం రూ.250 కోట్లతో ఆగిపోలేదు. ఏ గుడికి ఎంత నెయ్యి సరఫరా చేశారో తేలాలి. ఈడీ కూడా ఈ కేసులో విచారణ జరపాలి. అసలు పాలు లేకుండా నెయ్యి ఎలా వచ్చింది. కింది స్థాయి వాళ్ళను పట్టుకువచ్చి, దోషులుగా చూపిస్తే సరిపోదు. టీటీడీలోని కొందరు అధికారులు, అప్పటి బోర్డులోని కొందరు పెద్దలు కుమ్మక్కై తప్పు చేశారని రవినాయుడు అన్నారు.

## అంబటిని కఠినంగా శిక్షించాలి

- సమాజానికి చీడపురుగుల్లా వైసీపీ నేతలు
- జగన్ బాటలోనే ఆ పార్టీ నేతలు
- వారికి రాజకీయాల్లో ఉండే అర్హత లేదు
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబుపై అసభ్యకర దూషణలు చేసిన అంబటి రాంబాబును కఠినంగా శిక్షించాలని రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ డిమాండ్ చేశారు.



అంబటి రాంబాబు వీధి రౌడీ కన్నా నీచంగా మాట్లాడాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి రాంబాబు లాంటి వ్యక్తులు సమాజానికి చీడ పురుగులని ధ్వజమెత్తారు. దిగజారి బూతులు మాట్లాడడం వైసిపి నేతలకు అలవాటు. ఆడవాళ్లను, మాతృమూర్తులను గౌరవించడం వాళ్లకు అసలే తెలియదు. అంబటి రాంబాబు తో పాటు వైసీపీ నేతలకు రాజకీయాల్లో ఉండే అర్హత లేదు. తల్లిని, చెల్లిని ఇబ్బంది పెట్టిన జగన్ రెడ్డి నడిచిన దారిలోనే వైసీపీ నేతలు నడుస్తున్నారని మంత్రి అనగాని మండిపడ్డారు.

## అంబటి బూతుపురాణం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు

- సమాజంలో అశాంతికి వైసీపీ కుట్రలు
- తక్షణం జగన్ క్షమాపణ చెప్పించాలి
- మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబుపై వైసీపీ నేత అంబటి బూతుపురాణం అందుకోవడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. అంబటి సభ్యసమాజంలో



ఉండవలసిన వ్యక్తి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతువులు, పశువులు సైతం అంబటి భాషను చూసి సిగ్గుపడుతున్నాయి. మహిళలను, తల్లులను, తండ్రులను అవమానించడం వైసిపి నాయకులకు అలవాటుగా మారిపోయింది. గతంలో జగన్ సతీమణిపై టిడిపి సానుభూతిపరుడు అనుచిత వ్యాఖ్యలు చేస్తే దానిపై సీఎం చంద్రబాబు వెంటనే స్పందించి అతన్ని అరెస్టు చేయించి జైల్లో పెట్టించారు. మరి నేడు అంబటి బూతులపై అతనిపై జగన్ చర్యలు తీసుకుంటారా? లేక వెంటనే ప్రజలకు క్షమాపణ చెబుతారా? అంబటి వ్యాఖ్యలపై జగన్ వెంటనే క్షమాపణ చెప్పలేదంటే అవి జగన్ మాట్లాడించిన బూతులుగానే భావించాల్సి ఉంటుంది. శాంతి భద్రతలను విచ్ఛిన్నం చేసేందుకే వైసీపీ సైకోల చేత రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయిస్తున్నారు. లడ్డూ ప్రసాదం కల్తీపై జగన్ ముఠా దోపిడీని, అపచారాన్ని డైవర్ట్ చేయడానికే సైకోలు ప్రజల్లో విద్వేషాలు రేకెత్తించేలా అసభ్యకరంగా మాట్లాడుతున్నారని మంత్రి నిమ్మల దుయ్యబట్టారు.

## బూతుల రాంబాబుని అరెస్టు చేయాలి...

**యార్లగడ్డ సుచిత్ర**

విజయవాడ (చైతన్యరథం): సీఎం చంద్రబాబుపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబును తక్షణం అరెస్ట్ చేయాలని రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర డిమాండ్ చేశారు.




విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుపై అంబటి చేసిన అసభ్య పదజాలాన్ని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికే ప్రజలతో ఛీ కొట్టించుకొని వైసీపీ 151 నుండి 11 సీట్లకు పడిపోయిందని, ప్రతిపక్ష హోదా కూడా లేకుండా ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఇటువంటి నీచమైన వైసీపీ పార్టీని పాతాళంలోకి తొక్కేసారని, అది జీర్ణించుకోలేని జగన్ రెడ్డి, వైసీపీ నాయకులు అచ్చోసిన ఆంబోతులు మాదిరిగా రోడ్లపైకి వచ్చి బూతు పురాణం మొదలుపెట్టారన్నారు. అంబటి రాంబాబు నిజస్వరూపం బయటపడిందన్నారు. వైసీపీ సైకోలు మరోసారి ఇలాంటి దిగజారుడు భాష వాడితే రాష్ట్రంలోని తెలుగు మహిళలందరూ కలిసి వైసిపి నాయకులను ఇంటి నుండి రోడ్డుమీదకు ఈడుచుకొచ్చి దేహశుద్ధి చేస్తామని హెచ్చరించారు.

# అంబటి తక్షణం క్షమాపణ చెప్పాలి

- వైసీపీని ఎన్నికల సంఘం బ్యాన్ చేయాలి
- మేం తలుచుకుంటే గుమ్మం దాటి బయటకి రాలేరు
- అంబటిని వెంటనే అరెస్ట్ చేయాలి
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో వైసీపీ నాయకులు రౌడీల్లా,అంబోతుల్లా పెట్రేగి పోతున్నారని, వారికి తల్లులన్నా, చెల్లెలన్నా, మహిళలన్నా గౌరవం లేదని, తక్షణమే ఆ పార్టీని ఎన్నికల సంఘం బ్యాన్ చేయాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖల మంత్రి ఎస్.సవిత డిమాండ్ చేశారు. సీఎం చంద్రబాబు మాతృమూర్తిని అంబటి రాంబాబు దూషించడం క్షమించరాని నేరమన్నారు. తక్షణమే సీఎం చంద్రబాబుకు,రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఖబడ్దార్ అంబటి... మేం తులుచుకుంటే గుమ్మం దాటి బయటకు రాలేరని మంత్రి సవిత హెచ్చరించారు. తక్షణమే అంబటిని అరెస్టు చేయాలన్నారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. వైసీపీ నాయకులు రౌడీల్లా చెలరేగి పోతున్నారని, అయితే రప్పా...రప్పా...అంటూ నరుకుతామంటున్నారని, లేకుంటే ఆడవాళ్లను బండ బూతులు తిడుతున్నారని మండిపడ్డారు. గడిచిన ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా, అసెంబ్లీలో కనీసం ప్రతిపక్ష హోదా ఇవ్వకపోయినా వైసీపీ గూండాల నైజం మారడం లేదన్నారు. తక్షణమే అంబటిని అరెస్టు చేయాలని, భవిష్యత్తులో ఇంకెవరైనా స్త్రీల వైపు కన్నెత్తి చూడాలన్నా, దూషించాలన్న భయపడేలా శిక్షించాలని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఆనాడు చంద్రబాబు సతీమణిని, నేడు తల్లిని దూషించడం బాధాకరమన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం రేయింబవళ్లు కృషి చేస్తున్న సీఎం చంద్రబాబునాయుడిని కొనియాడకపోగా, దూషణలకు దిగడం దారుణమన్నారు. కీచకులను, రౌడీలను, గూండాలను, గంజాయి బ్యాచ్‌లను వెంట బెట్టుకుని జగన్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. తల్లిని, చెల్లిని కూడా గౌరవించిన జగన్, రాష్ట్రంలో ఇతర మహిళలను ఎలా గౌరవిస్తాడన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అమరావతి రాజధాని ప్రాంత మహిళలపై జగన్ దాడులకు దిగాడని, ఓడిన తరవాత వారిపై తన నీలిమీడియా తప్పుడు మాటలు ఆడించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్, వైసీపీ నాయకులు రాజకీయాలకు పూర్తిగా అనర్హులని, ప్రజల వారిని రాష్ట్రం తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం తక్షణమే జోక్యం చేసుకుని వైసీపీని బ్యాన్ చేయాలని మంత్రి సవిత డిమాండ్ చేశారు.

# మనిషివా.. జంతువువా?

- అంబటిపై మంత్రి సంధ్యారాణి ఆగ్రహం
- సీఎంపై అసభ్యదూషణలు ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు
- హద్దులు దాటిన వ్యాఖ్యలను సహించేది లేదు
- వెంటనే వెనక్కి తీసుకోవాలి



అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబును అసభ్య పదజాలంతో దూషించిన అంబటి రాంబాబుపై రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి.. మనిషా, జంతువా, రాక్షసుడో అర్థం కావటం లేదన్నారు. చంద్రబాబు నాయుడుని బూతులు తిట్టడానికి నీకు ఎంత ధైర్యం? సభ్యత లేదా? 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయారే ఇంకా మీకు సిగ్గు రాలేదా? సీఎం పదవిలో ఉన్న వ్యక్తిపై అంబటి చేసిన దూషణలు అత్యంత దారుణం. ముఖ్యమంత్రి హోదాను అవమానించేలా మాట్లాడటం ప్రజాస్వామ్యానికి అవమానం. రాజకీయ విమర్శల పేరుతో వ్యక్తిగత దూషణలు అసహ్యకరం. తిరుమల లడ్డూ గురించి మాట్లాడితే నీకు, మీ నాయకుడికి కడుపు మంట ఎందుకు? మీరు దేవుడికి ద్రోహం చేయలేదా? పాలు లేని నెయ్యి ఎక్కడ నుండి వచ్చిందో చెప్పండి? అంబటి వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి. హద్దులు దాటిన వ్యాఖ్యలను సహించేది లేదు. సీఎం చంద్రబాబు నాయుడుకి అంబటి బహిరంగ క్షమాపణ చెప్పాలి. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని మంత్రి సంధ్యారాణి హెచ్చరించారు.

# జగన్‌రెడ్డీ.. అంబటిపై ఏం చర్యలు తీసుకుంటారు

- సీఎం చంద్రబాబుపై అసభ్య వ్యాఖ్యలు హేయం
- ఆ భాష చూసి సభ్య సమాజం తలదించుకుంటోంది
- బూతులు మాట్లాడితే ఆయన గౌరవం తగ్గదు
- రాష్ట్రంలో అశాంతిని రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు
- బూతు రాజకీయాలకు ప్రజాస్వామ్యంలో చోటు లేదు
- తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



మంగళగిరి(చైతన్యరథం): రాష్ట్రంలో వైసీపీ నేతల బూతుల సంస్కృతిపై టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. టీడీపీ కేంద్రకార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబటి రాంబాబు వాడినఅసభ్య పదజాలాన్ని తీవ్రంగా ఖండించారు. అంబటి రాంబాబు వంటివ్యక్తులు చట్టానికి వ్యతిరేకంగా గుమిగూడగా పోలీసులువారిని వారించే క్రమంలో చంద్రబాబును ఉద్దేశించి అసభ్యకర పదజాలం వాడటం అంబటి నీచత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు."ఇదిఒక రాజకీయపార్టీయా లేక అసాంఘిక శక్తుల అడ్డానా? అని ప్రశ్నించారు. గతంలో భారతీరెడ్డి గురించి మా పార్టీకి చెందిన ఒక వ్యక్తి అనుచితంగా మాట్లాడితే మా నాయకుడు చంద్రబాబు వెంటనే అతడిని అరెస్ట్ చేయించి జైలుకుపంపారు.మరి ఇప్పుడు మీపార్టీ నేత అంబటి రాంబాబు ఇంతటి అశ్లీల భాషవాడుతుంటే మీరు ఏం చర్యలు తీసుకుంటారు? చిన్న మాటకు పట్టాభి ఇల్లు పగలగొట్టించి, కొట్టించిన మీకు.. మీ పార్టీ నేత బజారు రౌడీలా మాట్లాడుతుంటే కనపడటం లేదా? మీ మౌనం చూస్తుంటే ఈ బూతుల సంస్కృతిని మీరే ప్రోత్సహిస్తున్నట్లు అర్థమవుతోంది.అంబటి రాంబాబును ఒక కామాంధుడిగా అభివర్ణిస్తూ అతని భాష చూసి సభ్య సమాజం అసహ్యించుకుంటోందని ధ్వజమెత్తారు. ఇంతటి నికృష్టుడిని భరిస్తున్న అతని కుటుంబ సభ్యుల సహనాన్ని మెచ్చుకోవాలని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో సంస్కారవంతమైన భాష మాట్లాడాలని, కానీ వైకాపా నేతలు కావాలనే రెచ్చగొట్టేలా వ్యవహరిస్తూ రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించాలని కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. అక్కడ అసలు సందర్భం లేకపోయినా, కావాలనే చంద్రబాబును బూతులు తిట్టి టీడీపీ కార్యకర్తలను రెచ్చగొట్టాలని ప్లాన్ చేసుకుని వచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో రెండు పార్టీల మధ్య 'సివిల్ వార్'(ప్రజా యుద్ధం) సృష్టించి అశాంతి నెలకొల్పాలనేది వైకాపా ప్లాన్ అని విమర్శించారు. శాంతి భద్రతల విషయంలో పోలీసులు మెతకగా ఉండకూడదు. వైసీపీ నేతలు బజారు రౌడీల్లా ప్రవర్తిస్తుంటే చూస్తూ ఊరుకోవద్దన్నారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగానికి అందరూ తలవంచాల్సిందేనని స్పష్టం చేశారు. బూతులు మాట్లాడిన కొడాలి నాని, రోజా వంటి వారికి ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో అందరికి తెలుసు. జగన్‌రెడ్డి.. అంబటిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారా లేక అతన్ని వెనకేసుకొస్తారా అనేది ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాం. చట్టం తన పని తాను చేసుకుపోతుంది, కానీ ఒక పార్టీ అధ్యక్షుడిగా మీ బాధ్యత ఏమిటో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అంబటి రాంబాబు ప్రవర్తనపై ఆయన భార్యా పిల్లలకు విజ్ఞప్తి చేస్తూ.. "ఇంతటి నికృష్టుడిని భరిస్తున్నందుకు మీకు సెల్యూట్.ఇలాంటి వ్యక్తి మీ ఇంట్లోకి వస్తే తలుపులు వేసి బయటే ఉంచండి, అలాంటి సంస్కార హీనుడికి ఇంట్లో చోటు లేదని చెప్పండి అని వ్యాఖ్యానించారు. అంబటి వంటి వ్యక్తులు కుక్కలాగా మొరిగినంత మాత్రాన చంద్రబాబు విలువ తగ్గదని హితవుపలికారు. మా నాయకుడి గొప్పతనం వల్లే మా కార్యకర్తలు సంయమనంతో ఉన్నారు.. లేదంటే 164సీట్ల బలం ఉన్న టీడీపీకి అంబటిని ఎక్కడ ఉంచాలో తెలుసని హెచ్చరించారు.

# అంబటీ.. బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పు

- సీఎం చంద్రబాబును దూషిస్తే రాష్ట్ర ప్రజలను దూషించినట్లే
- దార్శనిక నేతపై అసభ్య వ్యాఖ్యలా?
- అంబటి బూతులను తీవ్రంగా పరిగణిస్తున్నాం
- వెంటనే వెనక్కి తీసుకోవాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబుపై వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండించింది. ప్రజాస్వామ్య విలువలకు, రాజకీయ సంస్కారానికి పూర్తిగా విరుద్ధంగా ఉన్న ఈ వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరమని పార్టీ పేర్కొంది. దీనిపై మీడియాతో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయాల్లో విమర్శలు ఉండాలి కానీ వ్యక్తిత్వ హననం, దూషణలు క్షమార్హం కాదన్నారు. మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడుపై అంబటి చేసిన వ్యాఖ్యలు కేవలం ఒక వ్యక్తిని దూషించడం కాదు.. రాష్ట్రం కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న దశాబ్దాల చరిత్ర గల దార్శనికుడిని అవమానించడమేనన్నారు. రాజకీయాల్లో స్థాయిని మరిచి, సంస్కారాన్ని వదిలేసి మాట్లాడటం వైసీపీ నేతలకు అలవాటుగా మారింది... కానీ చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలు తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయి. మా నాయకుడిని దూషించడం అంటే.. కోట్లాది మంది తెలుగు బిడ్డల గౌరవాన్ని కించపరచడమే. రాజకీయాల్లో విధానాలు, పాలనపై విమర్శలు సహజమని, కానీ వ్యక్తిగత దూషణలకు స్థానం లేదని స్పష్టం చేశారు. అంబటి వ్యాఖ్యలు రాజకీయ విమర్శల గడిని దాటి, దశాబ్దాలుగా రాష్ట్ర అభివృద్ధికి అంకితమైన ఒక దార్శనిక నాయకుడిని అవమానించాలనే ఉద్దేశంతో చేసిన ప్రయత్నంగా కనిపిస్తోందన్నారు. అంబటి రాంబాబు ఉపయోగించిన భాష రాజకీయ బాధ్యతను, ప్రజాస్వామ్య మర్యాదలను పూర్తిగా విస్మరించినట్లుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అసభ్య, నియంత్రణలేని వ్యాఖ్యలు పునరావృతమవుతూ రావడం దురదృష్టకరం. కానీ తాజాగా అంబటి చేసిన వ్యాఖ్యలు మరింత తీవ్రమైనవి. అవి మొత్తం తెలుగు జాతి ఆత్మగౌరవాన్నే గాయపరుస్తాయన్నారు. చంద్రబాబు నాయుడుని కించపరచడం ఒక వ్యక్తిపై చేసిన దాడి మాత్రమే కాదని, రాష్ట్ర అభివృద్ధితో తనను తాను అనుసంధానంగా భావించే కోట్లాది మంది తెలుగు ప్రజల గౌరవాన్ని అవమానించడమేనని పల్లా స్పష్టం చేశారు. ఈ వ్యవహారాన్ని పార్టీ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని, మౌన ప్రేక్షకులుగా నిలబడబోమని ఆయన హెచ్చరించారు.

అంబటి రాంబాబు వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, ఎలాంటి షరతులు లేకుండా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంబటి చేసిన తప్పు తీవ్రతను అంగీకరించి ప్రజల ముందుకు వచ్చి క్షమాపణ చెప్పే వరకు, ఈ అంశాన్ని రాజకీయంగా, ప్రజాస్థాయిలో కొనసాగిస్తామని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# కేసు నమోదు చేసి కఠినచర్యలు

- అంబటి రాంబాబు వ్యాఖ్యలపై హోం మంత్రి అనిత ఫైర్
- రాష్ట్రంలో విధ్వంసానికి వైసీపీ నేతల కుట్ర
- కల్తీనెయ్యిపై దృష్టి మళ్లించేందుకే డైవర్షన్ పాలిటిక్స్
- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదు



అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబుపై వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వైసిపి నాయకులు దిగజారి రాజకీయం చేస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో నేను అంబటి రాంబాబునుగారు అని మర్యాద పూర్వకంగా పిలిచేదానిని. ఆ మర్యాదకు అర్హత లేని వ్యక్తి అంబటి రాంబాబు. సీఎం చంద్రబాబుపై మాట్లాడిన తీరు సరైనది కాదు. ఇంటికి వెళ్ళి నీ భార్యను, నీ కూతుర్ని అడగండి. వాళ్లేం చెబుతారో వినండి. చంద్రబాబు గురించి అంబటి రాంబాబు అత్యంత నీచంగా మాట్లాడారు. వైసీపీ నేతలు రాష్ట్రంలో విధ్వంసం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదు. ప్రజా సంక్షేమం అభివృద్ధి ఎంత ముఖ్యమో, ప్రజల రక్షణ కూడా అంతే ముఖ్యం. పోలీసులను కూడా అత్యంత దారుణంగా దూషించారు. అంబటి రాంబాబు లాంటి వారి గురించి మాట్లాడాలంటేనే సిగ్గు అనిపిస్తోంది. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ నాయకుడు పట్టాభి బోసిడికే అనే పదం ఉపయోగిస్తే మా పార్టీ ఆఫీస్ పై దాడి చేశారని మంత్రి అనిత గుర్తుచేశారు. నిబద్ధత కలిగిన నాయకుడు సీఎం చంద్రబాబు. చంద్రబాబు గురించి ఇష్టానుసారంగా మాట్లాడితే కేసు నమోదు చేస్తాం..కచ్చితంగా కఠిన చర్యలు ఉంటాయి. సీఎం చంద్రబాబును ఒక మాట అంటే, రాష్ట్ర ప్రజలను అన్నట్లే. చంద్రబాబుపై అన్యాయంగా కేసు పెట్టి, అక్రమంగా జైల్లో ఉంచినందుకే 151 సీట్లు నుండి11 సీట్లకు వచ్చారు. మరలా మంచి వ్యక్తి జోలికి వస్తున్నారు. కల్తీ నెయ్యి విషయంలో వైసీపీపై రాష్ట్ర ప్రజలు ఉమ్మేస్తున్నారు. తిరుమల వెంకటేశ్వర స్వామి ప్రసాదంలో కూడా కల్తీ చేసి రూ.250 కోట్లు పైన స్కామ్ చేశారు. దానినుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేయడానికి అంబటి రాంబాబు ప్రయత్నిస్తున్నారని హోంమంత్రి అనిత తప్పుబట్టారు.

# సభ్య సమాజం తలదించుకునేలా అంబటి వ్యాఖ్యలు

- సీఎంపై అసభ్య వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు
- అంబటి వ్యాఖ్యలను జగన్‌రెడ్డి, ఆ పార్టీ నేతలు సమర్థిస్తారా?
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబు నాయుడుని ఉద్దేశించి వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు అత్యంత జుగుప్సాకరంగా, సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. వైసీపీ మాజీ మంత్రులు అడ్డూ అదుపులేకుండా రోడ్లపై తిరుగుతూ అసభ్య పదజాలంతో దూషణలకు దిగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. కల్తీ లడ్డు వ్యవహారంలో అడ్డంగాదొరికిన వైసీపీ ఇప్పుడు ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని మంత్రి విమర్శించారు. అందులో భాగంగానే అంబటి రాంబాబు చేస్తున్న వ్యాఖ్యలు ఉన్నాయని స్పష్టం చేశారు. అంబటికి వయసు పెరిగింది కానీ బుద్ధి మారలేదు. ఆయన వ్యాఖ్యలు కుటుంబ సభ్యులు కూడా అసహ్యించుకునే స్థాయిలో ఉన్నాయని మంత్రి ఘాటుగా వ్యాఖ్యానించారు. ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తిరిగి అసెంబ్లీకి రావడానికి పాతికేళ్లు పట్టిన వ్యక్తి, ఇప్పుడు ఇతరులపై నోటి దూలతో విరుచుకుపడడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. ఇలాంటి భాష, ఇలాంటి ప్రవర్తనతో అంబటి ఇకపై ప్రజా ప్రతినిధిగా మారే అవకాశం లేదని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడుని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వాస్తవానికి అంబటికే వర్తిస్తాయని ఆయన అన్నారు. అంబటి వ్యాఖ్యలపై వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు? ఆ పార్టీ ఇలాంటి దూషణల సంస్కృతిని సమర్థిస్తుందా అంటూ మంత్రి గొట్టిపాటి ప్రశ్నించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, తగిన సమయంలో తగిన తీర్పు ఇస్తారని ఆయన హెచ్చరించారు.

# కఠినంగా వ్యవహరిస్తాం

- అంబటి వ్యాఖ్యలపై మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం
- రాష్ట్ర గౌరవానికి ప్రతీక సీఎం చంద్రబాబు
- ఆయనపై అసభ్యదూషణలు నీచాతినీచం

సంతబొమ్మాళి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అంబటి రాంబాబు చేసిన అసభ్య వ్యాఖ్యలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి వ్యాఖ్యలపై శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి పర్యటనలో ఉన్న మంత్రి అచ్చెన్నాయుడు స్పందిస్తూ తీవ్రంగా ఖండించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంబటి రాంబాబు చరిత్ర తెలుసుకుని మాట్లాడాలి. ఆయన బూతుపురాణానికి సభ్యసమాజం సిగ్గు పడుతోంది. వైసీపీ నేతలు దిగజారిన రాజకీయంలో పరాకాష్టకు చేరుకున్నారు. చంద్రబాబు నాయుడుపై అంబటి రాంబాబు మాట్లాడిన తీరు అత్యంత నీచం. చంద్రబాబు నాయుడు అంటే రాష్ట్ర ప్రజల గౌరవానికి ప్రతీక. 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయిన వైసీపీకి ఇంకా బుద్ధి రాలేదు. నిబద్ధత కలిగిన నాయకుడు సీఎం చంద్రబాబు. కల్తీ నెయ్యి స్కాంలో వైసీపీ పాత్రపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. రూ.250 కోట్లకు పైగా స్కామ్‌ల నుంచి తప్పించుకునేందుకే డైవర్షన్ పాలిటిక్స్ కు దిగుతున్నారు. తిరుమల పవిత్రతను దెబ్బ తీసేలా వ్యవహరిస్తే ఊరుకునేది లేదు. ఇలాంటి నీచరాజకీయాలపై కఠినంగా వ్యవహరిస్తాం. ప్రజా సంక్షేమం ఎంత ముఖ్యమో ప్రజల రక్షణ కూడా అంతే ముఖ్యమని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.



# అంబటి వ్యాఖ్యల వెనుక జగన్ భారీ కుట్ర

- రాష్ట్రంలో అశాంతి రగిల్చే పన్నాగం
- వైసీపీ సైకోలకు గట్టిగా బుద్ధి చెబుతాం
- మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం

అమరావతి (చైతన్యరథం): వైసీపీ నేతలు మదమెక్కి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సయిజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. సీఎం చంద్రబాబుపై వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు చేసిన అసభ్యవ్యాఖ్యలను మంత్రి తీవ్రంగా ఖండించారు. అంబటి లాంటి అంబోతుల వ్యాఖ్యలు విని సభ్య సమాజం సిగ్గు పడుతోందన్నారు. వైసీపీ నేతలు బరితెగింపు వ్యాఖ్యల వెనుక జగన్ రెడ్డి కుట్ర ఉంది. జగన్ రెడ్డి ప్రోత్సాహంతోనే.. అంబటి సహా వైసీపీ నేతలు విర్రవీగుతున్నారు. సిగ్గు వదిలేసిన సన్నాసి అంబటి రాంబాబుకు సరైన గుణపాఠం చెప్తాం. సీఎం చంద్రబాబు గురించి తప్పుడు వ్యాఖ్యలు చేసినందుకు అంబటి సహా వైసీపీ నేతలందరికీ బుద్ధి చెప్తాం. అంబటి రాంబాబు వ్యాఖ్యల వెనుక జగన్‌రెడ్డి భారీ కుట్ర కనిపిస్తోంది. రాష్ట్రంలో అశాంతి రగిల్చేందుకు అంబటి లాంటి అంబోతులను జగన్‌రెడ్డి రోడ్డుపైకి వదిలాడు. భవిష్యత్తులో ఏ ఒక్కరూ ఇలాంటి అడ్డగోలు వ్యాఖ్యలు చేయకుండా బుద్ధి చెప్పి తీరుతామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.



## అంబటిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి

**- మంత్రి టీజీ భరత్**

అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబు నాయుడుపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర మంత్రి టీజీ భరత్ తీవ్రంగా ఖండించారు. అంబటి రాంబాబు బుద్ధి,జ్ఞానం లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అంబటిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసీపీపై తక్షణమే నిషేధం విధించాలి. వైసీపీ నేతలు నేతలు దిగజారుడు విమర్శలు, దూషణలు మానుకోకుంటే తగిన బుద్ధి చెబుతామని మంత్రి భరత్ హెచ్చరించారు.



# అంబటి హద్దులు దాటారు
# గుణపాఠం చెప్పి తీరుతాం

**కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని**

గుంటూరు(చైతన్యరథం): రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం



శ్రమిస్తుంటే అంబటి రాంబాబు నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నా రని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ధ్వజమెత్తారు. ఆయన వైఖరిని ఎవరూ చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఇప్పటిదాకా ప్రజలు మీరు చేసేది ఓపికగా చూశారు.. ఎవరైతే ఈ విధంగా హద్దులు దాటి మాట్లాడతారో వాళ్లందరికీ ఒక గుణపా ఠం చెప్పబోతున్నాం. అంబటి రాంబాబు కు టీడీపీ అంటే ఏమిటో తెలియబోతుందని వ్యాఖ్యానించారు.

# అంబటిపై చట్టపరంగా చర్యలు

**- ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు**

అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబుపై అసభ్య పదజాలం వాడిన అంబటి రాంబాబుపై విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి



వ్యాఖ్యలని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అంబటి వ్యాఖ్యలు సభ్యసమాజం సిగ్గుపడేలా ఉన్నాయి. సీఎం స్థానంలో ఉన్న చంద్రబాబు ను దూషిస్తే మిగతా వారంతా భయపడతారని వైసీపీ నేతలు భ్రమపడుతున్నారు. ఏపీ కి పెట్టుబడులు రాకుండా, అభివృద్ధి జరగకుండా ఉండేందుకే వైసీపీ నేతలు జిత్తులమారి ప్రయత్నాలు చేస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు సీఎం చంద్రబాబు సతీమణినే నిండు అసెంబ్లీ లో దూషించి పాపం మూటకట్టుకున్నారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు ను దూషిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు ... మరింత గట్టిగా బుద్ధి చెబుతారు. అంబటి బేషరతుగా క్షమాపణ చెప్పాలి. చట్టపరమైన చర్యలకు ఆయన సిద్ధంగా ఉండాలి. వైసీపీ నేతల అరాచకాలకు ప్రజలు ఆ పార్టీని సమాధి చేయడం ఖాయమని ఎంపీ కలిశెట్టి స్పష్టం చేశారు.

# ఆంబోతు రాంబాబుని అరెస్టు చేయాలి

**- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా**

విజయవాడ (చైతన్యరథం): సీఎం చంద్రబాబుపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వైసీపీ నాయకుడు అంబటి రాంబాబును వెంటనే అరెస్ట్ చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు. విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ అంబటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రజాక్షేత్రంలో ఉన్న వ్యక్తులు ఇటువంటి భాష మాట్లాడటం చూసి రాష్ట్ర ప్రజలు చీదరించుకుంటున్నారన్నారన్నారు. అంబటి రాంబాబు అన్నం తింటున్నాడా... అశుద్ధం తింటున్నాడా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యిపై సిట్ ఇచ్చిన రిపోర్టునుండి ప్రజలను పక్కదారి పట్టించడానికి జగన్ రెడ్డి, రోజా, అంబటి లాంటి వైసీపీ నాయకులు డ్రామాలు ఆడుతున్నారన్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న నాయకుడు, నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబునాయుడపై అంబటి రాంబాబు మాట్లాడిన మాటలు జుగుప్సాకరంగా ఉన్నాయన్నారు. ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యలపై పోరాడాలి తప్ప నోటికొచ్చిన బూతులు మాట్లాడితే రాష్ట్ర ప్రజలు చెప్పులతో కొడతారని హెచ్చరించారు. అంబటిపై పోలీసులు తక్షణమే కేసు పెట్టి అరెస్ట్ చేయాలని, న్యాయస్థానాలు కూడా సుమోటోగా తీసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని లుక్కా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మసిముక్కు శ్రీనివాస్ యాదవ్, ఎన్టీఆర్ జిల్లా బీసీ గౌడ్ సాధికారిక కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు, జాస్తి సురేష్, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి బత్తుల దుర్గారావు పాల్గొన్నారు.



# అంబటి వ్యాఖ్యలు క్షమించరానివి

- **సంఘవిద్రోహ శక్తిలా వ్యవహరిస్తున్నాడు**
- **తక్షణమే అరెస్టు చేసి జైల్లో పెట్టాలి**
- **న్యాయ మైనారిటీ మంత్రి ఫరూక్ ధ్వజం**

నంద్యాల(చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై దుర్మార్గపు, అసభ్య పదజాలంతో బహిరంగంగా మాట్లాడిన అంబటి రాంబాబు ఆంబోతు లాగా వ్యవహరిస్తున్నాడని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ధ్వజమెత్తారు. అంబటి రాంబాబు మాట్లాడిన మాటలు క్షమించరానివని మంత్రి ఫరూక్ నిప్పులు చెరిగారు. శనివారం నంద్యాలలో మంత్రి ఫరూక్ మాట్లాడారు. తిరుపతి లడ్డూలో కల్తీ జరిగింది వాస్తవమేనంటూ సిట్ నివేదిక స్పష్టం చేయడంతో వైసిపి నాయకుల్లో వణుకు ప్రారంభమైందని ధ్వజమెత్తారు. ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే దౌర్జన్యంగా వాటిని తీసి వేయడానికి వచ్చిన రాంబాబు , స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలపై బూతులతో మాట్లాడడం దారుణమని అన్నారు.



చంద్రబాబు కుటుంబంపై అసభ్య పదజాలం, దుర్మార్గపు మాటలతో అంబటి రాంబాబు మాట్లాడి సంఘవిద్రోహ శక్తిగా తయారయ్యాడని మంత్రి ఫరూక్ విరుచుకుపడ్డారు. మంత్రిగా పని చేసిన వ్యక్తి బహి రంగంగా ఎలా మాట్లాడాలి అన్న విషయాన్ని పక్కన పెట్టి చంద్రబాబు కుటుంబం గురించి దారుణంగా మాట్లాడడం నీచాతి నీచం. వైసీపీ నాయకులకు చట్టసభల్లో కూడా ఇలాగే బూతులతో మాట్లాడటం వెన్నతో పెట్టిన విద్య అని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో శాసనమండలిలో జోగి రమేష్ ఇదేవిధంగా మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటికీ తనపై జోగి రమేష్ చేసిన అన్ పార్లమెంటరీ పదాలు శాసనమండలి రికార్డుల్లో ఉన్నాయని అన్నారు. రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి చంద్రబాబు గురించి అంబటి ఆంబోతు లాగా మాట్లాడడాన్ని రాష్ట్ర ప్రజలు అసహ్యించు కుంటున్నారని ధ్వజమెత్తారు. అంబటి రాంబాబుపై తక్షణమే కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని కోరారు. అంబటి వ్యాఖ్యల వ్యవహా రాన్ని పార్టీ సీరియస్‌గా తీసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని, ఇలాగే వదిలేస్తే ఆ పార్టీ నాయకులు మరింత రెచ్చిపోతారన్నారు. వైసీపీ నాయకులు అసభ్యంగా మాట్లాడుతుంటే ఆ పార్టీ నాయకుడు జగన్ నవ్వుతూ ఆనందపడుతుంటాడని మండిపడ్డారు.

# సీఎం చంద్రబాబుపై అసభ్యవ్యాఖ్యలు క్షమించరాని నేరం

- **బజారు భాష.. వైసీపీ దిగజారుడు తనానికి నిదర్శనం**
- **మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**

అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబుపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అసభ్యకర వ్యాఖ్యలు వైసీపీ దిగజారుడు రాజకీయానికి పరాకాష్ట అని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. వైసీపీ నీచమైన, దిగజారుడు రాజకీయ సంస్కృతికి ఈ వ్యాఖ్యలు నిదర్శనమని మంత్రి మండిపల్లి తీవ్రంగా ఖండించారు. ఎన్నికల్లో ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసి అధికారాన్ని దూరం చేసిన తర్వాత కూడా అంబటి రాంబాబు మానసిక స్థితి సరిగా లేకుండా మాట్లాడుతున్నారు.

అధికారం కోల్పోయిన అసహనంతో ఎక్కడపడితే అక్కడ గొడవలు పెట్టుకోవడం, నోటికి వచ్చినట్లు మాట్లాడటం వైసీపీ నేతలకు అలవాటుగా మారింది. గతంలో పోలీసులపై అంబోతులా దూకి, ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించిన చరిత్ర కలిగిన వ్యక్తి అంబటి రాంబాబు. అటువంటి వ్యక్తి నేడు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. వ్యక్తిగత దూషణలే రాజకీయమని భావించడం, బజారు భాషతో ప్రజాజీవితాన్ని కలుషితం చేయడం వైసీపీ రాజకీయ సంస్కృతికి నిదర్శనం. ప్రజలు తిప్పికొట్టినా బుద్ధి రాకపోవడం, ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకోలేకపోవడం వైసీపీ నాయకత్వ వైఫల్యం. సీఎం చంద్రబాబుపై విమర్శల పేరుతో వ్యక్తిగత దాడులు చేయడం అంబటి రాంబాబు దిగజారుడు స్థాయిని మరోసారి బయటపెట్టింది. ప్రజలు నమ్మిన నాయకత్వాన్ని అబద్ధాలు, దూషణలతో దెబ్బతీయాలని ప్రయత్నించడం వైసీపీ నేతలకు పరిపాటే. ప్రజాస్వామ్యంలో



బాధ్యతాయుతంగా మాటాడే నైజం వైసీపీ నేతలకు లేదని మరోసారి రుజువైంది. ఇటువంటి వ్యాఖ్యలను సహించేది లేదు. అంబటి రాంబాబు తక్షణం క్షమాపణలు చెప్పాలని మంత్రి మండిపల్లి డిమాండ్ చేశారు.

# అంబటి వ్యాఖ్యలు అత్యంత హేయం



- **బేషరతుగా క్షమాపణ చెప్పాలి**
- **వైసీపీ ఆయనను సస్పెండ్ చేయాలి**
- **మంత్రి కందుల దుర్గేష్ హెచ్చరిక**

అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలపై పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్య మంత్రి చంద్రబాబు జోలికొస్తే తాట తీస్తాం. అంబటి రాంబాబు నీది మనిషి జన్మేనా? ఒక ఆంబోతులా ప్రవర్తిస్తూ రోడ్డు మీద పడి నీచమైన మాటలు మాట్లాడితే ప్రజలు తోలు తీయడం ఖాయం" అని హెచ్చరించారు.

రాజకీయాల్లో విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలి తప్ప వ్యక్తిగత దూషణలు చేయడం దిగజారుడుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. అంబటి ఒళ్లు కొవ్వెక్కి మాట్లాడుతు న్నారని, ఇప్పటివరకు సహనంతో భరించామని, ఇకపై నిజమైన సినిమా చూపిస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో వైసీపీ మళ్లీ బూతుల సంస్కృతిని తెరపైకి తెస్తూ రాజకీయాన్ని కలుషితం చేస్తోంది. గొడవలు, హత్యలకు ఉసిగొల్పేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. అంబటి రాంబాబు తన వ్యాఖ్యలను వెనక్కి తీసు కుని తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలి. ప్రజాస్వామ్య విలు వలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అంబటిని రాజకీయాల నుంచి బహిష్కరించాలి.. వైసీపీ ఆయనను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అంబటి తన నోరు అదుపులో పెట్టుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. గతంలో అసెంబ్లీ సాక్షిగా చంద్రబా బు కుటుంబాన్ని అవమానించిన చరిత్ర అంబటిది. మీరు చేసిన పాపాలను ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక ఇలాంటి నీచ వ్యాఖ్యలు చేయడం అత్యంత హేయమని మండిపడ్డారు.

# అంబటిని వదిలేదు లేదు


- **పశువుకన్నా హీనం**
- **ఇకనుంచి అసలు సినిమా చూపిస్తాం**
- **శాప్ చైర్మన్ రవినాయుడు హెచ్చరిక**
- **తిరుపతిలో దిష్టిబొమ్మ దగ్ధం**

తిరుపతి(చైతన్యరథం): సీఎం చంద్రబాబుపై అసభ్య వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత అంబటి రాంబాబుపై శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు తీవ్రస్థాయిలో మండి పడ్డారు. రవి నాయుడు ఆధ్వర్యంలో తిరుపతి ఎన్టీఆర్ సర్కిల్లో అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ అంబటి రాంబాబు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరిం చారు. అంబటి కన్నా పశువులు నయమన్నారు. సీఎం చంద్రబాబుని దూషిస్తే సహించే ప్రసక్తే లేదు. గతంలో నోరు పారేసుకునే 11సీట్లకు పరిమితమయ్యారు. ఓడి పోయినా సిగ్గు రావడం లేదు. పశువు కంటే నీచంగా ప్రవర్తిస్తున్న అంబటి. ఒళ్ళు కొవ్వెక్కి ప్రవర్తిస్తున్నాడు. అంబటిని ఇప్పటివరకు సహనంతో భరించాం. ఇక నుంచి అంబటి రాంబాబుకు నిజమైన సినిమా చూపి స్తాం. మారియాక్షన్ ఎలాఉంటుందో చూస్తావ్ అంబటి. అంబటికి భయమంటే ఏంటోచూపిస్తాం. రాంబాబును వదిలిపెట్టే ప్రసక్తే లేదని రవినాయుడు, జేబీ శ్రీనివాస్, తదితరులు స్పష్టం చేశారు.



# సిగ్గు, లజ్జ పూర్తిగా వదిలేసి..!

- సీఎం చంద్రబాబుపై వైసీపీ నేత అంబటి బూతులు
- రాష్ట్రంలో అశాంతి, అలజడికి జగన్ ముఠా కుట్రలు
- తిరుమల కల్తీనెయ్యి స్కాం నుంచి ప్రజల దృష్టి మళ్లించే పన్నాగం
- అందులో భాగంగానే నడిరోడ్డుపై అంబటి బూతు పురాణం
- జగన్ ప్రోద్బలంతో రెచ్చిపోతున్న ఫ్యాన్ పార్టీ సైకోలు



అమరావతి (చైతన్యరథం): వైసీపీ నేతలు సిగ్గు, లజ్జ పూర్తిగా వదిలేశారు. తిరుమల కల్తీనెయ్యి వ్యవ హారంలో పీకల్లోతు కూరుకుపోవటంతో రాష్ట్రంలో అశాంతి, అలజడి రేపేందుకు కుట్రపన్నారు. జగన్ నేతృత్వంలో రాష్ట్ర రాజకీయాల్లో అలజడికి బూతుల కుట్రను వైసీపీ అమలుచేస్తోంది. ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు, ఆయన కుమారుడు లోకేష్, మరణించి చిన వారి తల్లిదండ్రులపై కూడా మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ వంటి నేతలు చేస్తున్న అసభ్యకర వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా పెను దుమారాన్ని రేపుతున్నాయి. రాజ కీయంగా విమర్శలు చేయాల్సింది పోయి, ఏమాత్రం సంబంధం లేని కుటుంబ సభ్యులను దూషించడంపై పౌర సమాజం సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

తిరుమల లడ్డూ ప్రసాదం లో కల్తీ నెయ్యి వ్యవహారం వైసీపీని పూర్తిగా ఇరుకున పెట్టింది. ఈ అంశంపై ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతి రేకతను పక్కదారి పట్టించేందుకే అంబటి రాంబాబు వంటి నేతలు ఇలాంటి బూతుల అస్త్రాన్ని బయ టకు తీసినట్లు స్పష్టమవుతోంది. ఈ వివాదం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే వైసీపీ వ్యూహాత్మకంగా సీఎం చంద్ర బాబు కుటుంబాన్ని టార్గెట్ చేస్తోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చంద్రబాబు కుటుంబంపై వ్యక్తిగత దూషణలు చేస్తే, ఆగ్రహించిన టీడీపీ శ్రేణులు ప్రతిదాడికి దిగుతాయని, తద్వారా రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యను సృష్టించి అసలు చర్చను పక్కదారి పట్టించవచ్చని వైసీపీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

గతంలో అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇదే తరహా బూతుల సంస్కృతి తో రాజకీయాలను భ్రష్టు పట్టించిన వీరు, అధికారం కోల్పోయిన తర్వాత కూడా అదే పంథాను కొనసాగించడం గమనార్హం. సభ్యతకు, హుందాతనానికి నిలయమైన అసెంబ్లీలో సైతం వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు.. చంద్రబాబు భార్య గురించి అనుచిత వ్యాఖ్యలు చేసి, ఆయన్ను కంటతడి పెట్టించిన సందర్భాన్ని ఏపీ ప్రజలు ఇంకా మర్చిపోలేదు. ఇప్పుడు జోగి రమేష్ వంటి నేతలు జైలు నుంచి వచ్చిన తర్వాత కూడా ఏ మాత్రం పశ్చాత్తాపం లేకుండా మరింత రెచ్చిపోవడం యాదృ చ్ఛికం కాదు. కచ్చితంగా కుట్రే. తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఎదుటివారి కుటుంబ గౌరవం తో ఆడుకోవడం వైసీపీ నీచ రాజకీయాలకు నిదర్శ నం. బూతులు మాట్లాడిన వైసీపీ నేతల్ని ప్రజలు పాతాళంలోకి తొక్కి పైన మట్టిపోశారు. అయినా వారు మాత్రం తమ బూతుల్ని వదిలి పెట్టడం లేదు.

తాజాగా ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబుపై అత్యంత ఘోరమైన బూతులతో అంబటి రాంబాబు విరుచుకుపడ్డారు. గుంటూరు నగరంలో లడ్డూ కల్తీ వ్యవహారంపై టీడీపీ నేతలు ఓ ఫ్లెక్సీ పెట్టారు. ఆ ఫ్లెక్సీ నిజాలను ప్రజలకు వివరించేలా ఉండటంతో దానిని తొలగించేందుకు శనివారం అంబటి రాంబాబు హడావుడి చేశారు. అయితే టీడీపీ కార్యకర్తలు అక్కడ పెద్ద ఎత్తున గుమికూడి ఉండటంతో పోలీసులు ఆయనను అక్కడ్నుంచి పంపేశారు. ఇలా పంపుతున్న సమయంలో ఉద్దేశపూర్వకంగా కారులో నుంచి తల బయటపెట్టి ఓ టీవీ చానల్ ప్రతినిధిని పిలిపించుకుని సీఎం చంద్రబాబు, ఆయన కుటుంబం మొత్తంపై అంబటి బండబూతులకు దిగారు. రమ్మను చంద్రబాబును చూసుకుందాం...అంటూ రాయడానికి వీలు లేని భాషతో బూతులతో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి అన్న గౌరవం లేకుండా...వాడు వీడు అంటూ బూతుపురాణం చదివారు. ఆయన బూతులు విని అక్కడున్న పోలీసులు కూడా అవాక్కయ్యారు.

సీఎం చంద్రబాబుపై అంబటి చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నిరసనలకు దారితీశాయి.ప్రజలు కూడా తిరగబడి తరిమికొట్టే పరిస్థితి కనిపిస్తోంది. కేవలం రాజకీయాలకోసం చనిపోయిన వారిని కూడా వదలకుండా దూషిస్తున్న నేతలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్న డిమాండ్‌వినిపిస్తోంది.ఇలాంటి వారికి తగిన ట్రీట్‌మెంట్ ఇవ్వకపోతే, భవిష్యత్తులో ఈ బూతుల సంస్కృతి మరింత పెరిగి, ఏపీ రాజకీయాల్లో హుందాతనం పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.

గతంలో జగన్ మోహన్ రెడ్డి భార్య భారతి రెడ్డిపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేశారన్న కారణంతో ఒక టీడీపీ కార్యకర్తను అప్పట్లో చంద్రబాబు ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లో పెట్టింది. సామాన్యుడికి ఒక చట్టం, మాజీ మంత్రికి మరో చట్టం ఉందని.. అంబటి రాంబాబుపైనా చర్యలు తీసుకోవాల్సిందేనని సామాన్య జనం సైతం డిమాండ్ చేస్తున్నారు. పదవిలో ఉన్నా లేకపోయినా, ఒక బాధ్యతాయుతమైన రాజకీయ నాయకుడు.. సాక్షాత్తూ ముఖ్యమంత్రి కుటుంబంపై, మరణించిన వారి తల్లిదండ్రులపై ఇలాంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం చట్టరీత్యా నేరమే కాకుండా, సమాజంలో అలజడి సృష్టించే కుట్రగానే భావించాల్సి ఉంటుంది. టీడీపీ శ్రేణులను రెచ్చగొట్టి, వారు దాడులకు దిగితే, రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యను సృష్టించి కల్తీ నెయ్యిపై చర్చను నీరుగార్చవచ్చన్నది వైసీపీ ప్లాన్. రాజకీయాలను బూతులమయం చేస్తున్న నేతలకు చట్టపరంగా శిక్షించకపోతే భవిష్యత్తులో ఈ ధోరణి మరింత పెరిగిపోయే ప్రమాదం ఉంది. ఏపీ రాజకీయాల్లో ఒకప్పటి హుందాతనాన్ని కాపాడాలంటే, ఇలాంటి నేరపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది.

## ప్రజల సంతృప్తే ప్రభుత్వానికి గీటురాయి



- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలులో పెన్షన్ల పంపిణీ

నిడదవోలు(చైతన్యరథం): ప్రజల సంతృప్తేకూటమి ప్రభుత్వానికి గీటురాయి అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం నిడదవోలు పట్టణంలోని 10వ వార్డు రజకుల వీధిలో 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మంత్రి దుర్గేష్ స్వయంగా ప్రతి ఇంటికీ వెళ్లి పెన్షన్లను అందజే శారు. పంపిణీ సమయంలో ఎదురైన కొన్ని స్థానిక సమస్యలను అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. కొందరికి వ్యక్తిగతంగా ఆర్థిక సాయం అందించి తన ఉదారత చాటుకు న్నారు. రజకుల ఇళ్ల వద్దకు వెళ్లి బట్టలు ఇస్త్రీ చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల చొరవతో పెన్షన్లు పెంచి ఒకరోజు ముందుగానే ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు. ప్రజల సంతృప్తే కూటమి ప్రభుత్వా నికి గీటురాయి అని పేర్కొన్నారు. నిడదవోలు పట్టణంలో ప్రతి నెలా 4,181 మందికి పెన్షన్ల కింద రూ.1,86,34,500 పంపిణీ చేస్తున్నామన్నారు. ఫిబ్రవరి 2026లో కొత్తగా 6 పెన్షన్లు జతకావ డంతో మొత్తం వ్యయం రూ.1,86,55,000కు చేరుకుందన్నారు. ప్రస్తుతం పర్యటించిన వార్డులో 101 పెన్షన్ల పంపిణీ చేసి రూ.4.88 లక్షలు లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు.

## అంబటిపై కేసు నమోదు చేయండి

- మంగళగిరి రూరల్ పోలీసులకు టీడీపీ నేతలు తోపూరి గంగాధర్, పాతర్ల రమేష్ ఫిర్యాదు
- క్షమాపణ చెబితే సరిపోదు, చట్టప్రకారం శిక్షించాల్సిందే



మంగళగిరి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అసభ్యమైన, అసహ్యమైన వ్యాఖ్యలు చేసిన వైసీపీ నాయకుడు అంబటి రాంబాబుపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని టీడీపీ కేంద్ర కార్యాలయ సమాచార హక్కు విభాగం అధిపతి తోపూరి గంగాధర్, పార్టీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ డిమాండ్ చేశారు. లక్షలాది టీడీపీ సభ్యులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి, రాష్ట్రంలో అల్లర్లు సృష్టించే కుట్రలో భాగంగానే సీఎం చంద్రబాబుపై అంబటి బూతు పురాణం అందుకున్నారన్నారు. ఈ మేరకు మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ చిరుమామిళ్ళ వెంకటేశ్వర్లుకు శనివారం వారు ఫిర్యాదు చేశారు.

అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలకు అంబటి క్షమాపణలు చెప్పాలని చాలా మంది నేతలు డిమాండ్ చేస్తున్నారని, అయితే తాము మాత్రం అరెస్ట్ చేసి చట్టప్రకారం శిక్షించాలని కోరుతున్నామన్నారు. స్వర్ణోత్సవ రాజనీతిజ్ఞుడు, 15 ఏళ్ళు ముఖ్యమంత్రి, 15 ఏళ్ళు ప్రతిపక్ష నాయకుడుగా చేసి, జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతి గడించిన చంద్రబాబును నోటికొచ్చినట్టు తిట్టి, క్షమాపణలు చెప్పిన ప్రతి పిచ్చి కుక్కనూ వదిలి పెట్టాలా అని ప్రశ్నించారు. అంబటిని వదిలే ప్రసక్తే లేదని, చట్ట ప్రకారం శిక్ష పడేలా చూస్తామన్నారు. అంబటిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, 15 రోజుల్లో కోర్టులో చార్జీషీట్ దాఖలు చేయాలని పోలీసులను తోపూరి గంగాధర్, పాతర్ల రమేష్ డిమాండ్ చేశారు.

## నర్సీపట్నంలో అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దహనం



నర్సీపట్నం (చైతన్యరథం): మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా నర్సీపట్నంలో టీడీపీ శ్రేణులు భగ్గుమన్నాయి. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆదేశాల మేరకు, కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు ఆధ్వర్యంలో 24వ వార్డు తుని వెళ్లే ప్రధాన రహదారిపై భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు దిష్టిబొమ్మకు చెప్పుల దండ వేసి, వార్డులో తిప్పుతూ వినూత్న రీతిలో నిరసన తెలిపి, అనంతరం దహనం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మధు మాట్లాడుతూ, 45 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబునాయుడు వంటి నాయకుడిపై అంబటిరాంబాబు అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. వైసీపీ నాయకులు తమ నోటిని అదుపులో పెట్టుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గత ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితమైన వైసీపీ, భవిష్యత్తులో డిపాజిట్లు కూడా దక్కించుకోలేదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో వార్డ్ యూత్, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## విశాఖతూర్పులో అంబటి దిష్టి బొమ్మ దగ్ధం, కేసు నమోదు



విశాఖపట్నం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు దిష్టిబొమ్మను తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు దగ్ధం చేశారు. అనంతరం స్థానిక పోలీసులకు అంబటిపై చర్యలు తీసుకోవాలని కేసు నమోదు చేయించారు. వైసీపీ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని, సభ్యసమాజంలో బాధ్యతగా ఉన్న వ్యక్తి దిగజారి మాట్లాడటం దారుణమన్నారు. తిరుమల లడ్డూ విషయాన్ని డైవర్ట్ చేయడానికే వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని అందులో భాగంగానే నేడు అంబటి రాంబాబు చేత బూతులు మాట్లాడించారని అన్నారు. జగన్ ప్రోద్బలంతోనే అంబటి బరితెగించి మాట్లాడుతున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై చేసిన వ్యాఖ్యలపై వైసీపీ నాయకులు వెంటనే క్షమాపణ చెప్పాలని లేదంటే చట్టం తనపని తాను చేసుకుంటుందన్నారు. సమాజంలో అంబటికి స్థానం లేదని ఆయనను వెంటనే ఈ రాష్ట్రం నుంచి బహిష్కరించాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాతపట్నం అభివృద్ధే లక్ష్యం : నియోజకవర్గ స్థాయి సమీక్షలో ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం (చైతన్యరథం): నియోజకవర్గం కేంద్రంలో గల కె.ఎస్.ఎం ప్లాజాలో స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి శాఖల వారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ స్వప్నికల్ దినకర్ పుండ్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న మరియు ప్రతిపాదిత వివిధ అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం అంశాలపై శాఖల వారీగా విస్తృతంగా చర్చించారు. అలాగే ఎకనామిక్ విజన్ ప్లాన్ 2047 – పాతపట్నం ఆంధ్రప్రదేశ్ కాన్స్టిట్యూయెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్) లో భాగంగా నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ప్రస్తుతం పూర్తయిన, జరుగుతున్న పలు అభివృద్ధి పనులను క్షుణ్ణంగా సమీక్షించారు. అన్ని పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# పేదల సంక్షేమానికి సంకేతం పింఛన్లు పంపిణీ కార్యక్రమం

●కోటబొమ్మాళి మండలంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి కె.అచ్చెన్నాయుడు

●పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

●నియోజకవర్గంలో రూ.700 కోట్లతో మౌలిక సదుపాయాల అభివృద్ధి



కోటబొమ్మాళి (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలంలో గౌరవ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. లఖందిడ్డి గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ, "ప్రతి నెలా ఒకటో తేదీ పేద ప్రజలకు పండుగలా మారింది" అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో పెరిగిన పెన్షన్లను లబ్ధిదారులకు అందిస్తూ, ప్రభుత్వం మాట ఇచ్చినట్లుగానే సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులు పెరిగిన పెన్షన్లతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తూ రూ.50 వేల కోట్లకు పైగా వ్యయం చేస్తున్నామని వివరించారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.700 కోట్లతో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపట్టామని, రైతులకు సాగునీరు అందించేందుకు వంశధార రిజర్వాయర్ పనులకు రూ.16.50 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. రైతులకు రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని, సూపర్-6 హామీలన్నింటినీ 20 నెలల వ్యవధిలోనే నెరవేర్చామని పేర్కొన్నారు. అర్హులైన వారికి నూతన పెన్షన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ సహకారం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని అన్నారు. వచ్చే నెలలో అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేస్తామని వెల్లడించారు. తొలుత పలు అంతర్గత రహదారులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించగా, లఖందిడ్డి గ్రామంలో రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని ప్రారంభించారు.

**ప్రతి ఇంటికీ తాగునీరు**

నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ తాగునీరు అందించేందుకు ప్రభుత్వం రూ.600 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. వాటర్ ట్యాంకులు నిర్మించి, కుళాయిల ద్వారా నీటి సరఫరా చేస్తామని చెప్పారు. 2014–-19 మధ్యకాలంలో తాను చేపట్టిన అభివృద్ధి పనులు తప్ప గత ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగలేదని అన్నారు. గ్రామీణ రహదారుల అభివృద్ధి లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు.

**అన్నా క్యాంటీన్‌ను సందర్శించిన మంత్రి**

కోటబొమ్మాళిలోని అన్నా క్యాంటీన్‌ను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సందర్శించారు. క్యాంటీన్‌లో అందుతున్న భోజన నాణ్యత, నిర్వహణ తీరును పరిశీలించారు. భోజనం చేస్తున్న ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. పేదలు, నిరుపేదలకు అన్నా క్యాంటీన్ ఎంతో ఉపయోగకరమని మంత్రి పేర్కొన్నారు.

## అంబటిని రాష్ట్రం నుంచి బహిష్కరించాలి : నెట్టెం రఘురాం



వైసీపీ నేత అంబటి రాంబాబు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి మీద చేసిన అసభ్య, అవమానకర వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం తీవ్రంగా ఖండించారు. బాధ్యతాయుత ప్రజాప్రతినిధిగా వ్యవహరించాల్సిన వ్యక్తి స్థాయి లేని వ్యక్తిగత దూషణలకు దిగడం, వైకాపా రాజకీయ సంస్కృతి ఎంత దిగజారిపోయిందో బహిరంగంగా చూపుతోందన్నారు. ప్రజాస్వామ్యంలో విధానాలపై విమర్శలు, రాజకీయ విభేదాలు సహజమని, కానీ వ్యక్తిగత అవమానాలు, నీచ పదజాలం, వ్యక్తిత్వ దూషణలు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించలేమని రఘురాం స్పష్టం చేశారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి పట్ల ఈ రకమైన వ్యాఖ్యలు చేయడం కేవలం వ్యక్తిగత దూషణ మాత్రమే కాదు, ప్రజాస్వామ్య వ్యవస్థపైనే అవమానం అని అన్నారు. అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలకు ఆయన ఒక్కరే కాదు, ఆ రాజకీయ వాతావరణాన్ని ప్రోత్సహిస్తున్న వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి కూడా బాధ్యత వహించాలని రఘురాం డిమాండ్ చేశారు. పార్టీ నాయకులు ఎంత నీచంగా మాట్లాడినా వారిని అడ్డుకోకుండా మౌనం పాటించడం జగన్ నాయకత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఇలాంటి బూతులు మాట్లాడే అంబటిని వెంటనే రాష్ట్రం నుంచి బహిష్కరించాలన్నారు.

## మాజీ మంత్రి అంబటి రాంబాబుపై పోలీసులకు ఫిర్యాదు చేసిన తోపూరి గంగాధర్, పాతర్ల రమేష్



అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై చేసిన అసభ్యమైన అసహ్యమైన వ్యాఖ్యలను తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయ సమాచార హక్కు విభాగం అధిపతి తోపూరి గంగాధర్, పార్టీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్‌, లక్షలాది తెలుగుదేశంపార్టీ సభ్యులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి, రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు నారా చంద్రబాబునాయుడుపై బూతులు మాట్లాడిన మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇచ్చిన వ్యాఖ్యలపై శనివారం మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్- ఇన్స్పెక్టర్ చిరుమామిళ్ల వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశారు. వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని అంబటిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కోరారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు కేశినేని ఫౌండేషన్ అండ

హైదరాబాద్ (చైతన్యరథం): మహిళల ఆర్థిక స్వతంత్రతే కుటుంబం, సమాజం ,రాష్ట్ర అభివృద్ధికి పునాది. ఎస్.హెచ్.జి మహిళలు స్వయం సమృద్ధి వైపు ధైర్యంగా అడుగులు వేయాలి. ఎంపీ కేశినేని శివనాథ్, కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్.ఐ.ఆర్.డి సహకారంతో అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణను వినియోగించుకుని జీవనోపాధిని మెరుగుపరుచుకోవాలని కేశినేని ఫౌండేషన్ చైర్మన్, ఎంపీ కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకి లక్ష్మీ ఆకాంక్షించారు. హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి ప్రధాన కార్యాలయంలో జనవరి 28వ తేదీ నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు ఐదు రోజుల పాటు సాగుతున్న జ్యూట్ అండ్ కాటన్ బ్యాగ్స్ హెర్బల్ ప్రొడక్ట్స్ నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమంలో శిక్షణ తీసుకుంటున్న ఎన్టీఆర్ జిల్లా ఎస్.హెచ్.జి కి చెందిన 50 మంది మహిళలను కేశినేని జానకి లక్ష్మీ శనివారం కలిశారు. ఈ మేరకు ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయం శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి లో గత మూడు రోజులుగా ఎస్.హెచ్.జి మహిళలు పొందుతున్న శిక్షణ వివరాలను జానకి లక్ష్మీ వారిని అడిగి తెలుసుకున్నారు.

# పేద బిడ్డలకు చదువుని ఆస్తిగా ఇస్తా : మంత్రి నారాయణ



నెల్లూరు (చైతన్యరథం): నగరం రంగనాయకులపేటలోని వీఎంఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు రాష్ట్ర మంత్రి నారాయణ శ్రీకారం చుట్టారు. శనివారం పాఠశాల ఆవరణలో అదనపు భవనాల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేయగా, ఉపాధ్యాయులు, టీడీపీ నేతలు మరియు విద్యార్థులు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "చదువే అత్యున్నత సంపద అని, తాను పేదరికాన్ని జయించి ఈ స్థాయికి రావడానికి చదువే మూలమని" తెలిపారు .నిరుపేద బిడ్డలకు చదువును ఆస్తిగా అందించడమే తన జీవిత లక్ష్యమని ప్రకటించారు. యువనేత నారా లోకేష్ సంకల్పం మేరకు నెల్లూరులోని 15 ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిని మించేలా 'ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్'తో అభివృద్ధి చేస్తున్నామన్నారు .ఇప్పటికే వీఆర్సీ స్కూల్‌ను 15 కోట్లతో అద్భుతంగా తీర్చిదిద్దామని, వక్ఫ్ స్థలంలో మరో 20 కోట్లతో అత్యాధునిక పాఠశాలను నిర్మిస్తున్నామని వివరించారు. భవనాల నిర్మాణానికి చేయూతనందించిన ప్రియా ఇంజినీరింగ్ అధినేత శ్రీనివాసులురెడ్డిని, పూర్వ విద్యార్థులు రంగా, శివకుమార్లను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. తమ పాఠశాల రూపురేఖలు మారుస్తున్న మంత్రికి విద్యార్థులు "థాంక్యూ నారాయణ సార్" అంటూ కృతజ్ఞతలు తెలపడంతో ఆ ప్రాంతమంతా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేతరెడ్డి, 50వ డివిజన్ ప్రెసిడెంట్ సిద్దయ్య, ప్రధాన కార్యదర్శి మోహన్, నరసింహ, మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి, స్థానిక టిడిపి ముఖ్య నాయకులు నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కావలిని మోడల్ పట్టణంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం

కావలి (చైతన్యరథం): ప్రజలకు తాగునీరు, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ, శానిటేషన్ వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ కావలిని మోడల్ పట్టణంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన కావలి పట్టణం 16వ వార్డు ఇందిరమ్మ కాలనీలో అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతి నెల ఒకటవ తేదీన అందించే పెన్షన్ల కార్యక్రమాన్ని ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే అమలు చేసి, అర్హులైన అవ్వ-తాతలు సహా ప్రతి లబ్ధిదారునికి పెన్షన్లు అందించామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు పేదలకు ముందస్తు సాయం అందించడం జరిగిందన్నారు. ఒకటో తేదీ అంటే పేద పండుగగా మారిందని, పేదలను కంటికి రెప్పలా కాపాడే ప్రభుత్వం తెలుగుదేశం-బీజేపీ-జనసేన సంకీర్ణ ప్రభుత్వమేనని అన్నారు. బడుగు-బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. 2008లో పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ కాలనీలో స్థిరనివాసం కల్పించినప్పటికీ, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మౌలిక సదుపాయాల లోటు ఏర్పడిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీకి పోయేకాలం వచ్చింది : కృష్ణాజిల్లా అధ్యక్షుడు వీరంకి



తోట్లవల్లూరు (చైతన్యరథం): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పోయేకాలం వచ్చిందని ఆ పార్టీని ప్రజలు రాజకీయ పార్టీగా ఇకపై గుర్తించరని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ రాష్ట్ర వీరంకి గురుమూర్తి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై మాజీ మంత్రులు వైసీపీ వెదవలు అంబటి రాంబాబు, జోగి రమేష్ వ్యాఖ్యలను గురుమూర్తి తీవ్రంగా ఖండించారు. వాళ్ళిద్దరూ ఒళ్ళు బలిసి కొట్టుకుంటున్నారన్నారు. మదమెక్కిన ఆంబోతుల్లా వ్యవహరిస్తున్నారని వారి పొగరు తగ్గిస్తామని వారి ముక్కుకు కళ్ళెం వేస్తామని హెచ్చరించారు. వైసీపీ అధినేత జగన్‌రెడ్డికి ఎలాంటి ఫ్యాక్షన్ రాజకీయాల ఇష్టమో ప్రజలందరికీ తెలుసున్నారు. సొంత బాబాయిని గొడ్డలితో నరికి చంపి ,తలని చెల్లిని ఇంటి పట్టుకు రాకుండా చేసిన జగన్‌రెడ్డికి ఇలాంటి చచ్చు నాయకులంతా సపోర్టు చేస్తున్నారన్నారు. ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పినా ఈ వైసీపీ గాడిదలకు బుద్ధి రాలేదన్నారు. వీరి మాటలకు టీడీపీ శ్రేణుల రక్తం సలసలా కాగుతుందన్నారు. చంద్రబాబునాయుడు విషయంలో మరొక్కసారి నోరు జారితే నాలుకలు తెగ్గోస్తామన్నారు. మీ చర్మం వలిసి చెప్పులు కుట్టించుకుంటామని గురుమూర్తి తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

# మొక్కలను నాటడం కాదు పరిరక్షించాలి : ఎమ్మెల్యే గోరంట్ల

- విడతల వారీగా అర్హులని ఎంపిక చేస్తూ నూతన పెన్షన్లను అందిస్తున్నాం
- తొర్రేడు గ్రామంలో యువగళం టీం ఆధ్వర్యంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే గోరంట్ల, రూడా చైర్మన్ బొడ్డు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): మొక్కలను నాటడం కాదు వాటిని పరిరక్షించాలని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. శనివారం తొర్రేడు గ్రామంలో యువగళం టీం ఆధ్వర్యంలో గ్రామమంతట మొక్కలు నాటే కార్యక్రమానికి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రూడా చైర్మన్, జిల్లా టీడీపీ అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి హాజరయ్యారు. అలానే గ్రామంలో నూతనంగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అర్హులకు అందించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... గ్రామమంతట మొక్కలు నాటుతూ మంచి ఆహ్లాదకరమైన వాతావరణానికి నాంది పలికిన యువగళం టీం వారికి అభినందనలు తెలిపారు. మొక్కలు నాటడం వలన గ్రామమంతట పచ్చని వాతావరణంతో పాటు ఆరోగ్యకరమైన ఆక్సిజన్ ప్రజలకు అందుతుందని అన్నారు. ఈరోజు నియోజకవర్గంలో నూతనంగా మంజూరైన 44 మంది అర్హులకు పెన్షన్లు అందిస్తున్నామని, రాష్ట్రమంతటా సమగ్ర సర్వే చేస్తూ విడతల వారీగా అర్హులను ఎంపిక చేసి పింఛన్లు అందిస్తున్నామని అన్నారు. రేపు ఒకటవ తేదీ సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం, కూటమి ప్రభుత్వమని, భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి 24 రకాల పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పందురి అప్పారావు, తెలుగు యువత నాయకులు కురుకుర్ కిషోర్, గంగిన హనుమంతరావు, సున్న కృష్ణ, దండమూడి బాపినీడు, ప్రమీల, కొత్తపల్లి సత్యనారాయణ, గద్దె సత్యనారాయణ, దాసరి రామచంద్రం, సుంకవెల్లి చిన్నారి, చిట్టూరి శ్రీధర్, దాసరి గురు ప్రసాద్, నాగవర్ధిని, వెంకటరత్నం, బాబు రాయుడు, యువగళం టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేదోక్త మంత్రోచ్చారణల మధ్య ముచ్చు మిల్లి శివాలయ సంప్రోక్షణ

- భక్తి పరవశంతో పాల్గొన్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం (చైతన్యరథం): రామచంద్రపురం మండలంలోని ముచ్చుమిల్లి గ్రామంలో ఉన్న శ్రీ శివాలయంలో నిర్వహించిన ఆలయ సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమం వేదోక్త మంత్రోచ్చారణలు, శైవ ఆగమ శాస్త్ర పద్ధతుల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి శివుని ఆశీస్సులు పొందారు. వేద పండితుల మంత్రోచ్చారణలతో ఆలయం ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది. కలశాభిషేకం, మహా మంగళహారతి కార్యక్రమాల్లో మంత్రి భక్తి పరవశంతో పాల్గొని, శివ నామస్మరణతో పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ వేద సంస్కృతి మన భారతీయ ఆత్మకు ప్రాణం. దేవాలయాలు కేవలం ఆరాధనా కేంద్రాలు మాత్రమే కాదు... అవి సమాజానికి ధర్మం, శాంతి, ఐక్యతను అందించే కేంద్రాలు" అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల అభివృద్ధి ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ముచ్చు మిల్లి శివాలయం సంప్రోక్షణ గ్రామ ప్రజలందరిలో భక్తి భావాన్ని, శుభ సంకల్పాలను పెంపొందించిందని మంత్రి తెలిపారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# పేదల సేవలో కూటమి ప్రభుత్వం : ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): తమ కూటమి ప్రభుత్వం నిత్యం పేదల సేవలోనే తరిస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 10వ డివిజన్‌లో రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి అర్హులకు ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగు నింపడమే నిజమైన సంక్షేమం అని అన్నారు. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం సెలవు రోజు కావడంతో ఒక రోజు ముందుగానే అర్హులకు పెన్షన్లు అందించడం జరుగుతోందన్నారు. తమ కూటమి ప్రభుత్వం పేదలకు, అసహాయులకు నిజాయితీగా సేవ చేస్తోందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పెన్షన్ పెంచి అందించడమే కాకుండా పంపిణీ వేగవంతం చేయడం జరిగిందన్నారు. నగరంలో ప్రతి అర్హుడికీ పెన్షన్ చేరేలా తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనునిత్యం వినూత్నంగా ఆలోచనలు చేస్తూ ఆర్థిక అసమానతలు లేని సమాజం కోసం కృషి చేస్తున్నారన్నారు. దివ్యాంగులకు చేయూతనిచ్చేందుకు వారి పెన్షన్‌ను రూ. 6000 వేలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలో కొత్తగా పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని, గత వైకాపా పాలనలో ఒక్క కొత్త పెన్షన్ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెకోన గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



వేమూరు (చైతన్యరథం): వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పేదల సేవలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పేదలు, వృద్ధులు, వికలాంగులు మరియు సమాజంలోని అన్ని బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. అర్హులైన ఒక్క లబ్ధిదారుడు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాల నుండి వంచితుడు కాకూడదన్న లక్ష్యంతో ప్రభుత్వం పూర్తి బాధ్యతతో, కట్టుదిట్టంగా పనిచేస్తోందని తెలిపారు. సంక్షేమ పథకాలను ప్రజల గడప దాటి నేరుగా లబ్ధిదారుల చేతికి అందించే విధానమే ఈ ప్రభుత్వ బలమని అన్నారు. పేదల జీవితాల్లో భరోసా కల్పించడమే లక్ష్యంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమాన్ని మరింత పటిష్ఠంగా అమలు చేస్తున్నామని, ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తమ పార్టీ, తమ ప్రభుత్వం తోడుగా ఉంటుందని స్పష్టం చేశారు.

## బూతుల రాజకీయాలకు పరాకాష్ట... అంబటి మాటలు సభ్యసమాజానికి అవమానం

**◆ సుమోటోగా కేసు నమోదు చేసి, సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని శిక్ష పడేలా చేయాలి : దేవినేని ఉమా ఫైర్**




విజయవాడ (చైతన్యరథం): ఎన్‌డీడీబీ (నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు) నివేదికలో జంతు అవశేషాలు ఉన్నాయని స్పష్టంగా తేలినా, చేసిన తప్పులకు సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి అసత్యాలు ప్రచారం చేస్తారా? అని టిడిపి నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు మండిపడ్డారు. శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మాజీ మంత్రి అంబటి రాంబాబు బరితెగించి మాట్లాడిన భాషను వింటే పశువులు కూడా సిగ్గుపడతాయని తీవ్రంగా విమర్శించారు. హద్దూ అదుపూ లేకుండా దుర్మార్గమైన మాటలతో, బూతుల పురాణంలా నాయకులను కించపరుస్తూ మాట్లాడటం క్షమించరాని నేరమని స్పష్టం చేశారు. రాజకీయాలు ఎంతగా దిగజారిపోయాయో చెప్పడానికి అంబటి వ్యాఖ్యలే నిదర్శనమని దేవినేని ఉమా వ్యాఖ్యానించారు. గతంలో వైసీపీ నేతలు అసెంబ్లీలో మహిళలపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసి ప్రజల ఆగ్రహానికి గురై 11 సీట్లకే పరిమితమయ్యారని గుర్తు చేశారు. అలాంటి పార్టీ నేతలు ఈరోజు కూడా అదే రీతిలో రెచ్చగొట్టే భాషతో మాట్లాడుతుంటే, ప్రజాజీవితంలో ఉండడానికి వారికేం అర్హత ఉందని ప్రశ్నించారు. ఇటువంటి బూతుల పంచాంగం భవిష్యత్తులో ఎవరూ మాట్లాడకుండా తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని దేవినేని ఉమా అన్నారు. ఈ అంశంపై సుమోటోగా కేసు నమోదు చేసి, సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని శిక్ష పడేలా చేయాలని ఆయన కోరారు. సభ్యసమాజం ఇలాంటి దిగజారిన రాజకీయ భాషను సహించకూడదన్నారు.

## బూతుల రాంబాబుని అరెస్టు చేయాలి

**◆ డిమాండ్ చేసిన టీడీపీ మహిళా నేత యార్లగడ్డ సుచిత్ర**




విజయవాడ (చైతన్యరథం): మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై చేసిన అసభ్య పదజాలన్ని తాను ఖండిస్తున్నామని టీడీపీ అధికార ప్రతినిధి మహిళా నేత యార్లగడ్డ సుచిత్ర వ్యాఖ్యానించారు. ప్రజాక్షేత్రంలో ఉన్న వ్యక్తులు ఇటువంటి భాష మాట్లాడటం చూసి రాష్ట్ర ప్రజలు చిదరించుకుంటున్నారన్నారు. దేవదేవుడు, కలియుగ దైవం, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం తిరుమల తిరుపతి ప్రసాదం లడ్డూలో కల్తీ నెయ్యి కలిసిన ఘటనలో సిట్ ఇచ్చిన రిపోర్టును ప్రజల మదిలో నుండి పక్కదారి పట్టించడానికి జగన్ రెడ్డి, అంబటి లాంటి వైసీపీ నాయకులు ఆడుతున్న డ్రామాలు అన్నారు. సంజన, సుకన్య అంటూ వెంపర్లాడే నీచ రాజకీయ నాయకుడు అంబటి రాంబాబు లాంటి వాడు ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం అంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న నాయకుడు, 4 సార్లు ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబునాయుడుపై అంబటి రాంబాబు మాట్లాడిన మాటలు జుగుప్సాగరంగా ఉన్నాయన్నారు. ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యలపై పోరాడాలి తప్ప నోటికొచ్చిన బూతులు మాట్లాడితే రాష్ట్రంలో ఉన్న మహిళలు నిన్ను చీపురులతో కొట్టి, దేహశుద్ధి చేసే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు.

## విజయవాడ పశ్చిమలో ముమ్మరంగా పింఛన్ల పంపిణీ



విజయవాడ (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలో ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్ చేతుల మీదుగా ఒక రోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 42, 45 డివిజన్‌లలో పింఛన్‌లను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా డూండి రాకేష్ మాట్లాడుతూ... ఆదివారం శెలవు రోజు కారణంగా, పింఛన్‌ధారులు ఎవరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఎంపీ కేశినేని చిన్ని ఆదేశాలతో పింఛన్లు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ పలువురు 42, 45 డివిజన్ల క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, డివిజన్ ప్రెసిడెంట్లు, తెలుగుదేశం సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబును ఈ సమాజం నుంచి బహిష్కరించాలి



పొన్నూరు (చైతన్యరథం): వైసీపీ నాయకుడు అంబటి రాంబాబును ఈ సమాజం నుంచి బహిష్కరించాలని నియోజకవర్గ పెదకాకాని మండల టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. రాష్ట్ర సీఎం నారా చంద్రబాబుపై అసభ్య పదజాలాలతో దూషించడం అత్యంత బాధాకరమని, ఆయనపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు దిష్టి బొమ్మను దగ్ధం చేసిన అనంతరం పెదకాకాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుమల లడ్డూ విషయాన్ని పక్కదారి పట్టించేందుకే వైసీపీ నాయకులు నాటకాలు ఆడుతున్నారని, అంబటిని వెంటనే శిక్షించాలన్నారు.

## తెనాలిలో అంబటి రాంబాబు దిష్టి బొమ్మ దగ్ధం

తెనాలి (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత అంబటి రాంబాబు దిష్టి బొమ్మను తెనాలిలో తెలుగు తమ్ముళ్ళు దగ్ధం చేశారు. శనివారం వైసీపీ మాజీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి,టీడీపీ అధినేత చంద్రబాబుపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సభ్య సమాజం తల దించుకునేలా ఉందని టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్ మండిపడ్డారు. ఈ సందర్భంగా మార్కెట్ వద్ద నాలుగు కూడలి సెంటర్‌లో అంబటి రాంబాబు దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. అంబటి రాంబాబును వెంటనే అరెస్ట్ చేయాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్, జొన్నాదుల మహేష్, పసుపులేటి త్రిమూర్తి,వసంతం అశోక వర్ధన, నల్లిబోయిన నాగేశ్వర రావు, కౌన్సిలర్లు బోయపాటి అరుణ, దివి అనిత, అన్నం పిన్నా రావు, బ్రహ్మేశ్వర రావు,అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, మల్లవరపు విజయ్, పుట్టి అవినాష్, అత్తోట శరత్,ఫణిదపు దుర్గ, రవీంద్ర,కన్నయ్య, యోగేష్, చావలి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీకి భారీ షాక్... టీడీపీలో చేరిన 100 కుటుంబాలు



వినుకొండ (చైతన్యరథం): నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బొల్లాపల్లి మండలం, వెల్లటూరు గ్రామానికి చెందిన సుమారు 100 ముదిరాజ్ కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పార్టీలో చేరిన వారికి పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఆకర్షితులమై తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ఆయా కుటుంబాల సభ్యులు తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ముదిరాజ్ సామాజికవర్గ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా జీవీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ధనాశ నుంచే నకిలీమద్యం.. కల్తీనెయ్యి పుట్టాయి : ప్రత్తిపాటి

**◆దేశంలోనే గొప్ప ధనవంతుడిని కావాలన్న జగన్ అత్యాశే.. ప్రజల ప్రాణాల మీదకు వచ్చింది**

**◆అధికారంలో జగన్ అమ్మించిన కల్తీమద్యం బాధితుల రోదన.. వేదన ఇప్పటికీ చూస్తున్నాం**



చిలకలూరిపేట (చైతన్యరథం): పేదలకు అందించే సామాజిక పింఛన్ల అందజేతలో దేశంలో మరే రాష్ట్రప్రభుత్వమూ చేయని విధంగా కూటమి ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని, రాష్ట్ర ఆదాయంతో పనిలేకుండా చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం ఆయన పట్టణంలోని 8వవార్డు, శాంతినగర్, టిడ్కో గృహ సముదాయంతో (ఎన్టీఆర్ నగర్) పాటు.. చిలకలూరిపేట రూరల్ మండలం మురికిపూడి, నాదెండ్ల మండలం గణపవరం, యడ్లపాడు మండల కేంద్రాల్లో కూటమి నాయకులతో కలిసి సామాజిక పింఛన్లు అందచేశారు. నియోజకవర్గం మొత్తం 35,745 మందికి 15.49 కోట్ల రూపాయల పెన్షన్లు అందజేశారు. పట్టణంలో 10,890 మందికి 4.83కోట్లు, రూరల్ మండలం 8389మందికి 3.60కోట్లు, నాదెండ్ల మండలం 8660 మందికి 3.73కోట్లు, యడ్లపాడు మండలం 7806 మందికి 3.33కోట్లు అందజేసినట్టు ప్రత్తిపాటి తెలిపారు. టిడ్కో గృహ సముదాయం వద్ద పింఛన్లు అందచేసిన అనంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు.

**దేశంలోనే గొప్ప ధనవంతుడిని కావాలన్న జగన్ అత్యాశ నుంచే నకిలీమద్యం...కల్తీనెయ్యి పుట్టాయి**

ధనార్జనే ధ్యేయంగా, పరమ పవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేయించిన జగన్ తీరుపై యావత్ దేశమే సిగ్గుపడుతోందని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశంలో అందరికంటే గొప్ప ధనవంతుడిని కావాలనేది జగన్ కోరికని, దానిలో భాగంగానే నకిలీమద్యం.. కల్తీనెయ్యిని పుట్టించడం ద్వారా ఆయన క్షమించలేని దురాగతాలకు ఒడిగట్టాడన్నారు. జగన్ ఇప్పటికైనా తన విధ్వంసకర ఆలోచనలు మానుకోవాలని, ప్రజల్ని అవాస్తవాలతో నమ్మించే ప్రయత్నాలు మానుకోవాలని, చంద్రబాబు అభివృద్ధికి అడ్డుతగిలే ప్రయత్నాలు విడనాడాలని ప్రత్తిపాటి సూచించారు.

**చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికే వైసీపీ ఎదురుదాడి..**

సీబీఐ, సిట్ స్పష్టంగా లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీనెయ్యి వాడారని తేల్చినా, పాలులేకుండా కెమికల్స్, రసాయనాలతో తయారుచేసిన నెయ్యిని వినియోగించారని స్పష్టంగా పేర్కొన్నా, వైసీపీ తమకు క్లీన్‌చిట్ ఇచ్చినట్టు ప్రజల్ని నమ్మించే ప్రయత్నాలు చేస్తోందని ప్రత్తిపాటి ఆరోపించారు. కొన్ని మీడియా సంస్థలు కూడా జగన్‌కు వత్తాసు పలుకుతూ ప్రజల్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేయడం మంచిదికాదని, బాధ్యతాయుతంగా వాస్తవాలు ప్రజలముందు ఉంచాలని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికే వైసీపీ ఎదురుదాడి చేస్తోందన్నారు. కల్తీనెయ్యి వినియోగించారని తేల్చాక కూడా అదే ఎదురుదాడిని నమ్ముకోవడం వైసీపీ అజ్ఞానమన్నారు. తనకు ప్రజలిచ్చిన 11 స్థానాలు నిలబెట్టుకునే ప్రయత్నాలు కూడా జగన్ చేయడం లేదని ఆయన ఎద్దేవా చేశారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

## నూతన అధ్యాయానికి నాంది పలికిన ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్

**● నేడు కసుమూరులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, అన్నదాన సత్రం ప్రారంభం**

నెల్లూరు (చైతన్యరథం): గతంలో ఎప్పుడూ లేని విధంగా, వక్ఫ్ బోర్డు చరిత్రలోనే ఒక వినూత్న అధ్యాయానికి నాంది పలికారు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్. ఆయన నాయకత్వంలో ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో కసుమూరులో నిత్య అన్నదాన సత్రం (లంగర్ ఖానా) తో పాటు "తాలిం-ఎ-హునార్" పేరుతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ను నేడు ఘనంగా ప్రారంభించనున్నారు. కార్యక్రమానికి మైనారిటీ శాఖ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నస్యం మొహమ్మద్ ఫరూక్, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర, తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు పనబాకలక్ష్మి హాజరుకానున్నారు. పేదలు, అనాధలు, దర్గా దర్శనానికి వచ్చే భక్తులకు ప్రతిరోజూ భోజనం అందించడమే లక్ష్యంగా నిత్య అన్నదాన సత్రం ఏర్పాటు చేయడం విశేషం. అదే సమయంలో, మైనారిటీ యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగేందుకు "తాలిం-ఎ-హునార్" స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ను ప్రారంభించడం వక్ఫ్ బోర్డు సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలిచింది. ప్రథమంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ల శిక్షణ అందించి శిక్షణ అనంతరం ఉచితంగా కుట్టు మిషన్లు అందజేయనున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, వక్ఫ్ ఆస్తులు కేవలం పరిరక్షణకే కాదు, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి ఉపయోగపడాలి. నిత్య



అన్నదానం, నైపుణ్య శిక్షణ ద్వారా వక్ఫ్ బోర్డు సామాజిక సేవలో కొత్త చరిత్ర సృష్టిస్తోంది అని తెలిపారు. స్థానికులు, ముస్లిం మత పెద్దలు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, వక్ఫ్ బోర్డు చరిత్రలో ఇది మైలురాయిగా నిలుస్తుందని కొనియాడారు.

## నోరు పారేసుకునే వైసీపీ నేతల నోళ్లు మూయించేలా చట్టం తీసుకురావాలి

**●విచక్షణ కోల్పోయి నోరు పారేసుకునే నేతలకు ప్రజలే మరోసారి బుద్ధి చెబుతారు : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**

కోవూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని ఉద్దేశించి వైసీపీ నాయకులు అంబటిరాంబాబు సంస్కారరహిత వాఖ్యలపై కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఫైరయ్యారు. సభ్యతా సంస్కారాలు మరిచి నోరు పారేసుకునే వైసీపీ నేతల నోళ్లు మూయించడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. వైసీపీ నేతల ఆగడాలు భరించలేకే ఆ పార్టీ అభ్యర్థులను చిత్తు చిత్తుగా ఓడించి కూటమి పార్టీలకు ప్రజలు 164 సీట్లితో అధికారమిచ్చినా వైసీపీ నేతలలో మార్పు రాలేదనన్నారు. విచక్షణ కోల్పోయి నోరు పారేసుకునే నేతలకు ప్రజలే మరోసారి బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మండిపడ్డారు.



## లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు (చైతన్యరథం): పేదలకు సంక్షేమం అందించడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుందని, ఫిబ్రవరి 1వతేది ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ చేపట్టడం అభినందనీయమని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ వ్యాఖ్యానించారు. శనివారం నగరంలోని 21వ డివిజన్ రంగుతోట నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేపట్టారు. ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పింఛన్ల కోసం ఏడాదికి రూ.32.5 వేల కోట్లు పేదలకు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. పేదల కళ్ళలో ఆనందం చూడాలన్నదే కూటమి ప్రభుత్వం ఆశయమని, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ వడ్డెర డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వరరావు, ఉడా చైర్మన్ షేక్ రియాజ్, మేయర్ సుజాత, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు



అధికారులు పాల్గొన్నారు.

## గిద్దలూరు ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

**●విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే ముత్తుముల సమీక్షా సమావేశం**

గిద్దలూరు (చైతన్యరథం): ముత్తుముల అశోక్‌రెడ్డి శనివారం మధ్యాహ్నం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశం నియోజకవర్గ అభివృద్ధిలో కీలక అడుగుగా నిలిచింది. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ చర్చలు సాగాయి. ఈ సమావేశంలో ముఖ్యంగా లో-వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలని, నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య లో-వోల్టేజ్... దీంతో గృహోపకరణాలు పాడైపోవడమే కాకుండా, రాత్రి సమయాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిని అధిగమించడానికి అవసరమైన అదనపు లైన్లు మరియు కెపాసిటర్ల ఏర్పాటుపై చర్చించారు. రైతులకు సాగునీరు అందడంలో విద్యుత్ కొరత ఉండకూడదని అశోక్‌రెడ్డి స్పష్టం చేశారు. లోడ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వెంటనే కొత్త ట్రాన్స్ ఫార్మర్లను మంజూరు చేయాలని కోరారు. సాగులో ఉన్న ప్రతి ఎకరాకు నాణ్యమైన విద్యుత్ అందేలా మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని ఆదేశించారు. నియోజకవర్గంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న దృష్ట్యా, పాత సబ్ స్టేషన్లపై భారం తగ్గించేందుకు కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణం అత్యవసరమని చర్చించారు. ఇందుకోసం ప్రతిపాదించిన స్థలాలు మరియు నిధుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు APCPDCL ఎస్.ఈ కట్టా వెంకటేశ్వర్లు, ట్రాన్స్ కో



ఎస్.ఈ రాజగోపాల్‌నాయుడు, ఈ.ఇ కిషోర్‌కుమార్, కృష్ణారెడ్డి, డీఇఇ మేకల రవిశంకర్, APCPDCL ఈ.ఈ నాగేశ్వరరావు, కన్స్ట్రక్షన్ డీ.ఇ.ఇ సత్యనారాయణ, కన్స్ట్రక్షన్ ఈ.ఇ నాగేశ్వరరావు, కన్స్ట్రక్షన్ అసిస్టెంట్ ఈ.ఈ రమేష్, గిద్దలూరు, కంభం డీఈ లు శేషగిరిరావు, శ్రీనివాసరెడ్డి, ట్రాన్స్ కో ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## సిట్ మరింత లోతుగా దర్యాప్తు చేయాలి

**● గత పాలకమండలి 371 సవరణ చేసింది ఎవరికోసం**

**● కల్తీ నెయ్యి కేసు విచారణను పీ.ఏ లకు పరిమితం చేయడం సరికాదు**

**● వాళ్ళ వెనుక ఉన్న పెద్దలు ఎవరు, వారిపై కూడా విచారణ జరపాలి**

**● ప్రభుత్వాన్ని కోరిన శాప్ ఛైర్మన్ రవినాయుడు డిమాండ్**



తిరుపతి (చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థానాల్లో (టీటీడీ) చోటుచేసుకున్న కల్తీ నెయ్యి వ్యవహారంపై శాప్ చైర్మన్ రవినాయుడు శనివారం మీడియాతో మాట్లాడుతూ... తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశం కోట్లాది మంది భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్నదని పేర్కొంటూ, ప్రత్యేక దర్యాప్తు బృందం ఈ కేసును మరింత లోతుగా, నిష్పక్షపాతంగా విచారించాల్సిన అవసరం ఉందన్నారు. గత పాలకమండలి హయాంలో జరిగిన 371 సవరణ ఎవరి కోసం, ఏ ఉద్దేశంతో తీసుకొచ్చారనే అంశంపై స్పష్టత రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. కల్తీ నెయ్యి కేసు విచారణను కేవలం పీఏ స్థాయికే పరిమితం చేయడం సరికాదని, అసలు నిర్ణయాలు తీసుకున్న వారి వరకు విచారణ జరగాలని డిమాండ్ చేశారు.

వై.వి సుబ్బారెడ్డి పీఏ దోషి అంటే సరిపోతుందా..? పీఏకి ఏ అధికారం ఉందని దోషిగా చూపించారు..? బోర్డులో నిర్ణయం తీసుకునే అధికారం ఎవరికి ఉంది..? వారి వెనుక ఉన్న పెద్దలు ఎవరు? వారిపై కూడా విచారణ జరపాల్సిందేనని రవినాయుడు స్పష్టం చేశారు. సిట్ ఛార్జ్‌షిట్‌లోని అంశాలను వైసీపీ నాయకులు ముందే ఎలా నిర్ధారిస్తున్నారు? అనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. నెయ్యిలో అనిమల్ ఫ్యాట్ కలిసిందన్న అనుమానాన్ని చీణణదీ నివేదిక స్పష్టంగా వ్యక్తం చేస్తే, అది లేదని వైసీపీ నేతలు ఎలా ఖండిస్తున్నారని ప్రశ్నించారు. NDDB ఇచ్చిన నివేదిక యదార్థమని, దాన్ని తేలికగా కొట్టిపారేయడం సరికాదన్నారు. అలాగే ఆ రోజు బోళే బాబా కంపెనీకి తిరుపతి దేవస్థానం తరపున కల్తీ నెయ్యి విషయములో ఇన్‌స్పెక్షన్‌కు వెళ్లిన కులకర్ణి జయరాం మరియు సురేంద్రనాథ్ అనే ఇద్దరు శాస్త్రవేత్తలు గతంలోలో పనిచేసిన వారేనని ఆయన వెల్లడించారు.

రాష్ట్రంలో ఏ గుడికి ఎంత నెయ్యి సరఫరా చేశారన్న అంశంపై పూర్తి వివరాలు వెలుగులోకి రావాలని, ఈ దారుణం కేవలం 250 కోట్ల రూపాయలకే పరిమితం కాలేదని తెలిపారు. పాలు లేకుండానే నెయ్యి ఎలా వచ్చిందన్న ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత వైసీపీ నేతలకు ఉందని కింది స్థాయి ఉద్యోగులను మాత్రమే బాధ్యులుగా చూపించి అసలు నిందితులను తప్పించేందుకు ప్రయత్నిస్తే అది ప్రజలను మోసం చేసినట్లేనని విమర్శించారు.

ఈ కేసులో ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) కూడా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. వైసీపీ నేతలు చేసిన తప్పును ఒప్పుకుని ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సిన బదులు, దొంగ నాటకాలు ఆడుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## అలిపిరి వద్ద వైసీపీ పాపాలకు ప్రక్షాళన

**●భూమన, అంబటి తీరుపై డిప్యూటీ మేయర్ ఆర్.సి. ముని కృష్ణ నిప్పులు**



తిరుపతి (చైతన్యరథం): తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రతకు కారణమైన వైసీపీ నాయకులు, వెంటనే శ్రీవేంకటేశ్వర స్వామికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్.సి. ముని కృష్ణ ఆధ్వర్యంలో అలిపిరి గరుడ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి స్వామివారి చిత్రపటం ముందు "గోవిందా... గోవిందా..." అంటూ నామస్మరణ చేస్తూ వైకాపా పాపాలను కడిగివేయాలని ప్రార్థించారు. అనంతరం ముని కృష్ణ మాట్లాడుతూ... భూమన కరుణాకర్ రెడ్డి... ఇక మీ నాటకాలు సాగవు! కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీనివాసుని పవిత్ర ప్రసాదంలో కల్తీకి పాల్పడి, ఇంకా బాధ్యతారహితంగా మాట్లాడటం అత్యంత దుర్మార్గం. మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తన హయాంలో జరిగిన అవకతవకలపై వెంటనే కొండపైకి వెళ్లి స్వామివారికి, కోట్లాది మంది భక్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. విచారణ జరుగుతున్న వేళ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలి. కల్తీ నెయ్యి వెనుక ఉన్న కమీషన్ల గుట్టు ఏంటి?. కల్తీ నెయ్యి సరఫరా చేసిన డైరీలకు ఏ ప్రాతిపదికన కాంట్రాక్టులు కట్టబెట్టారో వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలి.
సిట్ పేరుతో అబద్ధపు ప్రచారాలు సిట్ క్లీన్ చిట్ ఇచ్చిందంటూ వైకాపా నాయకులు చేస్తున్న ప్రచారం పచ్చి అబద్ధం. ఇది వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. తప్పు చేసిన గజదొంగలంతా రేపో మాపో బోనులో నిలబడటం ఖాయం. హిందువులంటే మీకు ఉన్న చులకన భావం వల్లే ఇలాంటి ఘోరాలకు పాల్పడ్డారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని వారు పేర్కొన్నారు.

జోన్-5
(నంద్యాల, కర్నూలు, హిందూపూరం, అనంతపురం, కడప)
చైతన్యరథం

# ఒకటవ తేది రాకముందే ఇంటి వద్దే పింఛన్ డబ్బు వస్తోంది

- ఇది సీఎం చంద్రబాబుకు పేదల పట్ల ఉన్న చిత్తశుద్ధి అన్న పరిటాల సునీత
- పింఛన్ల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే
- పలువురు టీడీపీ నాయకుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ
- అభివృద్ధి, సంక్షేమమే ఈ ప్రభుత్వ ధ్యేయమన్న ఎమ్మెల్యే సునీత



రాప్తాడు (చైతన్యరథం): ఒకటవ తేది రాకముందే ఇంటి వద్దకే పింఛన్ డబ్బు వస్తోందంటే.. పేదల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శనివారం ఆమె పలు ప్రాంతాల్లో జరిగిన పింఛన్ల పంపిణీలో స్వయంగా పాల్గొన్నారు. రామగిరి మండలం వెంకటాపురం, కనగానపల్లి మండలం బద్ధలాపురం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్తూ ఆమె పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. పింఛన్ దారులతో మాట్లాడి ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు ఇస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ప్రతి ఒక్కరి నుంచి దీనిపై హర్షం వ్యక్తమైంది. ఈ కార్యక్రమం అనంతరం గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా భూ రీ సర్వేలో తలెత్తిన సమస్యలను ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. అక్కడే ఉన్న తహసీల్దార్ తో మాట్లాడి సమస్యల్ని పరిష్కరించారు. అలాగే గ్రామంలో 30 లక్షల ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో సీసీ రోడ్డుకు భూమి పూజ చేశారు. గ్రామంలోని పెద్దమ్మ అమ్మవారి దేవస్థానం దగ్గర ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఓ వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం సమ ప్రాధాన్యతగా చూస్తోందన్నారు. సాధారణంగా ఒ?కటవ తేది ఆదివారం వస్తే.. 2వ తేది పింఛన్లు ఇవ్వచ్చని.. కానీ పేదలు ఒక్క రోజు కూడా పింఛన్ల కోసం ఎదురు చూసే పరిస్థితి ఉంకూడదని 31వ తేదీనే పింఛన్లు అందజేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్ దారుల విషయంలో చూపుతున్న శ్రద్ధ ఇది అన్నారు. పింఛన్ల పెంపుతో పాటు సూపర్ సిక్స్ పథకాన్ని ప్రజలకు అందిస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుతూ.. 18నెలల కాలంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని ఎమ్మెల్యే సునీత అన్నారు.

**టీడీపీ నేతల కుటుంబాలకు ఎమ్మెల్యే సునీత పరామర్శ**

ఈ కార్యక్రమం తర్వాత గ్రామంలో టీడీపీ కార్యకర్త చాకలి చంద్రశేఖర్ గత మూడు రోజుల కిందట అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబసభ్యుల్ని పరామర్శించారు. చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. 20వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి అధైర్యపడవద్దని.. తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇదే గ్రామానికి చెందిన చాకలి కేశవ కొన్ని నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి కూడా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

**అంబటి రాంబాబు నువ్వు మనిషి వేనా?**

ముఖ్యమంత్రి చంద్రబాబుని వ్యక్తిగతంగా విమర్శించిన అంబటి రాంబాబుని ఎవరూ ఒక మనిషిలా చూడటం లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్యం చేశారు. అంబటి వ్యాఖ్యల నేపథ్యంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ సభ్యత, సంస్కారం అన్నవి ఏ కోశానా రాంబాబుకు లేనట్టు కనిపిస్తున్నాయన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజంగా ఉంటాయన్నారు. గతంలో కూడా వైసీపీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబుని, కూటమి నాయకులను ఇష్టానుసారం దూషించారన్నారు. ఆరోజే జగన్ వీటిని ఖండించి ఉంటే.. రాంబాబు లాంటి వారు ఇంత బరితెగించి మాట్లాడి ఉండే వారు కాదన్నారు. ఆయన వ్యాఖ్యలు కనీసం కుటుంబసభ్యులైనా హర్షిస్తారా అని నిలదీశారు. వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలని.. లేదంటే రాష్ట్రంలో తెలుగు మహిళలు ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి కూడా ఆయన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసి.. తన సంస్కారాన్ని కాపాడుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# ధర్మవరంలో అంబటి దిష్టిబొమ్మ దగ్ధం



ధర్మవరం (చైతన్యరథం): ముఖ్యమం(్రతి నారా చంద్రబాబునాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు దిష్టిబొమ్మను టీడీపీ శ్రేణులు దగ్ధం చేశారు. ధర్మవరం నియోజకవర్గం, బత్తలపల్లి మండలంలో అంబటి రాంబాబు దిష్టి బొమ్మని దగ్ధం చేస్తూ చెప్పులతో కొట్టారు. అనంతరం అంబటిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వైసీపీ నాయకులు కొంతమంది కండకావరంతో మాట్లాడుతున్నారని, అలాంటి వారికి తగిన బుద్ధి చెబుతామన్నారు.

# అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం చేసిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

- నోరు ఉందని చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే... నాలుక చీరేస్తామని హెచ్చరిక



అనంతపురం (చైతన్యరథం) : మాజీమంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ అనంతపురంలోని తమ నివాసం వద్ద మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు మరియు శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు అంబటి రాంబాబు దిష్టిబొమ్మను పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి దగ్ధం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకి అంబటి రాంబాబు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ... నోరు ఉంది కదా అని గౌరవప్రదమైన స్థాయిలో ఉన్న ముఖ్యమంత్రివర్యులు, 45ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకులు, 4సార్లు ముఖ్యమంత్రి, దేశంలోని అగ్రనాయకుల్లో ఒకరిగా ఉన్న మా దైవం చంద్రబాబుగురించి తప్పుడు కూతలు కూస్తే నాలుక చీరేస్తాం. రాజకీయాల్లో విమర్శలు, సద్విమర్శలు సర్వసహజం. పరిధి దాటి వ్యవహరిస్తే తీవ్ర పరిణామలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అధికారం కోల్పోయినా అంబటి రాంబాబు అహంకారం తగ్గలేదు. టీటీడీ కల్తీ లడ్డూ వ్యవహారంలో సాక్ష్యాధారాలతో సహా దొరికిపోయిన వైసీపీ ప్రజలను ఆ విషయం నుండి ప్రక్కదారి పట్టించడం కోసమే అంబటితో జగన్ ఈ వ్యాఖ్యలు చేయించాడు. అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నైతిక బాధ్యత వహిస్తూ జగన్ తన పార్టీ నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు.

# కడపలో అంబటి రాంబాబు దిష్టి బొమ్మ దగ్ధం



కడప (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై సభ్య సమాజం తలదించేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు దిష్టిబొమ్మను కడప నగరం కోటిరెడ్డి సర్కిల్ నందు టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాస్‌రెడ్డి, కడప నియోజవర్గం శాసనసభ్యురాలు రెడ్డప్పగారి మాధవిరెడ్డి, ప్రొద్దుటూరు నియోజవర్గం శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి తదితరులు దహనం చేశారు. నీచుడైన అంబటి రాంబాబును వెంటనే రాష్ట్రం నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, ఈ కార్యక్రమంలో ముక్తియార్, అమర్నాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు దిష్టి బొమ్మను చెప్పులతో కొట్టిన మహిళలు

- అనంతపురం టీ సర్కిల్లో ఆందోళన వ్యక్తం చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



అనంతపురం (చైతన్యరథం): నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబునాయుడుని దూషించిన అంబటిని వెంటనే అరెస్టు చేయడంతో పాటు రాష్ట్రం నుంచి బహిష్కరించాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు డిమాండ్ చేశారు. అంబటి వ్యాఖ్యలను ఖండిస్తూ నగరంలోని టీ సర్కిల్లో వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ... తిరుమల కల్తీ నెయ్యి ఘటనను డైవర్ట్ చేయడానికే వైసీపీ నాయకులు మరో కొత్తనాటానికి తెరతీశారని, అంబటి రాంబాబు లాంటి చెత్త నాయకులతో జగన్ తిట్టిస్తున్నారని అన్నారు. అంబటి రాంబాబు కడుపుకి అన్నం తింటున్నావా ? గడ్డి తింటున్నావా? ఇదేనా మీ సంస్కారం.. అసలు మీకు సంస్కారం అనేది ఉందా? ఉంటే మీ సంస్కారం ఎక్కడ పాతరేశారు? తిరుమల లడ్డు కల్తీ వ్యవహారం పక్కదారి పట్టించేందుకే ఇలాంటి నీచపు మాటలు మాట్లాడుతున్నారు. ఒళ్ళు బలిసి వైసీపీ నేతలు నోటికి హద్దు అదుపు లేకుండా మాట్లాడుతున్నారు. రాజకీయాల్లో విమర్శలు ఉండాలి కానీ వయసుకి పదవికి గౌరవం ఇవ్వలేని స్థాయికి దిగజారిపోవడమేనా నువ్వు నేర్చుకున్న రాజకీయమా? 40 ఏళ్ళ రాజకీయ అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఆయన తల్లిని ఉద్దేశించి మీరు చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి ఇలాంటి దిగజారుడు మాటలు చూస్తూ వింటూ ఉండలేం.. తప్పనిసరిగా బుద్ధి చెప్పి తీరుతాం." అని హెచ్చరించారు.

# అంబటి మాటలు సభ్యసమాజానికి అవమానం

- సుమోటోగా కేసు నమోదు చేసి శిక్ష పడేలా చేయాలి : మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర (చైతన్యరథం): ఎన్‌డీడీబీ (నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు) నివేదికలో జంతు అవశేషాలు ఉన్నాయని స్పష్టంగా తేలినా, చేసిన తప్పులకు సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి అసత్యాలు ప్రచారం చేస్తారా? అని టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మండిపడ్డారు. మడకశిర పట్టణం అమరాపురం బస్టాండ్ నందు అంబటి రాంబాబు దిష్టి బొమ్మను దహనం చేసి, శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాజీ మంత్రి అంబటి రాంబాబు బరితెగించి మాట్లాడిన భాషను వింటే పశువులు కూడా సిగ్గుపడతాయని తీవ్రంగా విమర్శించారు. హద్దూ అదుపూ లేకుండా దుర్మార్గమైన మాటలతో, బూతులపురాణంలా నాయకులను కించపరుస్తూ మాట్లాడటం క్షమించరాని నేరమని స్పష్టం చేశారు. చేసిన పాపానికి సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి అచ్చి వచ్చిన అంబోతు అసత్యాలు ప్రచారం చేస్తారా, హద్దు అదుపు లేకుండా దుర్మార్గమైన భాష బూతుల పురాణంతో నాయకులను కించపరుస్తూ మాట్లాడిన మాటలు సభ్య సమాజం సహించకూడదు, రాజకీయాలు దిగజారి పోయాయి అనడానికి అంబటి మాటలు నిదర్శనం. ఈరోజు మాట్లాడిన భాష రెచ్చగొడుతున్న తీరు చూస్తుంటే వైసీపీ నేతలు ప్రజా జీవితంలో ఉండటానికే అర్హులు కాదు. రాజకీయాలు ఎంతగా దిగజారిపోయాయో చెప్పడానికి అంబటి, జోగి రమేష్ వ్యాఖ్యలే నిదర్శనమని మాజీ ఎమ్మెల్సీ వ్యాఖ్యానించారు.

చైతన్యరథం

# అంబటి బూతుపై... భగ్గుమన్న టీడీపీ శ్రేణులు

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులపై మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అసభ్య వ్యాఖ్యలపై తెలుగుదేశం ఆగ్రహించింది. అంబటి రాంబాబు బేషరతుగా చంద్రబాబుకు క్షమాపణలు చెప్పాలంటూ అతని ఇంటి వద్ద టీడీపీ శ్రేణులు ధర్నాకు దిగారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గుంటూరులోని నవభారతనగర్‌లోని అంబటి రాంబాబు ఇంటిని టీడీపీ శ్రేణులు, ప్రజలు ముట్టడించారు. మురికి వ్యాఖ్యలకు నిరసనగా ఆందోళణ చేపట్టారు. దీంతో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ఆందోళనకు దిగారు. చంద్రబాబుపై అసభ్య వ్యాఖ్యలు చేసిన చేతులు జోడించి క్షమాపణలు చెప్పాలని నేతలు డిమాండ్ చేశారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా ప్రాంతాల్లో వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తూ... స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.


విజయవాడ ఎంపీ కేశినేని ఆధ్వర్యంలో


పొన్నూరు నియోజకవర్గం పెదకాకానిలో


తిరుపతిలో అంబటి దిష్టబొమ్మ దగ్ధం


రాజంపేటలో టీడీపీ శ్రేణుల ఆందోళన


నాయుడుపేటలో హైవేపై నిరసన


హిందూపురంలో అంబటి దిష్టిబొమ్మ దగ్ధం


విశాఖలో ఫిర్యాదు చేస్తున్న కార్యకర్తలు


నూజివీడులో శ్రేణుల ఆందోళన వ్యక్తం


తెనాలిలో తెలుగు తమ్ముళ్ల నిరసన


అనంతపురంలో చెప్పులతో కొడుతూ


పెనుకొండలో రోడ్డుపై శ్రేణుల ఆందోళన


ధర్మవరంలో దిష్టిబొమ్మ దగ్ధం


అలిపిరిలో ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో


నర్సీపట్నంలో అంబటి దిష్టిబొమ్మ ఊరేగింపు


చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో నిరసన


భవానిపురంలో టీడీపీ శ్రేణుల నిరసన


రాయచోటిలో టీడీపీ కార్యకర్తల నిరసన



వేటపాలెంలో ఫిర్యాదు చేస్తున్న దృశ్యం


అంబటి నివాసం వద్ద ఎమ్మెల్యే గళ్లా మాధవి


అంబటిని రాష్ట్రం నుంచి బహిష్కరించాలి

# ఏప్రిల్ 30 నాటికి అయోధ్య రామాలయం పూర్తి

- మార్చి 19న రాష్ట్రపతి పర్యటన
- భక్తులకు మరిన్ని సౌకర్యాలు



అయోధ్య: ఉత్తరప్రదేశ్ అయోధ్యలోని రామాలయ నిర్మాణ పనులన్నీ ఏప్రిల్ 30వ తేదీతో పూర్తికానున్నట్టు రామాలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మార్చి 19న అయోధ్యలో పర్యటించనున్నారని, ఇందుకు రాష్ట్రపతి తమ సమ్మతి తెలిపారని చెప్పారు. రూ. 1,900 కోట్ల అంచనా వ్యయంతో రామాలయ నిర్మాణం పనులు సాగుతున్నాయి. రామాలయ నిర్మాణ కమిటీతో రెండ్రోజుల పాటు సమావేశమైన అనంతరం నృపేంద్ర మిశ్రా మీడియాతో మాట్లాడుతూ ఆలయ నిర్మాణ పనులకు ఎల్ అండ్ టీ టాటా కన్సల్టెన్సీలతో మూడేళ్ల కాలానికి ఒప్పందం చేసుకున్నామని, ఏప్రిల్ 30వ తేదీకి నాటికి పనులు పూర్తి అవుతాయని చెప్పారు. ఆ రోజుకు అన్ని పేపర్ వర్క్‌లతో పాటు బిల్ పేమెంట్ ప్రొసీజర్లు కూడా పూర్తి చేస్తామని చెప్పారు. దాంతో ఆలయం శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ పరిధిలోకి వస్తుందని తెలిపారు. రామాలయ ప్రాజెక్టుకు రూ.1,900 కోట్ల ఖర్చును అంచనా వేయగా, జీఎస్‌టీతో సహా రూ.1,600 కోట్లు ఇప్పటికే చెల్లించామని మిశ్రా వివరించారు. కాగా పనులు పూర్తి కానుండటంతో భక్తులకు పూర్తి స్థాయిలో మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. పర్యాటకుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం కూడా ఉంది.



## రిపబ్లిక్ డేలో మోదీ పక్కన యువకుడు ఎవరో తెలుసా?

2026 జనవరి 26న గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. రిపబ్లిక్ పరేడ్‌లో సైనిక విన్యాసాలు, శకటాల ప్రదర్శనను అంతా ఆసక్తిగా తిలకించారు. ఈ వేడుకలో ఓ యువకుడు ప్రధాని నరేంద్ర మోదీ పక్కన నిల్చుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రధాని మోదీకి, అతిథులుగా వచ్చిన ఐరోపా నేతలకు మధ్య ఆ యువకుడు వారధిగా వ్యవహరించారు. అంత పెద్ద స్థాయి నేతల మధ్య జరిగిన సంభాషణను ఎలాంటి తడబాటు లేకుండా వారికి అర్థమయ్యేలా వివరించారు. దీంతో ఆ యువకుడు ఎవరా.. అని నెటిజన్లు సోషల్ మీడియాలో తెగ సెర్చ్ చేస్తున్నారు. ప్రధాని మోదీ పక్కన నిల్చుని అందరినీ ఆకట్టుకున్న ఆ వ్యక్తి పేరు సిద్ధార్థ్ బాబు. ఆయనొక ఐఎఫ్ఎస్ ఆఫీసర్. కేరళలోని కొచ్చిలో సిద్ధార్థ్ బాబు జన్మించారు. ఇంజినీరింగ్ మెకానికల్ బ్రాంచ్‌లో పట్టా పొందిన సిద్ధార్థ్.. తర్వాత ఇ-కామర్స్ రంగంలో కొంతకాలం పాటు ఉద్యోగం చేశారు. ఆ సమయంలో ఆయన చూసిన సినిమాలు, టెలివిజన్ షోలు అంతర్జాతీయ వ్యవహారాలపై ఆసక్తిని పెంచాయి. ప్రపంచ రాజకీయాలు, అంతర్జాతీయ వేదికలపై భారత్ ప్రాతినిధ్యాన్ని మరింత అర్థం చేసుకునేందుకు పుస్తకాలు కూడా చదవడం ప్రారంభించారు.

**ఐఎఫ్ఎస్ అధికారిగా ఎలా మారారంటే..**

ప్రపంచానికి సంబంధించిన పుస్తకాలు చదివే ప్రక్రియే ఆయన లక్ష్యాన్ని నిర్ణయించింది. దీంతో తాను చేస్తున్న జాబ్ వదిలేసి.. యూపీఎస్సీ (ఖూజా) పరీక్షలు రాయాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నట్లుగానే సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యారు. ఈ క్రమంలో తొలిసారి పరీక్ష రాయగా విజయం పలకరించలేదు. అయినా నిరుత్సాహ పడకుండా తన లోపాలను సరిచేసుకుంటూ మరోసారి గట్టిగా ప్రయత్నం చేశాడు. యూపీఎస్సీ-2016లో జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు సాధించారు. ఐఏఎస్ అయ్యే అవకాశాన్ని వదులుకుని అందరినీ ఆశ్చర్య పరుస్తూ ఐఎఫ్ఎస్‌ను ఎంచుకున్నారు. కాలిఫోర్నియాలోని మిడిల్బరీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ స్టడీస్‌లో తన నైపుణ్యాలను మెరుగుపర్చుకున్నారు. పలు భాషలపై పట్టు సాధించిన సిద్ధార్థ్.. చూడటానికి ప్రశాంతంగా కనిపిస్తారు. ఈ ప్రత్యేకతల కారణంగా ఆయన దౌత్య వ్యవహారాల్లో కీలకంగా మారారు. అందుకే అంతర్జాతీయ వేదికలపై ఉన్నతస్థాయి సమావేశాల్లో నేతల మధ్య సంభాషణలను సిద్ధార్థ్ సమన్వయం చేస్తుంటారు. సిద్ధార్థ్‌బాబు ప్రస్తుతం విదేశాంగ శాఖలో ఉప కార్యదర్శిగా పనిచేస్తున్నారు. దీంతో విదేశీ నేతలతో నిత్యం సంప్రదింపులు చేయాల్సి ఉంటుంది. గణతంత్ర దినోత్సవంలో యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లెయెన్, ప్రధాని మోదీ మాట్లాడుకుంటున్న సమయంలో సిద్ధార్థ్ నెట్టింట్లో వైరల్‌గా మారారు. అంతమంది అగ్రనేతల ముందు కూడా ఎంతో ప్రశాంతగా తనపని తాను చేసుకుపోయిన ఈ యువ అధికారిపై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# మహారాష్ట్ర డీసీఎంగా సునేత్ర పవార్

- లోక్‌భవన్‌లో ప్రమాణస్వీకారం
- రాష్ట్ర తొలి మహిళా ఉపముఖ్యమంత్రి
- ప్రధాని మోదీ అభినందనలు



ముంబై: నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత, రాజ్యసభ ఎంపీ, దివంగత అజిత్ పవార్ సతీమణి సునేత్ర పవార్ మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా శనివారం ప్రమాణస్వీకారం చేశారు. ముంబైలోని లోక్‌భవన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆమె చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, మరో ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, మహాయుతి మంత్రులు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఎన్‌సీపీ (ఎస్‌పీ) నేతలు శరద్ పవార్, ఆ పార్టీ ఎంపీ సుప్రియా సూలే ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. సునేత్ర పవార్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో రాష్ట్రంలో ఆ పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె గుర్తింపు పొందారు. అజిత్ పవార్ ఇటీవల విమాన ప్రమాదంలో మరణించడంతో ఆయన స్థానంలో డిప్యూటీ సీఎం పగ్గాలను సునేత్ర చేపట్టారు.

**శాసనసభా పక్ష నేతగా ఏకగ్రీవం**

దీనికి ముందు శనివారం ఉదయం ఎన్‌సీపీ శాసనసభా పక్ష నేతగా సునేత్ర పవార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లెజిస్లేటివ్ బిల్డింగ్‌లో జరిగిన సమావేశంలో సునేత్ర పేరును ఎమ్మెల్యే దిలీప్ వాల్సే పాటిల్ ప్రతిపాదించగా, ఎన్‌సీపీ మంత్రి ఛగన్ భుజ్‌బల్ బలపరిచారు. అనంతరం ఏకగ్రీవంగా పార్టీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర ఎన్నికయ్యారు. డిప్యూటీ సీఎం పదవితో చేపట్టడంతో అజిత్ పవార్ చేపట్టిన శాఖలను కూడా ఆమెకు అప్పగించనున్నారని తెలుస్తోంది. అయితే ఆర్థిక శాఖను మాత్రం ముఖ్యమంత్రి తన వద్దే ఉంచుకోనున్నారని తెలుస్తోంది. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సునేత్ర పవార్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఈ బాధ్యతలు చేపట్టిన తొలి మహిళగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తారనే నమ్మకం తనకుందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# 45 రోజుల్లోగా సరిహద్దులో కంచె: అమిత్‌షా

- బెంగాల్‌లో అవినీతి పాలన
- తాము అధికారంలోకి వస్తే జైలుకు పంపి తీరుతాం
- మమతాబెనర్జీపై ధ్వజం



కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో మమతా బెనర్జీ పాలనపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని, అవినీతి పరులను ఒకరి తరువాత మరొకరిని జైలుకు పంపుతుందని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అక్రమ చొరబాట్లకు కళ్లెం వేస్తూ 45 రోజుల్లోనే రాష్ట్రంలో సరిహద్దు కంచె వేస్తామని చెప్పారు. ఉత్తర 24 పరిగణాల జిల్లా బ్యారక్‌పూర్‌లో శనివారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో అమిత్‌షా మాట్లాడుతూ, 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 39 శాతం ఓట్ షేర్ సాధించిందని, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో 77 సీట్లు గెలుచుకుని 38 శాతం ఓట్ షేర్ రాబట్టిందని గుర్తు చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పూర్తి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, 50 శాతానికి పైగా ఓట్లను బీజేపీకి గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. తృణమూల్ కాంగ్రెస్ అవినీతిలో కూరుకుపోయిందని, కోల్‌కతాలోని ఆనందపూర్‌లో జరిగిన ఫ్యాక్టరీ ప్రమాదంలో 25 మంది వర్కర్లు అగ్నికి ఆహుతికావడానికి మమతాబెనర్జీ ప్రభుత్వానిదే బాధ్యతని, అది ఎంతమాత్రం ప్రమాదం కాదని, మమత అవినీతే ఈ విషాద ఘటనకు కారణమని ఆరోపించారు. అవినీతిని మమతా సర్కార్ వ్యవస్థీకృతం చేసిందని, రూ.1,000 కోట్లకు పైగా అవినీతి జరిగినా చూసీచూడనట్టు ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వివిధ అవినీతి ఆరోపణలపై టీఎంసీ నేతలు జైళ్లలో ఉన్నారని, ఈసారి కూడా వారికి టిక్కెట్లు ఇస్తారా? అని అమిత్‌షా ప్రశ్నించారు. అవినీతి అంశాల్లో తన మేనల్లుడి పేరు బయటకు రాకుండా జైలులో ఉన్న నేతలందరికీ మమతాబెనర్జీ టిక్కెట్లు ఇవ్వనున్నారని అన్నారు. బెంగాల్ చొరబాట్లు దేశభద్రతకే ప్రమాదంగా పరిణమించనున్నట్లు చెప్పారు. కోర్టు ఉత్తర్వుల తర్వాత కూడా సరిహద్దు జిల్లాల భూములను బీఎస్ఎఫ్‌కు మమత అప్పగించనే లేదని అన్నారు. తాము రాష్ట్రంలో అధికారంలోకి వస్తే 45 రోజుల్లోనే సరిహద్దుల్లో కంచె వేసి చొరబాట్ల నుంచి పూర్తి భద్రత కల్పిస్తామని స్పష్టం చేశారు.

# ఏఐ చాట్‌బాట్ సూచనతో హెచ్‌ఐవీ చికిత్స

- వికటించి రోగి పరిస్థితి విషమం

ఏఐ సూచన మేరకు కొన్ని హెచ్ఐవీ నిరోధక ఔషధాలు వాడిన వ్యక్తి (45) పరిస్థితి విషమంగా మారింది. హెచ్ఐవీ నిరోధక మందులు వికటించడంతో బాధితుడు ప్రస్తుతం న్యూఢిల్లీలోని రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. జాతీయ మీడియా కథనాల ప్రకారం, హెచ్ఐవీ బారిన పడే అవకాశం ఉండటంతో ఆ వ్యక్తి ఏఐ చాట్‌బాట్‌ను సలహా అడిగాడు. ఏఐ సూచన మేరకు పీఆర్ఈపీ చికిత్సను తనకు తానే ఇచ్చుకున్నాడు. హెచ్ఐవీ సోకే అవకాశం అధికంగా ఉన్నవారికి ఈ చికిత్సను ఇస్తారు. అయితే, వైద్యుల పర్యవేక్షణలో మాత్రమే ఈ ట్రీట్‌మెంట్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా రెండు యాంటీరెట్రోవైరల్ డ్రగ్స్‌ను పేషెంట్‌కు ఇస్తారు. ఇది దాదాపు 28 రోజుల పాటు సాగాల్సిన చికిత్స.



వైద్యుల పర్యవేక్షణ లేకపోవడంతో వారంరోజుల్లోనే మందులు వికటించి బాధితుడి పరిస్థితి విషమంగా మారింది. చివరకు ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. ఏఐపై మితిమీరిన నమ్మకంతో ఇలాంటి అనర్థాలు జరుగుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఏఐతో సాధారణ ఆరోగ్య సమాచారం మాత్రమే సాధ్యమని మరీ మరీ చెబుతున్నారు. ఏఐ ఎంత మాత్రం ప్రత్యామ్నాయం కాదని అంటున్నారు. పీఆర్ఈపీ లాంటి డ్రగ్స్‌ను దుర్వినియోగ పరిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

**ఏమిటీ పీఆర్ఈపీ**

లైంగిక చర్యలతో తలెత్తే హెచ్ఐవీ ముప్పును ఈ ట్రీట్‌మెంట్ చాలా వరకూ తగ్గిస్తుందని వైద్యులు చెబుతున్నారు. హెచ్ఐవీ లేని వారు ఈ వైరస్ బారిన పడకుండా ఉండేందుకు ఈ ట్రీట్‌మెంట్‌ను డాక్టర్లు సూచిస్తారు. ఈ ట్రీట్‌మెంట్‌తో హెచ్ఐవీ సోకే ముప్పు కొన్ని సందర్భాల్లో 99 శాతం వరకూ తగ్గే అవకాశం ఉండటంతో అనేక దేశాల్లో పీఆర్ ఈపీకి ప్రాధాన్యం ఏర్పడింది. హెచ్ఐవీ నిరోధక చికిత్సల్లో ప్రధానమైనదిగా పేరు తెచ్చుకున్న ఈ ట్రీట్‌మెంట్‌ను అనేక దేశాలు ఫాలో అవుతున్నాయి. హెచ్ఐవీ వ్యక్తులు, అసురక్షిత శృంగారంలో పాల్గొనేవారు, ఇటీవల లైంగిక వ్యాధుల బారిన పడ్డ వారికి ఈ ట్రీట్‌మెంట్‌ను సూచిస్తుంటారు.

## నిలిచిన నిధుల విడుదల బిల్లు..

# అమెరికాలో మరోసారి షట్‌డౌన్

అమెరికా ప్రభుత్వం మరోసారి షట్ డౌన్ అయింది. 2026 బడ్జెట్ ఆమోదానికి విధించిన గడువు అర్ధరాత్రితో ముగిసింది. దాంతో ప్రభుత్వ కార్యకలాపాలు పాక్షికంగా నిలిచిపోనున్నాయి. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా శనివారం వెల్లడించింది. మినియాపొలిస్‌లో ఇటీవల ఇద్దరు ఆందోళనకారులు ఇమిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) అధికారుల కాల్పుల్లో మరణించడంతో సెనెట్ డెమొక్రాట్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు "చట్టాన్ని అమలుచేసే అధికారులకు అమెరికా ప్రజలు మద్దతిస్తారు. సరిహద్దు భద్రతా దళాలకు మద్దతుగా నిలుస్తారు. కానీ వీధుల్లో భయభ్రాంతులకు గురిచేసే, అమెరికా పౌరులను చంపే







ఐసీఈ అధికారులను ఉపేక్షించబోరు" అని తీవ్రంగా స్పందించారు. దానిని సంస్కరించకపోతే నిధుల విడుదల బిల్లుకు అవసరమైన ఓట్లు వేయబోమంటూ వారు హెచ్చరించారు. దీంతో హోంలాండ్ భద్రత, ఇతర విభాగాలకు నిధులు నిలిచిపోనున్నాయి. అయితే ఇది పాక్షికమేనని వచ్చేవారం ఈ నిధుల బిల్లుపై మరోసారి చర్చలు జరగనున్నాయని చట్టసభ సభ్యులు పేర్కొన్నారు. గతేడాది అక్టోబర్ 1న కూడా అమెరికా ప్రభుత్వం షట్ డౌన్ అయింది. ఆ దేశ చరిత్రలో సుదీర్ఘ కాలం (43 రోజులు) పాటు కొనసాగింది. అమెరికాలో షట్‌డౌన్ మొదలైతే ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేం. 1981 నుంచి యూఎస్ ప్రభుత్వం 16 సార్లు మూతపడింది. 2018–19 మధ్య దాదాపు 35 రోజుల పాటు మూతపడగా.. నాడు ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నారు.

# ఇరాన్ బందర్ పోర్టులో పేలుడు?

ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ పోర్టులో భారీ పేలుడు సంభవించింది. దీని ప్రభావంతో సమీప నివాస భవనాలు తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. పేలుడుకు గల కారణాలు మాత్రం తెలియలేదు. అయితే, ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్ నేవీ కమాండర్ లక్ష్యంగా ఈ దాడి జరిగినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నప్పటికీ.. స్థానిక అధికారిక మీడియా వాటిని ఖండించింది. ప్రస్తుతం అమెరికా–ఇరాన్లు యుద్ధానికి సై అంటున్న వేళ ఇక్కడ పేలుడు కలకలం రేపింది. బందర్ అబ్బాస్ నౌకాశ్రయం హోర్ముజ్ జలసంధిలో ఉంది. ఇరాన్, ఒమన్ల మధ్య కీలక జల మార్గం. ప్రపంచ చమురు రవాణాలో ఐదో వంతు ఈ మార్గం ద్వారానే సరఫరా అవుతుంది. గతేడాది ఏప్రిల్లోనూ బందర్ అబ్బాస్ సమీపంలోని పోర్టులో భారీ పేలుడు సంభవించిన ఘటనలో మందిలాది మంది గాయపడినట్టు అప్పట్లోనే వార్తలు వచ్చాయి. అయితే, ఇప్పటికే ఇరాన్ దిశగా అమెరికా యుద్ధ విమానాలు చేరుకుంటుండగా.. ఇరాన్ కూడా హోర్ముజ్లో నౌకాదళ విన్యాసాలు చేయనున్నట్లు ప్రకటించింది.



# ఇజ్రాయెల్‌కు ఆయుధాలు: ట్రంప్ నిర్ణయం



మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఇజ్రాయెల్‌కు భారీ స్థాయిలో ఆయుధాలను విక్రయించేందుకు నిర్ణయించింది. మొత్తం 6.67 బిలియన్ డాలర్ల ఆయుధాల సరఫరాకు సంబంధించిన డీల్‌కు ఆమోదం తెలిపింది. ఈ మేరకు శుక్రవారం అమెరికా ఓ కీలక ప్రకటన విడుదల చేసింది. ఈ డీల్‌లో భాగంగా అమెరికా ఇజ్రాయెల్‌కు 30 అపాచీ అటాక్ హెలికాప్టర్లు, రాకెట్ లాంచర్లు, టార్గెటింగ్ వ్యవస్థలు, ఇతర అత్యాధునిక ఆయుధాలను అందించనుంది. అపాచీ హెలికాప్టర్లతో ఇజ్రాయెల్ వైమానిక దళం మరింత శక్తిమంతం అవుతుందని అమెరికా అధికారులు తెలిపారు. వీటి విలువే 3.8 బిలియన్ డాలర్లకు మించి ఉంటుందని అన్నారు. వీటితో పాటు 1.98 బిలియన్ డాలర్ల విలువ చేసే 3,250 తేలికపాటి టాక్టికల్ వాహనాలను కూడా అమెరికా అందించనుంది. సుదీర్ఘ సైనిక చర్యల్లో దళాల తరలింపునకు ఈ వాహనాలు కీలకమని అమెరికా చెప్పింది. ఇజ్రాయెల్ స్వీయ రక్షణకు, ఆ ప్రాంతంలో శాంతిస్థాపనకు అత్యాధునిక ఆయుధాలను అందించాల్సిన అవసరం ఉందని అమెరికా ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే, ఇరాన్‌తో కయ్యానికి కాలుదువ్వుతున్న తరుణంలోనే ఇజ్రాయెల్‌కు ఈ స్థాయిలో ఆయుధాల సరఫరాకు అమెరికా సిద్ధం కావడం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే ఇరాన్‌కు పలు హెచ్చరికలు చేశారు. ఇక యుద్ధ భయాలు కమ్ముకుంటున్న వేళ ఇరాన్ కూడా చర్చలకు సిద్ధమేనని చెబుతోంది. అమెరికాతో చర్చలకు తాము రెడీగానే ఉన్నామని ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అబ్బాస్ అరాగ్చీ తెలిపారు. అయితే, న్యాయం, సమానత్వం ప్రాతిపదికగా జరిగే చర్చలకు మాత్రమే తాము అంగీకరిస్తామని కూడా తేల్చి చెప్పారు.

# భారత్‌కు వెనెజువెలా ముడి చమురు

**- కొనుగోళ్లకు భారత్‌కు అమెరికా ఆఫర్**

అమెరికా తాజాగా భారత్‌కు కీలక ఆఫర్ చేసింది. వెనెజువెలా నుంచి ముడి చమురు కొనుగోళ్లను ప్రారంభించాలని భారత్‌ను కోరింది. రష్యా ముడి చమురుకు బదులుగా వెనెజువెలా నుంచి క్రూడ్ ఆయిల్‌ను దిగుమతి చేసుకోవాలని ప్రతిపాదించింది. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. మీడియా కథనాల ప్రకారం, రష్యా నుంచి ముడి చమురు దిగుమతులను భారత్ క్రమంగా తగ్గించుకుంటోంది. రాబోయే రోజుల్లో దిగుమతుల్లో మరింత కోత పెట్టే దిశగా భారత్ చర్యలు తీసుకుంటోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే, వెనెజువెలా ప్రభుత్వ రంగ సంస్థ పీడీవీఎస్ఏ స్వయంగా ఈ చమురును భారత్‌కు ఎగుమతి చేస్తుందా? లేక విటోల్, ట్రాఫిగురా లాంటి ప్రైవేటు ట్రేడింగ్ సంస్థలు రంగంలోకి దిగుతాయా? అన్న విషయంలో ఇంకా స్పష్టత లేదు. రష్యా చమురు కొనుగోలు చేస్తున్న దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతేడాది అదనపు సుంకాన్ని విధించిన విషయం తెలిసిందే. ఇక ఈ ఏడాది జనవరి 3న వెనెజువెలా అధ్యక్షుడు మదురోను అరెస్టు చేశాక ఆ దేశ వ్యవహారాలన్నీ అమెరికా తన ఆధీనంలోకి తీసుకుంది. వెనెజువెలా చమురు రంగంపైనా పట్టు బిగించింది. 2022లో ఉక్రెయిన్–రష్యా యుద్ధం మొదలయ్యాక భారత్ చమురు దిగుమతుల తీరుతెన్నులు గణనీయంగా మారిన విషయం



తెలిసిందే. పాశ్చాత్య దేశాల ఆంక్షల నేపథ్యంలో తక్కువ రేటుకే అందుబాటులోకి వచ్చిన రష్యా ముడి చమురును భారత్ భారీ స్థాయిలో దిగుమతి చేసుకోవడం ప్రారంభించింది. ఈ నేపథ్యంలోనే ట్రంప్ భారత్‌పై సుంకాలను విధించారు. ఇక ఈ అంశాలపై గతవారం కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ మాట్లాడారు. రష్యా నుంచి చమురు దిగుమతులు తగ్గుతున్న తరుణంలో ఇతర దేశాల ముడి చమురుపై భారత్ దృష్టిసారించిందని అన్నారు. అయితే, వెనెజువెలా చమురుపై మాత్రం ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. రష్యా ముడి చమురు దిగుమతులను రోజుకు 1 మిలియన్ బ్యారెల్ల దిగువకు కోతపెట్టేందుకు భారత్ సిద్ధమవుతున్నట్టు అంతర్జాతీయ మీడియాలో వార్తా కథనాలు వెలువడ్డాయి. జనవరిలో భారత్ సగటున రోజుకు 1.2 మిలియన్ బ్యారెళ్ల రష్యా చమురును దిగుమతి చేసుకున్నట్లు సమాచారం.



## కాంగోలో కుప్పకూలిన గని

### 200 మంది దుర్మరణం

ఆఫ్రికా దేశం తూర్పు డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో బుధవారం నాడు ఘోర ప్రమాదం జరిగింది. రుబయా ప్రాంతంలోని కోల్టన్ గని కుప్పకూలింది. ఈ ఘోర ప్రమాదంలో సుమారు 200 మందికి పైగా మృతిచెంది ఉంటారని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. గని కూలిన సమయంలో అక్కడ కార్మికులు, పిల్లలు, మహిళలు మట్టిలో కూరుకుపోయారు. కొంతమంది గాయాలతో బయటపడగా వెంటనే వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. భారీ వర్షాల కారణంగా నేల బలహీనపడి, గని ఒక్కసారిగా కుప్పకూలిందని అధికారులు చెబుతున్నారు. కోల్టన్ వంటి ఖనిజాల కోసం ఇల్లీగల్ గా జరిపే తవ్వకాలు ఈ ప్రమాదానికి కారణం అంటున్నారు. ఉత్తర కివు ప్రాంతంలోని రుబయా నగరం కోల్టన్ ఉత్పత్తికి ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది.

## అప్పులు తెచ్చాం.. సిగ్గుగా ఉంది

**-పాక్ ప్రధాని షరీఫ్**

**-నిరుద్యోగం, పేదరికంపై ఆందోళన**


చాలాకాలంగా ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతున్న పాకిస్థాన్ అప్పులతోనే నెట్టుకొస్తోంది. మిత్రదేశాల నుంచి రుణాలు తీసుకుని కాలం గడుపుతోంది. ఈ అప్పుల గురించి పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ తాజాగా మాట్లాడారు. మిత్ర దేశాలకు వెళ్లి అప్పులు అడగడం చాలా సిగ్గుగా అనిపించిందని అందరి ముందు ఆయన అంగీకరించారు. తాజాగా ఇస్లామాబాద్‌లో ఎగుమతిదారులు, వ్యాపారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఆర్మీ చీఫ్ మునీర్, నేను కలిసి రహస్యంగా మిత్ర దేశాల వద్దకు వెళ్లి అప్పులు అడిగాం.



అలా అడగడం నాకు చాలా సిగ్గుగా అనిపించింది. ఎవరి దగ్గరైనా అప్పులు తీసుకోవడం ఆత్మగౌరవానికి పెద్ద దెబ్బ. వారు ఏమి డిమాండ్ చేసినా సరే.. అంగీకరించి తీరాల్సిందే. అయితే చాలా దేశాలు రుణాలు ఇచ్చే విషయంలో నిరాశపర చలేదు. పరిస్థితులతో సంబంధం లేకుండా పాక్‌కు మద్దతుగా నిలిచిన సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, చైనా వంటి దేశాలకు ధన్యవాదాలు' అని షరీఫ్ వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ కు ఆర్థిక సహాయం చేసిన దేశాల్లో చైనా మొదటి స్థానంలో ఉందని షరీఫ్ అన్నారు. ఇతర దేశాల నుంచి అప్పులు తీసుకోవాల్సి రావడంపై షరీఫ్ గతంలో కూడా నిరాశ వ్యక్తం చేశారు. అయితే పాక్ ఆర్థిక పరిస్థితి ప్రకారం అప్పులు చేయక తప్పని పరిస్థితి నెలకొందని గతంలో అసహాయత వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌లో నిరుద్యోగం, పేదరికం పెరిగిపోవడం గురించి ఆయన ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు.

# బ్యాట్‌తో ఇషాన్.. బంతితో అర్షదీప్ మెరుపులు

- చివరి టీ 20లో భారత్ ఘన విజయం
- న్యూజిలాండ్‌తో సిరీస్ 4-1తో కైవసం




న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌ను భారత్ 4-1 తేడాతో కైవసం చేసుకుంది. తిరువనంతపురం వేదికగా శనివారం జరిగిన ఆఖరి మ్యాచ్‌లో టీమిండియా 46 పరుగుల తేడాతో విజయం సాధించింది. భారత్ నిర్దేశించిన 272 పరుగుల లక్ష్య ఛేదనలో కివీస్ 225 పరుగులకు ఆలౌటైంది. ఫిన్ అలెన్ 80 (38 బంతుల్లో: 8 ఫోర్లు, 6 సిక్సులు), రచిన్ రవీంద్ర 30 (17 బంతుల్లో: 2 ఫోర్లు, 2 సిక్స్ లు), మిచెల్ 26 (12 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు), సోధి 33 (15 బంతుల్లో: ఫోర్, 3 సిక్స్ లు) పరుగులు చేశారు. భారత్ బౌలర్లలో అర్షదీప్ 5, అక్షర్ పటేల్ 3, వరుణ్, రింకు సింగ్ చెరో ఒక వికెట్ తీశారు.

అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమ్ ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 271 పరుగులు చేసింది. వన్‌డౌన్‌లో వచ్చిన ఇషాన్ కిషన్ (103; 43 బంతుల్లో 6 ఫోర్లు, 10 సిక్స్ లు) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయి శతకం బాదేశాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (63; 30 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సులు) మరోసారి మెరుపులు మెరిపించాడు. హార్దిక్ పాండ్య (42, 17 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్సులు), అభిషేక్ శర్మ (30; 16 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు) కూడా ఆకట్టుకున్నారు.

సూర్యకుమార్, ఇషాన్ మూడో వికెట్‌కు 57



బంతుల్లోనే 137 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి టీమిండియా భారీ స్కోరు సాధించడంలో కీలకపాత్ర పోషించారు. ఇష్ సోధి వేసిన 12 ఓవర్లో కిషన్ వరుసగా 4, 4, 4, 6, 4, 6 బాదేయడం విశేషం. భారత్ చివరి 12 ఓవర్లలో 202 పరుగులు రాబట్టడం గమనార్హం. కివీస్ బౌలర్లలో ఫెర్గూసన్ 2.. డఫీ. జేమీసన్, శాంట్నర్ తలో వికెట్ తీశారు. టీ20ల్లో భారత్‌కు ఇది మూడో అత్యధిక స్కోరు.

ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఇషాన్ కిషన్ నిలిచాడు. మరోవైపు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు భారత కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్‌ను వరించింది.

# టీ 20 వరల్డ్‌కప్‌కు ఆస్ట్రేలియా జట్టు ప్రకటన

- కెప్టెన్‌గా మిచెల్ మార్ష్



టీ20 ప్రపంచ కప్ -2026 సమరం మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. భారత్-శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తోన్న ఈ మెగా టోర్నీ ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనుంది. తాజాగా దీనికి సంబంధించి క్రికెట్ ఆస్ట్రేలియా తమ జట్టును ప్రకటించింది. ఈ జట్టులో కీలక ప్లేయర్లకు స్థానం దక్కలేదు. గాయం కారణంగా పాట్ కమిన్స్ దూరమయ్యాడు. అనూహ్యంగా స్టీవ్ స్మిత్‌కు జట్టులో చోటు దక్కలేదు. గ్లెన్ మాక్స్‌వెల్, ఆడం జంపాకు స్థానం దక్కింది. కాగా మిచెల్ మార్ష్ ఆసీస్‌కు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇదిలా ఉండగా.. కొలంబోలోని ప్రేమదాస స్టేడియం వేదికగా ఫిబ్రవరి 11న ఆస్ట్రేలియా తమ తొలి మ్యాచ్ ఐర్లాండ్‌తో ఆడనుంది.

**ఆసీస్ జట్టు ఇదే:**

మిచ్ మార్ష్(కెప్టెన్),జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కానెల్లీ, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్షుయిస్, కెమెరూన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, ట్రావిస్ హెడ్, జోష్ హేజిల్‌వుడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమెన్, గ్లెన్ మాక్స్‌వెల్, మాథ్యూ రెన్షా, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా

# పాకిస్థాన్‌కు ఘోర అవమానం

- ద్వితీయశ్రేణి జట్టుతో ఆసీస్ పర్యటన
- గతంలోనూ ఇదే తీరులో సేనా దేశాలు

మరికొద్ది రోజుల్లో టీ20 ప్రపంచ కప్-2026 ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో మెగా టోర్నీలో పాల్గొనే అన్ని జట్లు సన్నాహక మ్యాచులతో బిజీగా ఉన్నాయి. అలానే గత కొంతకాలంగా దాయాది దేశం పాకిస్థాన్ కూడా వివిధ దేశాలతో ఆల్‌ఫార్మాట్ సిరీస్‌లు ఆడుతోంది. తాజాగా ఆస్ట్రేలియా.. పాకిస్థాన్ పర్యటనలో ఉంది. ఈ క్రమంలో పాక్‌కు ఘోర అవమానం జరిగింది. ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఆస్ట్రేలియా జట్టు మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ ఆడుతోంది. లాహోర్‌లో తొలి టీ20లో పాక్ గెలిచింది. అయితే, ఈ మ్యాచ్‌కు ఆసీస్ రెగ్యులర్ కెప్టెన్ మిచెల్ మార్ష్ దూరంగా ఉన్నాడు. అతడి స్థానంలో ట్రావిస్ హెడ్ జట్టును ముందుకు నడిపించాడు. మార్ష్‌తో పాటూ మార్కస్ స్టొయినిస్, జోష్ ఇంగ్లిస్, బెన్ ద్వార్షుయిస్, తదితర స్టార్ ప్లేయర్లు కూడా ఈ మ్యాచ్‌కు దూరంగా ఉన్నారు. అలానే ఈ సిరీస్‌కు ముందే ప్యాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్, గ్లెన్ మాక్స్‌వెల్, నాథన్ ఎల్లిస్ వంటి కీలక ఆటగాళ్లకు క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) విశ్రాంతినిచ్చింది. వాళ్లంతా ఇప్పుడిప్పుడే గాయాల నుంచి కోలుకున్నందున సీఏ ఈ నిర్ణయం తీసుకుందని సమాచారం.

ఇదే సమయంలో పాక్‌తో తొలి టీ20 సందర్భంగా ఆస్ట్రేలియా ఏకంగా ముగ్గురు ఆటగాళ్లను అరంగేట్రం చేయించింది. మహ్లి బియర్డ్‌మాన్, జాక్ ఎడ్వర్డ్స్‌లకు ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు తొలిసారి క్యాపులు అందించింది. అలానే మ్యాట్ రెన్షాకు తొలి టీ20 అవకాశం ఇచ్చింది. అయితే, అంతకుముందు మిగిలిన సేనా (ఎస్‌ఈఎన్‌ఏ-సౌతాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాల జట్లు కూడా తమ కీలక ఆటగాళ్లను కాకుండా.. మెజారిటీ భాగం ద్వితీయ శ్రేణి జట్లతోనే పాక్‌లో పర్యటించాయి.

ఇలా టాప్ దేశాలు తమ ద్వితీయ శ్రేణి జట్టును బరిలో దింపడంతో పాకిస్థాన్ క్రికెట్ స్థాయి దిగజారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.. పాక్‌ను తేలికగా తీసుకుంటున్నందునే ఈ మేటి జట్లు తమ కీలక ఆటగాళ్లు లేకుండానే బరిలోకి దిగుతున్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. పాక్ క్రికెట్ విశ్లేషకుడైన ఒమైర్ అలవి ఇవే మాటలు అన్నాడు. ఆస్ట్రేలియా కొంతమంది ప్రధాన ఆటగాళ్లు లేకుండానే పాకిస్థాన్ వచ్చిందని, అదే విధంగా.. తొలి టీ20లో వారి అత్యుత్తమ ప్లేయర్లను ఆడించనేలేదని అన్నాడు. ఇది పాకిస్థాన్ క్రికెట్ అభిమానులకు ఘోర అవమానమని ఒమైర్ విచారం వ్యక్తం చేశాడు. పాక్ మాజీ కెప్టెన్ మొయిన్ ఖాన్ కూడా ఈ ధోరణిపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. న్యూజిలాండ్, సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా దేశాలు తమ వీకెండ్ జట్లతో పాకిస్థాన్‌కు వచ్చాయని, ఏదో సిరీస్ ఆడాలి కాబట్టి మొక్కుబడిగా ఈ పని చేస్తున్నాయని అనిపిస్తోందన్నాడు.



అయితే, పాక్ జట్టు మాజీ చీఫ్ సెలక్టర్ హారూన్ రషీద్ మాత్రం అవమానంలో కూడా మంచి వెదికే ప్రయత్నం చేశాడు. సిరీస్‌లో ఏ ఆటగాళ్లు ఆడుతున్నారన్న అంశంతో సంబంధం లేదు. ప్రత్యర్థి ఎవరైనా.. ఎలా ఉన్నా ద్వైపాక్షిక సిరీస్ గెలిచామన్న సంతోషం ఉంటుంది. వాళ్లు బెస్ట్ ప్లేయర్లను పంపినా.. ఇంకెవరిని పంపినా మనకేమీ ఇబ్బంది లేదు. సిరీస్ గెలిస్తే చాలు అన్నాడు.



## ఆస్ట్రేలియా ఓపెన్

# క్వీన్ రిబకినా

- మహిళల ఫైనల్లో సబలెంకాపై గెలుపు

ఆస్ట్రేలియా ఓపెన్ -2026 మహిళల సింగిల్స్ విజేతగా కజకిస్తాన్‌కు చెందిన ఎలెనా రిబకినా నిలిచింది. అద్భుతమైన పోరాటంతో ట్రోఫీని కైవసం చేసుకుంది. శనివారం జరిగిన ఫైనల్‌లో బెలారస్‌కు చెందిన సబలెంకాపై 6-4, 4-6, 6-4 తేడాతో రిబకినా విజయం సాధించింది. 2023 ఫైనల్‌లోనూ వీరిద్దరే ప్రత్యర్థులు. అయితే అప్పుడు సబలెంకా విజయం సాధించింది. మ్యాచ్ తొలి గేమ్‌లోనే సబలెంకా సర్వీస్‌ను బ్రేక్ చేసిన రిబకినా.. తొలి సెట్‌ను 6-4తో తన ఖాతాలో వేసుకుంది. అయితే రెండో సెట్‌లో సబలెంకా జోరు చూపుతూ అదే స్కోర్‌తో సెట్‌ను దక్కించుకుని పోరును సమం చేసింది. నిర్ణయాత్మక మూడో సెట్‌లో 3-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లిన సబలెంకా.. విజయానికి చేరువైనట్టే కనిపించింది. కానీ అక్కడి నుంచి రిబకినా అసాధారణమైన పట్టుదల కనబరిచింది. వరుసగా రెండు సార్లు సబలెంకా సర్వీస్‌ను బ్రేక్ చేసి మ్యాచ్ గమనాన్ని పూర్తిగా మార్చేసింది. చివరకు మూడో సెట్‌ను 6-4తో ముగించి ఛాంపియన్‌గా అవతరించింది. అయితే ఇది రిబకినాకు తొలి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ కాగా.. కెరీర్‌లో రెండో గ్రాండ్‌స్లామ్ కిరీటం. మరోవైపు సబలెంకాకు వరుసగా రెండోసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌లో నిరాశే ఎదురైంది.

## 50 వికెట్ల క్లబ్‌లో

# అర్జున్ టెండూల్కర్



భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడు, పేస్ ఆల్‌రౌండర్ అర్జున్ టెండూల్కర్ సరికొత్త ఘనత సాధించాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అర్జున్ యాభై వికెట్ల క్లబ్‌లో చేరాడు. రంజీ ట్రోఫీలో భాగంగా గోవా తరఫున శనివారం మహారాష్ట్రతో జరిగిన మ్యాచ్‌లో అతడు ఈ ఘనతను సొంతం చేసుకున్నాడు. 2022-2023 సీజన్‌లో అతడు గోవా తరఫున తొలి ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ఆడాడు. రాజస్థాన్‌పై ఆ మ్యాచులోనే సెంచరీ కూడా బాదాడు. అటు బౌలింగ్‌లోనూ ఐదు వికెట్ల ప్రదర్శన చేసి ఆకట్టుకున్నాడు.

అయితే అర్జున్ 50 వికెట్లలో 13 వికెట్లను ఈ రంజీ ట్రోఫీ సీజన్‌లోనే సాధించడం విశేషం. ఫస్ట్ క్లాస్ క్రికెట్ కెరీర్‌లో 50 వికెట్ల మైలురాయిని అందుకున్నప్పటికీ.. తన తండ్రి సచిన్ కన్నా 21 వికెట్ల వెనుకంజలోనే ఉన్నాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో సచిన్ 71 వికెట్లు సాధించాడు. దేశవాళీల్లో తొలుత ముంబై తరఫున ఆడిన అర్జున్.. తర్వాత గోవాకు మారిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆల్‌రౌండర్‌గా మెరుగైన ప్రదర్శనలే చేస్తున్నాడు. మరోవైపు ఐపీఎల్‌లో ఇంతకు ముందు ముంబై ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహించిన అర్జున్.. ఈ సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌కు ట్రేడ్ ద్వారా వెళ్లాడు.

ఇదిలా ఉండగా.. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ బ్యాట్‌తోనే కాకుండా, బంతితోనూ తనదైన ముద్ర వేశాడు. అంతర్జాతీయ స్థాయిలో సుదీర్ఘ ఫార్మాట్లో 46, వన్డేల్లో 154 వికెట్ల తీసిన ఘనత సచిన్‌ది. ఒకే ఒక్క టీ20 మ్యాచ్ ఆడిన సచిన్.. పొట్టి ఫార్మాట్‌లోనూ ఒక వికెట్‌ను తీసుకున్నాడు.



# గద్దర్ అవార్డుల దరఖాస్తు గడువు పెంపు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ ప్రదానం. గత యేడాది ప్రారంభమైన ఈ అవార్డులను ఈసారి మరింత ముందుగా నిర్వహించాలని ప్రభుత్వం తలపెట్టింది. జనవరిలోనే దీనికి సంబంధించిన కసరత్తును ప్రారంభించింది. ఇప్పటికే గద్దర్ అవార్డుల విధివిధానాలను ఖరారు చేసింది. అలానే ఈసారి సీ నారాయణరెడ్డి పేరుతోనూ అవార్డును ఇవ్వబోతోంది.

ఇదిలా ఉంటే... గద్దర్ అవార్డ్స్ దరఖాస్తులను జనవరి 31 వరకూ ఇస్తామని, ఫిబ్రవరి 3వ తేదీలోగా వాటిని సబ్మిట్ చేయాలని ప్రభుత్వం గతంలో తెలిపింది. అయితే ఇప్పుడు వరుసగా బ్యాంక్ సెలవులు వచ్చిన కారణంగా ఫిబ్రవరి 5వ తేదీ మధ్యహ్నాం రెండు గంటల వరకూ దరఖాస్తులను ఇవ్వబోతున్నారు. అలానే అదే రోజు సాయంత్రం నాలుగు గంటలలోగా అప్లికేషన్స్‌ను సబ్‌మిట్ చేయాల్సి ఉంటుంది. ఈ అవకాశాన్ని సినిమా రంగానికి చెందిన వారు ఉపయోగించుకోవాల్సిందిగా తెలంగాణ ఎఫ్.డి.సి. తెలియచేసింది.

## ఇలా జరుగుతుందని

# ముందే ఊహించా..



తమిళ దళపతి విజయ్ హీరోగా నటించిన 'జన నాయగన్' చిత్రం పలు వివాదాల్లో చిక్కుకున్న సంగతి తెలిసిందే. దీనిపై ఇప్పటికే దర్శక నిర్మాతలు స్పందించారు. తాజాగా విజయ్ ఈ విషయంపై ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో విజయ్ మాట్లాడారు. 'నేను రాజకీయాల్లోకి రావడం వల్లే నా సినిమాకు ఇలా చేస్తున్నారు. నా కారణంగా నిర్మాతలు ఇబ్బంది పడుతున్నారు. రాజకీయరంగంలో రాకముందే వీటన్నిటికీ సిద్ధమయ్యాను. నా సినిమాపై ఈ ప్రభావం పడుతుందని ముందే ఊహించాను' అని తెలిపారు. ఇదే విషయంపై నిర్మాత కె.నారాయణ స్పందించారు. విడుదల ఆలస్యం కావడంపై ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల పాటు అభిమానులను అలరించిన విజయ్‌కు సినిమాల నుంచి మంచి వీడ్కోలు దక్కాలని ఆయన ఆకాంక్షించినట్లు చెప్పారు. కానీ, పరిస్థితి తమ చేయి దాటిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.

సెన్సార్ సమస్య వల్ల ఈనెల జనవరి 9న విడుదల కావాల్సిన ఈ సినిమా వాయిదా పడింది. ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు అదే తేదీన మద్రాస్ హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై న్యాయస్థానం తాత్కాలిక స్టే విధించగా.. నిర్మాణ సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సినిమా విడుదల విషయంలో జోక్యానికి నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం మద్రాసు డివిజన్ బెంచ్‌నే ఆశ్రయించాలని నిర్మాతలకు సూచించింది. ఈనెల 21న సుదీర్ఘ వాదనల అనంతరం డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. మరోసారి దీనిపై విచారణ జరపాలని ఆదేశించింది.

# చిన్న చిత్రాలే ఇండస్ట్రీకి ప్రాణం..



తమ సినిమాను అనుకున్న బడ్జెట్ లో పూర్తి చేశామని 'అమరావతికి ఆహ్వానం' మేకర్స్ చెప్పారు. శివ కంఠమనేని, ధన్య బాలకృష్ణన్, ఎస్తేర్, సుప్రీత, హరీశ్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమా టీజర్‌ను ప్రముఖ నటుడు, నిర్మాత, పద్మశ్రీ అవార్డు గ్రహీత మురళీమోహన్ విడుదల చేశారు.

ప్రముఖ నిర్మాత ముప్పా వెంకయ్య చౌదరి నిర్మాణ సారథ్యంలో జి. రాంబాబు యాదవ్ సమర్పణలో కె.ఎస్. శంకరరావు, ఆర్. వెంకటేశ్వరరావు 'అమరావతికి ఆహ్వానం' మూవీని నిర్మించారు. ఈ సినిమాను జీవీకే తెరకెక్కించారు. టీజర్ ఆవిష్కరణ అనంతరం మురళీమోహన్ మాట్లాడుతూ, 'టీజర్ చాలా బాగుంది. మూవీ కంటెంట్ చూస్తుంటే తప్పకుండా విజయం సాధిస్తుందని నమ్మకం కలుగుతోంది. ఈ నిర్మాతలు గతంలో కూడా చిన్న బడ్జెట్ లో మంచి చిత్రాలు చేశారు. మా గురువు దాసరి చెప్పినట్లు చిన్న చిత్రాలే ఇండస్ట్రీకి ప్రాణం. కొత్త దర్శకుడైనా జీవీకే ప్రతిభావంతంగా సినిమాను చక్కగా తెరకెక్కించారు. ఈ చిత్ర నిర్మాతలు వెంకటేశ్వరరావు, శంకర్ రావుతో నాకు చాలాకాలంగా స్నేహం ఉంది. వాళ్లు మా రియల్ ఎస్టేట్ రంగానికి చెందినవారు. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు. తాము నిర్మిస్తున్న ఆరవ చిత్రం ఇదని, గతంలో భోజ్ పురిలోనూ ఓ సినిమా చేశామని, హారర్ జానర్ కు చెందిన 'అమరావతికి ఆహ్వానం' తప్పని సరిగా ప్రేక్షకాదరణ పొందుతుందనే నమ్మకం ఉందని నిర్మాతల్లో ఒకరైన వెంకటేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మారుతితో ప్రభాస్ మరో సినిమా..

# పుకారు మాత్రమే



మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా వచ్చిన చిత్రం 'ది రాజాసాబ్. ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఫలితాన్ని అందుకోకపోవడంతో మారుతి దర్శకత్వంలోనే ప్రభాస్ మరో సినిమా చేయనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. భారీ స్థాయిలో హోంబలే ఫిల్మ్స్ దీన్ని నిర్మించనున్నట్లు ప్రచారం జరిగింది. తాజాగా వాటిపై టీమ్ స్పందించింది. అవి రూమర్స్ మాత్రమేనని స్పష్టం చేసింది. ప్రస్తుతానికి అలాంటి ఆలోచన లేదని చెప్పింది.

ప్రస్తుతం ప్రభాస్ రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. సందీప్ వంగా దర్శకత్వంలో 'స్పిరిట్'లో నటిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా నుంచి ఫస్ట్‌లుక్ విడుదల చేయగా మంచి ఆదరణ సొంతం చేసుకుంది. 2027 మార్చి 5న ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇందులో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా నటించనున్నారు. పోలీసు కథతో పాటు, మాఫియా నేపథ్యాన్ని కూడా 'స్పిరిట్' లో సందీప్ చూపించబోతున్నారట. ముఖ్యంగా ద్వితీయార్ధంలో ఇందుకు సంబంధించిన సన్నివేశాలు ప్రేక్షకులకు థ్రిల్ పంచుతాయని తెలుస్తోంది. దీనితో పాటు హను రాఘవపూడి దర్శకత్వంలో 'ఫౌజీ'లో ప్రభాస్ నటిస్తున్నారు.

# జ్ఞాపకాలు నెమరు వేసుకునేలా 'విత్ లవ్'




తమిళంలో సూపర్ హిట్ అయిన 'టూరిస్ట్ ఫ్యామిలీ' మూవీ దర్శకుడు అభిషన్ జీవింత్ హీరోగా నటించిన సినిమా 'విత్ లవ్'. ఈ సినిమా ఫిబ్రవరి 6న జనం ముందుకు రాబోతోంది. మదన్ రచన చేసి, దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అసన్వర రాజన్ హీరోయిన్ గా నటించింది. ఈ సినిమాను సౌందర్య రజనీకాంత్ తో పాటు నజరత్ పసిలియన్, మహేశ్ రాజ్ పసిలియన్ నిర్మించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను సురేష్ ప్రొడక్షన్స్ సంస్థ పంపిణీ చేస్తోంది. తాజాగా మేకర్స్ ఈ మూవీ ట్రైలర్ ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రానా దగ్గుబాటి మాట్లాడుతూ.. 'తొలిసారి ఈ టీజర్ చూసినప్పుడు చాలా ఆనందంగా అనిపించింది. ఓ జంట మనసులోనే దాగి ఉండిపోయిన ప్రేమకథతో తెరకెక్కింది. ట్రైలర్ చూసిన అందరూ కూడా చాలా కనెక్ట్ అయ్యారు. చూస్తున్నప్పుడు ఇది మన కథే అనిపిస్తోంది. సౌందర్య రజనీకాంత్ తెలుగులో మరిన్ని సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. హీరో అభిషన్ జీవింత్ మాట్లాడుతూ, నేను దర్శకత్వం వహించిన తొలి చిత్రం 'టూరిస్ట్ ఫ్యామిలీ'ని మీరంతా గొప్పగా ఆదరించారు. 'విత్ లవ్' కూడా చాలా అద్భుతమైన ఎమోషన్ ఉన్న సినిమా. అందరూ కూడా కనెక్ట్ అవుతారు. మన జ్ఞాపకాలని నెమరు వేసుకునేలా ఈ సినిమా ఉంటుంది. ఇది మీ అందరికీ ఫేవరెట్ సినిమా అవుతుంది. ఈ సినిమాతో తెలుగులోకి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు.

చర్చల దశలో రజనీ – కమల్ సినిమా..

రజనీకాంత్ కమల్ హాసన్ కథానాయకులుగా త్వరలో ఓ సినిమా రానుందని.. దానికి నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహిస్తారని నెట్టింట వార్తలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై సౌందర్య రజనీకాంత్ 'విత్ లవ్' వేడుకలో స్పందించారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుపై చర్చలు జరుగుతున్నాయని.. దానిపైన నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటిస్తేనే బాగుంటుందని సౌందర్య చెప్పారు.

# 12న 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' విడుదల

శివాజీ లయ ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించారు. డైరెక్ట్ ఓటీటీ వేదికగా ఈ క్రైమ్ కామెడీ ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా దీని విడుదల వివరాలను వెల్లడిస్తూ ఈటీవీ విన్ ఫన్నీ వీడియో షేర్ చేసింది. ఫిబ్రవరి 12 నుంచి ఈ టీవీ విన్‌లో ఈ సినిమా అలరించనున్నట్లు తెలిపింది. ట్రైలర్ ఆసక్తికరంగా సాగింది. ఇప్పటికే ఎన్నో సినిమాల్లో అలరించిన శివాజీ, లయ మరోసారి ప్రేక్షకులకు వినోదాన్ని పంచేందుకు సిద్ధమయ్యారు.

